ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-2-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 09 పేజీలు: 12 వెల: 6.50


ఇక మలేసియాలోను భారత్ యుపిఐ సేవలు 9లో

ఎఫ్ఆర్ శాటిలైట్‌తో అంతరిక్షంలో నిఘా





# అతిపెద్ద ఉద్యాన హబ్‌గా 'సీమ'

## రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల ఘనత టిడిపిదే
## నదుల అనుసంధానంతో సీమను సస్యశ్యామలం చేస్తాం
## భవిష్యత్‌లో విద్యుత్‌ఛార్జీలు పెరగవు
## ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్కుకు కేంద్రం ఆమోదం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసమీలో సాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.సీమలో అత్యధిక విస్తీర్ణంలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసారు.రాయలసీమ ఇప్పుడు గుర్తింపదగిన అతి పెద్ద హార్టికల్చర్ హబ్ ఉందన్నారు."ఎక్స్" వేదిక రాయలసీమ అభివృద్ధి తీసుకున్న చర్యలు,కార్యచరణను వివరించారు.హంద్రినీవా, గాలేరు-నగరి -తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం, తెలుగుగంగతో సీమ సస్యశ్యామలం చేయడంతో పాటు చెన్నై దాహార్తి తీరుస్తోంది. నదుల అనుసంధానం చేసి సీమను సస్యశ్యామలం చేస్తాము. అనంతపురం జిల్లాలో నీటి సంరక్షణకు మేము తీసుకున్న చర్యలతో ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. దేశంలో ఎక్కువ పండ్లు పండేది రాయలసీమలోనే. రాష్ట్రంలో 400లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తి అయితే అందులో 220 లక్షల మెట్రిక్ టన్నులు సీమ నుంచే వస్తున్నాయి. రాబోయే రోజుల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో 8 సార్లు చార్జీలు పెంచారు. రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ భారాన్ని మోపారు. రూ.1.20 లక్షల కోట్ల అప్పు చేశారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్‌లో కరెంటు చార్జీలు పెంచబోదని హామీ ఇస్తున్నాఉ. నేనూ రాయలసీమలోనే పుట్టాను. ఎన్టీఆర్ కూడా సీమముద్దు బిడ్డే. మూడేళ్లలో కడప స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి చేసే బాధ్యత నాది. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులు పెడుతున్నాం. సీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు పోలవరం ప్రాజెక్టు పాలిట శనిలా దాపురించారు. అసమర్థత, నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల విలువైన డయాఫ్రాం వాల్ దెబ్బతింది. దీని కోసం అదనంగా రూ.1000 కోట్లు ఖర్చయింది. సమయం కూడా వృథా అయ్యింది. 2027 లో పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తాం. పట్టి సీమ ద్వారా కృష్ణాడెల్టాకు గోదావరి నీరిచ్చి, శ్రీశైలం నీటిని సీమకు మళ్లించాం. పదేళ్లుగా సీమలో కరువు లేకపోవటానికి మా దురదృష్టమే కారుణం నీరుంది కాబట్టే కియాలాంటి పరిశ్రమలు వచ్చాయి. మచ్చుమర్రి, పోతిరెడ్డి పాడు ప్రాజెక్టులు ఉంచుకుని రాయలసీమ లిఫ్ట్ పేరుతో నాటకాలు ఆడారు. కర్నూలు జిల్లాకు నీరిచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రాజోలిబండ, గురు రాఘవేంద్ర డ్యామ్ నుంచి వచ్చే నీరు కర్నూలు జిల్లా ఉపయోగించుకుంటే నీటిసమస్య చాలా వరకూ తీరుతుంది. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్క్ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది వస్తే 2 వేల మంది చేనేతలకు ఉపాధి >>2



# మలేసియాతో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం

## ఉభయదేశాల బంధానికి తమిళమే వారధి
## అన్వర్, మోడీ మధ్య ద్వైపాక్షిక చర్చలు
## కుదిరిన పలు కీలక ఒప్పందాలు
## మలయా వర్సిటీలో తిరువళ్లువర్ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం

**కౌలాలంపూర్/ న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారిక పర్యటన సందర్భంగా భారత్- మలేషియా మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగాయి. ఇది రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో కొత్త ఊపును సూచిస్తున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలలో ద్వైపాక్షి క సంబంధాలను మరింత పటిష్టం చేయనున్నాయి.అలాగే డిజిటల్ సహకారం, భద్రత నుండి వృత్తి శిక్షణ, ఆరోగ్యం వరకు అనేక రం గాలలోనూ పరస్పర సహకారంపై అంగీకారం కుదిరింది. మలేషియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, >>2

# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలపై నేడు సిఎం సమీక్ష

**విజయవాడ, ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరుగనుంది. సచివాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకూ ఈ సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. అలాగే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. వీటితో పాటు రాష్ట్రంలోకి వచ్చిన వివిధ పెట్టు బడులు, ప్రస్తుతం రాష్ట్రంలో >>2

# పర్యాటక ప్రయాణంలో అద్భుతాల ఆవిష్కరణ



## ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి
## వలంటీర్ యాత్ర సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం
## జాతీయ స్థాయిలో భారీ గుర్తింపు
## సరికొత్త ప్రచార నమూనాకు శ్రీకారం: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రదేశాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒకవిశిష్ట పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాటల పర్యవేక్షణలో వాలంటీర్ యాత్ర సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న డిజిటల్ క్యాంపెయిన్ అనూహ్య ఫలితాలను సాధించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలోని అపురూపమైన పర్యాటక ప్రాంతాలను, గ్రామీణ సంస్కృతిని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు ఖివాలంటీర్ యాత్రఖి సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధించింది. కేవలం వాణిజ్య ప్రకటనలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా క్షేత్రస్థాయి అను భవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

**రెండు దశల్లో సత్ఫలితాలనిచ్చిన పర్యాటక ప్రయాణం:** రెండు దశల్లో సాగిన పర్యాటక ప్రయాణం సత్ఫలితాలనిచ్చింది. ఢిల్లీ, రాజస్థాన్, అసోం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కు 11 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మొదటి దశలో 2025 డిసెంబర్ 13 నుండి 20 వరకు వారం రోజుల పాటు విశాఖపట్నం -అరకువ్యాలీ -లంబసింగి ప్రాంతాల్లో పర్యటించారు. వీరి ద్వారా సుమారు 80100 అత్యుత్తమ >>2

# నీట్-26 నోటిఫికేషన్ విడుదల

## మే 3న పరీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు. నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్‌లో ప్రారంభించింది. నెల రోజులపాటు దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9గంటలవరకు రిజిస్ట్రేషన్ >>2



# రూ.23,793 కోట్ల ఖర్చుతో సాగునీటి ప్రాజెక్టులు

## రూ.18వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉంచిన గత ప్రభుత్వం
## వెలిగొండపై ఇప్పటిదాకా రూ.571కోట్ల వ్యయం

**విజయవాడ.ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు ఎన్డీఏ ప్రభుత్వతొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు ఏపీ జలవనరుల శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది.పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టిపెట్టి ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 201419 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకుపైగా జలవనరులశాఖకు ప్రభుత్వం ఖర్చుచేసింది. ప్రస్తుతం మళ్లీ ఆదిశగా పనులు >>2

# తులాభారంలోనూ కాకిలెక్కలే!

## చేతులు మారిన వందకోట్లు!
## పదినెలలుగా అందరిలోను మౌనమే..
## బోర్డు సభ్యుడే ఫిర్యాదు చేసినా పట్టించుకోని పెద్దలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుల్లో ముడుపుగా చెల్లించుకునే తులాభారం లెక్కల్లో కూడా తేడాలొచ్చాయని ఆరోపణలు ఇంతవరకూ అతీగతీ తేలలేదు. భారీ మొత్తంలో వంద కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని స్వయంగా టిటిడి బోర్డు సభ్యుడు జి. భానుప్రకాశ్‌రెడ్డినే టిటిడి విజిలెన్స్‌కు, విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంకు ఫిర్యాదు చేయడం పెద్ద సంచలనం కలిగించింది. గత పది నెలలుగా ఈ స్కామ్‌పై ఏం తేల్చారనేది ఇప్పటి వరకూ వెలుగుచూడలేదు. పైగా ఈ స్కామ్‌పై స్వయంగా భక్తులు కూడా ఎంతో ఆతృతగా వేచిచూశారు. ఆంధమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భారీ స్కామ్ జరిగినా లెక్కలు తేలలేదంటే వెనుక రహస్యం ఏమిటనే అనుమానాలు భక్తులను వీడటంలేదు. దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమ బలమైన కోరికలు తీరిన వెంటనే తులాభారం మొక్కులు చెల్లించుకుంటామని మొక్కు తుంటారు. రోజువారీగా సామాన్యభక్తుల నుండి చిన్నపిల్లలు, ప్రముఖులు కూడా తిరుమల వెంకన్న దర్శనంలో భాగంగా తులాభారం మొక్కుల కానుకలు సమర్పించుకుంటారు. తులాభారం త్రాసులో ఓ వైపు భక్తుడు, మరోవైపు నాణేలు, చక్కెర, బెల్లం, కలకండ,డ్రైఫ్రూట్స్,బియ్యం ఇలా ఏదైనా వారి బరువుకు తగ్గట్లు మొక్కుబడులుగా సమర్పిస్తారు. అంతే బరువుకు సరిపడే నగదును టిటిడికి అందిస్తారు. ఇక్కడ రెండు, >>2

# పెనుకొండ సమీపంలో ఘోర ప్రమాదం



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు, ఢీకొన్న లారీ

## తప్పిన ప్రాణాపాయం
## 9 మందికి తీవ్ర గాయాలు

**పెనుకొండ ఫిబ్రవరి 8ప్రభాతవార్త:** పెనుకొండ సమీపంలోని గుట్టురు వద్ద జాతీయ రహదారిలో ఆదివారం ఉదయం 825కి హిందూపురం వైపు నుండి ధర్మవరం వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఏపీ 02 టిఈ 3817 నంబర్ గల బస్సును అనంతపురం వైపు నుండి బెంగళూరు వైపు వేగంగా వెళుతున్న కే ఏ01 ఏ ఆర్ 5388 >>2

# వయా విజయవాడ..రెండు ప్రత్యేక రైళ్లు



## కాకినాడటౌన్-మైసూరు, బెంగళూరు-నర్సాపురం సర్వీసులు వచ్చే నెల నుంచి మొదలు

**విజయవాడ.ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మీదుగా నిత్యం ప్రయాణించే వారికి రైల్వే శాఖ అధికారులు మంచికబురు తెలిపారు. పలు అవసరాల రిత్యా చాలామంది తరుచూ ప్రయాణాలు చెస్తుంటారు. ఈ క్రమంలో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్తారు. విజయవాడ మీదుగా వెళ్లే వారి సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. ఈమేరకు ఒక ప్రకటనలో వెల్లడిం >>2

9-2Pg2exHNWMJQE 2_9-2Pg2exHNWMJQE.qxd 09/Feb/26 12:15 AM Page 1





క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి సవిత

# పెనుకొండ సమీపంలో ఘోర ప్రమాదం

>> నంబర్ గల లారీ ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ రోడ్డు ప్రమాదంలో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వీరందరినీ కియా పోలీసులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరుల ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ అందించిన సమాచారం మేరకు బస్సు చోదకుడు (డ్రైవర్) ఎస్. వెంకటరమణ నాయక్ అశ్రద్ధగా, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం వల్ల ప్రమాదం సంభవించిందని, బస్సు గుట్టూరు క్రాస్‌కు చేరుకొని ఎన్ హెచ్ 44 రహదారిపైకి ప్రవేశించింది. అదే సమయంలో, అనంతపురం నుంచి బెంగళూరు వెళ్తున్న లారీ నంబర్: కే ఏ01 ఏ ఆర్ 5388 ఎడమవైపు చివరలో ఢీకొనడంతో బస్సు ముందు ఎడమ భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ డ్యామేజ్ వల్ల బస్సు లోపల ఉన్న ప్రయాణికులు, బస్సు డ్రైవర్ వెంకటరమణ నాయక్ ,కండక్టర్ చాంద్ బాషా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడిన 9 మందిని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని. వీరిలో ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం హిందూపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న బస్సును క్రేన్ సహాయంతో పక్కకు జరిపి, ట్రాఫిక్ అంతరాయం కాకుండా చేసేమని ఎస్ఐ తెలిపారు. గాయపడ్డ వారిలో వెంకటరమణ నాయక్ బస్సు డ్రైవర్ (27) దూదేకుల చాంద్ బాషా, బస్ కండక్టర్ (31)బి.కల్పన(46) భాస్కర్ (32) చెన్నకేశవులు (32) జి సుజాత (35) ఎం. లక్ష్మమ్మ (55) చిన్న అంజనప్ప (64) వెంకటమ్మ (85)లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వ వైద్యులను మంత్రి సవిత ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డ ప్రయాణికులను పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కియా పోలీసులను మంత్రి సవిత అభినందించారు.

# ప్రియ మిత్రుడు ట్రంప్‌తో సంభాషించా

## 18శాతం సుంకాలు తక్షణమే అమలులోకి

## సోషల్ మీడియాలో ప్రధాని మోడీ పోస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రియమిత్రుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో జరిగిన ఫోన్ సంభాషణ అద్భుతమని, మేడిన్ ఇండియా ఉత్పత్తులు ఇకపై అమెరికాలో 18శాతం సుంకాలు మాత్రమే అమలవుతాయని ట్రంప్ స్పష్టంచేసారని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. ఆదివారం తాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని మా ఇద్దరిమధ్య చర్చలు అద్భుతంగా సాగాయన్నారు. 18శాతానికి సుంకాల తగ్గింపుపై అధ్యక్షుడు ట్రంప్‌నకు భారత్ 140 కోట్లమంది ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోని రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలు,అ తిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలున్న దేశాలు కలిసి పనిచేస్తే రెండుదేశాలప్రజలకే కాకుండా ప్రపంచదేశాలకు ఎంతో మేలు ప్రయోజనం కలుగుతుందని పరస్పర సహకరించుకునేందుకు మరెన్నో అవకాశాలు ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ శాంతికి అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకమని, ప్రంచ శాంతి, సుస్థిరత, సామరస్యం కోసం ట్రంప్‌చేస్తున్న కృషి శ్లాఘనీయమని అన్నారు. ఇద్దరిమధ్య ఉన్న స్నేహం ఇలాగే కొనసాగుతుందని, రెండుదేశాలమధ్య ఉన్న భాగస్వామ్య ఒప్పందాలు మరిన్ని ఉన్నతశిఖరాలకు చేరుకునేవిధంగా సమిష్టికృషిజరగాలనే కోరుకుంటున్నట్లు ప్రధాని ఆకాంక్షను వ్యక్తంచేసారు.

# తల్లితండ్రుల సంరక్షణ కోసం 45 రోజుల సెలవును చట్టబద్ధంచేయాలి

## రాజ్యసభ జీరో అవర్‌లో యుపి ఎంపి సుమిత్రా వాల్మీకి డిమాండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు అందరికీ ఏడాదిలో కనీసం 45 రోజుల పాటు తప్పనిసరి సెలవు మంజూరు చేయాలని ఉత్తర ప్రదేశ్ ఎంపీ సుమిత్రా వాల్మీకి రాజ్యసభలో గళమెత్తారు. జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావించి దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇబ్బందుల్లో యువత వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, ఉపాధి అవకాశాల కోసం యువత తమ సొంత గ్రామాలను, తల్లిదండ్రులను వదిలి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని సుమిత్రా వాల్మీకి ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు పూర్తిగా ఒంటరి వారు అవుతున్నారని ఆమె గుర్తు చేశారు. ముఖ్యంగా వారికి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి, పక్కనే ఉండి సేవ చేయడానికి కొడుకు లేదా కూతురు ఉండటం అత్యంత అవసరమని, కానీ ఆఫీసుల్లో సెలవులు దొరక్క యువత తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆమె వివరించారు. 2026 నాటికి భారతదేశం అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా ఉన్నప్పటికీ.. వృద్ధుల సంఖ్య కూడా అంతే వేగంగా పెరుగుతోందని ఎంపీ గణాంకాలను వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో 14.9 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉండగా 2036 నాటికి ఈ సంఖ్య 23 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. అంటే భవిష్యత్తులో ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు వృద్ధులే ఉంటారని ఈ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే పేరంటల్ కేర్ లీవ్ వంటి విధానాలను చట్టబద్ధం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కేవలం మహిళల అభ్యున్నతి లేదా యువత సాధికారతపైనే కాకుండా వృద్ధుల సంరక్షణపై కూడా ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని ఎంపీ సుమిత్రా వాల్మీకి స్పష్టం చేశారు. 60 ఏళ్లు దాటిన తల్లిదండ్రులు ఉన్న ప్రతి ఉద్యోగికి వారిని చూసుకోవడానికి ఆఫీసు నుంచి ఎలాంటి ఆటంకాలు లేకుండా 45 రోజుల సెలవు దొరికితేనే వృద్ధుల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఈ విధానాన్ని తీసుకొస్తే బాగుంటుందని కొన్ని రోజులైనా పిల్లలు తల్లిదండ్రులతో కలిసి, వారి బాగోగులు చూసుకుంటూ సేవ చేసుకునే భాగ్యం దక్కుతుందంటూ కామెంట్లు చేస్తున్నారు.

# సంక్షేమంలో అడ్డదార్లకు చెక్: ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల్లో అడ్డదారులకు చెక్ పట్టాలని నిర్ణయించింది. పెన్షనర్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నైజేషన్) ను తప్పనిసరి చేయాలని యోచిస్తోంది. ప్రధానంగా సంక్షేమ పథకాల అమల్లో బినామీలు, అనర్హులైన గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు విధిగా అమలు చేయడం కోసమే ఈ ఫేస్ రికగ్నైజేషన్ విధానాన్ని తీసుకురానున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో అనేక మంది అనర్హులైన లబ్దిదారులు ఇతర సంక్షేమ పథకాల కింద పెన్షన్లు మరియు ఇతర ప్రయోజనాలను పొందుతున్నారని ఫిర్యాదులు ప్రభుత్వానికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. ముఖ గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులను మాత్రమే గుర్తించనున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తదనుగుణంగా పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను మరింత మంది లబ్ధిదారులకు విస్తరించే వీలుంటుందని పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాల లబ్దిదారులు, పెన్షనర్ల మాదిరిగానే, ప్రభుత్వం ఉద్యోగులకు, ముఖ్యంగా కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ముఖ గుర్తింపును కూడా ప్లాన్ చేస్తోంది. జీతం సస్పెన్షన్‌ను నివారించడానికి రెగ్యులర్ సిబ్బందితో సహా అన్ని ఉద్యోగులు సంబంధిత విభాగాలలో వారి ఆధార్ వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశించింది.

# వయా విజయవాడ..రెండు ప్రత్యేక రైళ్లు

>>చారు. 07033/07034 కాకినాడ టౌన్ - మైసూర్ ప్రత్యేక రైలు ఏర్పాటు చేసారు. ఈ రైలు రాకపోకలు మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు సాగిస్తుంది. ఇది సుమారు 20కి పైగా స్టేషన్లలో ఆగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని,గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య తదితరస్టేషన్‌లో ఆగుతుంది. 07153/07154 బెంగళూరు నర్సాపూర్ ప్రత్యేక రైలు బెంగళూరు నుంచి నర్సాపూర్ మీదుగా ప్రత్యేక రైలుమార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలుపాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం తదితర దాదాపు 15కు పైగా స్టేషన్లలో ఆగుతుంది.

# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలపై నేడు సిఎం సమీక్ష

>> చేపట్టిన పీపీపీ ప్రాజెక్టుల పురోగతి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుంది. రియల్ టైమ్ గవర్నెన్సు లో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై కూడా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై కూడా ముఖ్యమంత్రి సమీక్షి ంచనున్నారు. 202627 ఆర్థిక సంవత్సరంలో శాఖలు తీసుకోవాల్సిన కార్యాచరణ, చేరుకోవాల్సిన లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# దేవరపల్లి హాస్టల్ విద్యార్థుల అస్వస్థతపై సిఎం సమీక్ష

## రేపటిలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆశ్రమ పాఠశాలల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరపల్లి ఆశ్రమం బాలుర హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థత ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఓ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్‌లో 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, డయేరియా లక్షణాలు కనిపించటంతో వారిని హుటాహుటిన మారేడుమిల్లి, రంపచోడవరం ఏరియా ఆస్పత్రులకు తరలించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిన్న ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు రావటంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్టు తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం పరిస్థితి కుదపడించదని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్ తనిఖీకి వెళ్లి అక్కడి పరిస్థితులను కూడా అధ్యయనం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థులకు కూడా ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియా లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించనట్టు వివరించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆహార పదార్థాల , నీటి నమూనాలు కూడా సేకరించాలమని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేసేందుకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీని కూడా నియమించాలని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై తనకు నివేదించాలన్నారు. ఘటనపై రేపటిలోగా పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఘటనకు కారకులపై శాఖా పరమైన చర్యలతో పాటు అవసరాన్ని బట్టి క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# పెట్టుబడులపై తెలంగాణ కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** పెట్టుబదుల గ్రౌండింగ్ వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్రానికి రెండేండ్లలోనే రికార్డు స్థాయిలో రూ.8.81 లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తాయిఈ ఎంవోయూల అమలు బాధ్యతలను స్పీడ్ విభాగానికి అప్పగించారు. ఆయా సంస్థలు, శాఖలను సమన్వయం చేసి పర్యవేక్షి ంచేందుకు రియల్ టైమ్ డాష్ బోర్డు రూపొందిస్తున్నారు ఈ పనికి ప్రత్యేకంగా ప్రతి శాఖలో సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తాజా ఆదేశాలు జారీ చేశారు .

# కిడ్నాప్ కేసులో విచారణకు రావాలని మంచు విష్ణుకు నోటీసులు

## 15 తరువాత వస్తానని సమాధానం



**తిరుపతి,పిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఇద్దరు విద్యార్థిసంఘం నేతలను కిడ్నాప్ చేసిన కేసులో విచారణకు హాజరుకావాలని ఎంబియూ డైరెక్టర్, మా అధ్యక్షుడు మంచు విష్ణుకు తిరుపతి రూరల్ తిరుచానూరు పోలీసులు నోటీసులు పంపారు. ఈనోటీసులను అందుకున్న మూడురోజుల్లో తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని పేర్కొన్నారు. అయితే ఈ కేసులో విచారణకు 15వతేదీ తరువాత హాజరువుతానని విష్ణు పోలీసులకు సమాధానం పంపారు. ఇద్దరు విద్యార్థినేతల కిడ్నాప్ కేసులో విష్ణు ఏ2గా ఉన్నాడు. ఎంబియూలో అధిక ఫీజులు వసూలుచేస్తున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదుకు కలెక్టరేట్‌కు వెళుతుండగా ఘటన జరిగింది. ఇందులో ఏ1గా పిఆర్ఓ రావూరు సతీశ్,ఎ2గా మంచు విష్ణు,ఎ3గా మంచు మోహన్ బాబును పోలీసులు కేసులో చేర్చారు. తాజాగా విష్ణుకు రెండు నోటీసులు అందాయి. ఇదే సమయంలో ఈ కేసును కొట్టివేయాలని మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. విష్ణు పోలీసుల ఎదుట హాజరైతే జరగనున్న పరిణామాలు ఏంటనేది చూడాల్సిందే.

# రూ.23,793 కోట్ల ఖర్చుతో సాగునీటి ప్రాజెక్టులు

>> ఊపందుకున్నాయి. వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి.

# అద్భుతాల ఆవిష్కరణ

>> నాణ్యత కలిగిన వీడియోలు, డ్రోన్ షాట్లు, సినిమాటిక్ ట్రావెల్ ఫిల్మ్స్‌తో రూపొందిన 80100 కంటెంట్ వీడియోలు సుమారు 40 లక్షల మందికి పైగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. వీరికి సోషల్ మీడియాలో 3 నుండి 6 లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో రాష్ట్ర పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. 2026 జనవరి 1317 వరకు కోనసీమ సంక్రాంతి సంబరాలు, సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటిచెప్పేలా కోనసీమలో రెండవ దశ పర్యటన సాగింది. అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా వంటి నగరాల నుండి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు భోగి మంటలు, ప్రభల తీర్థం, స్థానిక ఆచారాలను స్వయంగా అనుభవించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆత్రేయపురం, అంతర్వేది, రాజమండ్రి వంటి ప్రాంతాల అందాలను వీరు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ దశలో కేవలం 30 రీల్స్ ద్వారానే 5 మిలియన్ల వ్యూస్ లభించాయి. ప్రధానంగా కోనసీమ ప్రభల తీర్థాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో వీరి కృషి అభినందనీయం.

**ఆర్థికంగా ఊతమిస్తున్న కొత్త నమూనా:** సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల ఆలోచనలతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయ భారీ ప్రకటనల ఖర్చు లేకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా చేపట్టిన ఈ ప్రచారం వల్ల గత నెల రోజుల్లోనే 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు సాధించారు. వీటిని వెంటనే రాష్ట్రంలోని రిజిస్టర్డ్ టూర్ ఆపరేటర్లకు బదిలీ చేయడం ద్వారా స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు మరియు స్థానిక కళాకారులకు నేరుగా ఉపాధి లభించింది. తద్వారా పర్యాటక శాఖ అత్యంత నాణ్యమైన కంటెంట్ బ్యాంక్‌ను రూపొందించుకోవడే గాక స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలిచింది.

**భవిష్యత్ ప్రణాళిక:** ఈ ప్రయోగం విజయవంతం కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా ఆర్ట్ విలేజ్‌ల (కళా గ్రామాలు) అభివృద్ధికి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణకు పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు విశాఖ సర్క్యూట్ లో 80, కోనసీమ సర్క్యూట్‌లో 30 మొత్తంగా 11 వీడియోలు రూపొందించగా 9 మిలియన్లకు పైగా ప్రజలు వీటిని వీక్షించడం విశేషం. ఈ క్రమంలో వచ్చిన రెస్పాన్స్ ను చూసి రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత ప్రదేశాలను ఈ తరహాలోనే ప్రమోట్ చేయనున్నారు. ఈ పర్యాటకవిశేషాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో వీక్షించవచ్చని అధికారులు తెలిపారు.

# తులాభారంలోనూ కాకిలెక్కలే!

>> ఐదురూపాయలు నాణేలు ఉంచి బరువు తూకం వేస్తారు. భక్తుడు ఎంత బరువుంటే అంత సొమ్ము నగదు రూపంలో అక్కడ సిబ్బందికి అప్పగించి మొక్కులు తీర్చుకుంటారు. ఇలా చెల్లించిన నగదు గత ఐదేళ్లలో 2019-24 మధ్యకాలంలో సగం సొమ్ము దేవుని ఖజానాకు చేరలేదనేది బలమైన ఆరోపణలు. రోజుకు ఐదులక్షల నుండి 10లక్షల రూపాయల వరకు తులాభారంకానుకలు అందుతాయనేది టిటిడి వర్గాల సమాచారం . ఈ మొత్తాన్ని ఏరోజుకారోజు దేవుని ఆదాయం లెక్కల్లో చూపాలి. అయితే గత ఐదేళ్లలో సగం ఆదాయం టిటిడికి జమకాలేదనేది గత ఏడాది మేనెలలోనే సంచలనం రేకెత్తించింది. ఈ ఉదంతంపై భానుప్రకాష్‌రెడ్డి తులాభారం కానుకలు స్వాహా చేశారంటూ ఆధారాలతో సహా ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంకు ఫిర్యాదు చేయడం మరింత బలం చేకూర్చింది. ఇంత భారీగా అవినీతి జరిగి ఉంటే దేవుని సొమ్ము స్వాహా చేసిన సూత్రధారులు, పాత్రధారులు ఎవరనేది పదినెలలుగా తేల్చలేక పోతున్నారు. భక్తులు మొక్కుబడుల్లో భాగంగా సమర్పించుకునే కానుకల్లో నిలువుదోపిడీ మొక్కులు, తలనీలాలు, కాలినడక,తులాభారం అంటే ఎంతో ప్రీతి. భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి రోజువారీగా లక్షమంది వరకు తిరుమలకు వస్తున్నారు. రోజువారీగా హుండీకి సుమారుగా 3-4 కోట్ల రూపాయలు కానుకలు చేకూరుతుంటాయి. ఆ తరువాత తులాభారం మొక్కుల్లో 10లక్షల వరకు ఆదాయం వస్తుందని టిటిడి వర్గాల గణాంకాలు. ఆలయం లోపల మహాద్వారం దాటగానే ధ్వజస్తంభానికి పక్కన తులాభారం ఉంటుంది. కోరికలు నెరవేరిన భక్తులు పిల్లలకేగాకుండా పెద్దలకు కూడా తులాభారం వేస్తారు. గత ఐదేళ్లలో తులాభారం కానుకలు సగానికిపైగా గత టిటిడి బోర్డు పెద్దల జేబుల్లోకి వెళ్ళిందనేది భాను ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్న ప్రధాన ఆరోపణ.

రోజుకు శ్రీవారిని 70వేలమంది వరకు భక్తులు సరాసరి దర్శనం చేసుకుంటుండగా 30వేలమంది వరకు భక్తులు మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పిస్తుంటారు. మరో వందమంది వరకు తులాభారం మొక్కులు చెల్లించుకుంటారని అంచనా. గతంలో తులాభారం వద్ద బ్యాంకు కాంట్రాక్టు సిబ్బంది విధులు నిర్వహించేవారని, వారిని తొలగించిన గత పాలకమండలి టిటిడి ఉద్యోగులను నియమిం చారన్నారు. తులాభారం త్రాసులోనూ మ్యాజిక్ చేశారని చెబుతున్నారు. ఈ సొమ్ము ఎవరికి చేరిందనేది ఇప్పుడు తేల్చాల్సిన అసలు రహస్యం.



ఆదివారం కౌలాలం పూర్‌లో ప్రధాని మోడీ, మలేసియా ప్రధాని అన్వర్ సమక్షంలో ఒప్పందాలు జరిగిన దృశ్యం

# వ్యూహాత్మక భాగస్వామ్యం

>> జాతీయ భద్రత, సెమీ కండక్టర్లు, వాణిజ్యం సహా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ.. భారత్‌కు మలేషియాతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని చెప్పారు. ఇరు దేశాలు విభిన్న రంగాల్లో సంబంధాలను మరింత శక్తిమంతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఉగ్రవాదంపై తమ సందేశం స్పష్టంగా ఉందని అన్నారు. ఈ విషయంలో ద్వంద్వ వైఖరికి, రాజీ వైఖరికి తావులేదని స్పష్టంచేశారు. ఉగ్రవాద నిర్మూలనకు రెండు దేశాలు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయని ప్రకటించారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ వృద్ధి, వాణిజ్యానికి ఇండోపసిఫిక్ ప్రాంతం కీలకమని చెప్పుకొచ్చారు. భారత్- మలేషియా దేశాలు సముద్ర సరిహద్దులు పంచుకుంటున్నాయని, ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆత్మీయ బంధం ఉన్నదని ప్రధాని చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతం ప్రపంచానికి వృద్ధి యంత్రంగా మారిందని పేర్కొన్నారు.

భారత్, మలేషియా మధ్య సాంస్కృతిక సంబంధాలను తమిళ భాష బలంగా పెనవేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య తాజాగా కుదిరిన ఆడియో విజువల్ ఒప్పందం ద్వారా తమిళ చిత్రాలు, సంగీతం మన హృదయాలను మరింత దగ్గర చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కౌలాలంపూర్‌లో మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కలిసి ఆదివారం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు.

మలేషియా విద్య, మీడియా, సాంస్కృతిక జీవనంలో తమిళ భాషకు బలమైన, సజీవమైన ఉనికి ఉందని మోడీ ప్రశంసించారు. అంతకుముందు 'సెలమత్ దతాంగ్ మోడీజీ' కార్యక్రమంలో 12,000 మందికి పైగా ప్రవాస భారతీయులు, స్నేహితులు పాల్గొన్నారు. ఈ సభకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా హాజరయ్యారు.

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రవాస భారతీయ సమాజం మలేషియాలో ఉందని, ఇరు దేశాల ప్రజల హృద యాలను కలిపే అంశాలు చాలా ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు లెజెండరీ నటుడు ఎంజీఆర్ పాటలంటే ఎంతో ఇష్టమని మోదీ గుర్తుచేశారు. బటు కేవ్స్ లో జరిగిన తైపూసం వేడుకలు, మలేషియాలో గర్బా నృత్యం ప్రాచుర్యం పొందడం మన సాంస్కృతిక బంధానికి నిదర్శనమని అన్నారు. తమిళం ప్రపంచానికి భారత్ ఇచ్చిన గొప్ప బహుమతి అని, తమిళ సాహిత్యం శాశ్వతమైనదని కొనియాడారు. భారత ఉపరాష్ట్రపతి, విదేశాంగ, ఆర్థిక మంత్రులు తమిళ నాడుకు చెందినవారేనని ఆయన సభలో ప్రస్తావించారు. ఈ చారిత్రక స్ఫూర్తితో, ఇప్పటికే ఉన్న తిరు వళ్లువర్ చైర్‌కు అదనంగా మలయా యూనివర్సిటీలో తిరువళ్లువర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయ నున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు.

# అతిపెద్ద ఉద్యాన హబ్‌గా 'సీమ'

>>భిస్తుంది. గాజుల దిన్నె పూర్తి చేస్తాం. రూ.138 కోట్లతో ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా రైల్వే లైన్లపై దృష్టి పెడతాం. సీమలో 120 ప్రాజెక్టులకు అనుమతి ఇస్తే గత పాలకులు అన్నిటినీ రద్దు చేశారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఫైల్డ్‌బై:ఘంటా విజయకుమార్

# నీట్-26 నోటిఫికేషన్ విడుదల

>> చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదేరోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 1012 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

## వారం - వర్జ్యం

09-02-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అష్టమి పూర్తి
విశాఖ పూర్తి
వర్జ్యం : ఉ.11.19-1.06
దు.మ.12.46-1.32,
మ.3.04-3.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రజాసంబంధాలను మరింతగా విస్తృత పరచుకోవడానికి గాను ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు. వస్త్రలాభం.

**వృషభం:** బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపములను పరిశీలించి మౌనంగా చర్యలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మిథునం:** వివాదస్పద అంశాలకు దూరంగా ఉండటం మంచిది. కార్యాలయంలో పరిస్థితులు మీకు అనుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం:** పరపతిని పెంచుకోవడానికి గాను మీరు చేసే యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. ప్రతిష్టను నిలబెట్టుకుంటారు.

**కన్య :** మిత్రులతో చర్చిస్తారు. అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. ప్రకటనలు లాభిస్తాయి. వస్త్రలాభం.

**తుల :** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపే కన్నా స్థిరాస్తుల కొనుగోళ్ళపైన పెట్టుబడిని మదుపు చేయటం మంచిది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తాయి. దూర ప్రాంతముల లోని మీ వారికి సాయం చేస్తారు.

**ధనుస్సు:** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా కొంతమందికి గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** ఋణాలను ఇవ్వకపోవడం ఉత్తమం. బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వాహనసౌఖ్యం.

**మీనం :** వృత్తి, వ్యాపారాల స్థితి చెప్పుకో తగిన స్థాయిలో మెరుగుపడుతుంది. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3RD GNT_09-02Pg3exHMNWJQEV.qxd 09/Feb/26 12:55 AM Page 1





విలేకరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకురాలు ఆరణికవిత, తదితరులు

## కల్తీ నెయ్యి కుంభకోణంపై కూటమి సర్కార్ సీరియస్

**- హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వైఎస్సార్సీ**

**- జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరణి కవిత**

**చిత్తూరురూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** వైకాపా హయాంలో తిరుమల శ్రీవారి లడ్డుప్రసాదం తయారీలో జరిగిన నెయ్యి కుంభకోణం కేవలం అవినీతి మాత్రమే కాదని, కోట్లాదిమంది హిందువుల నమ్మకంపై జరిగిన దాడి అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరణి కవిత పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరులో తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన మహా అపచారంపై జనసేన పార్టీ నాయకులతో కలసి ఘాటుగా స్పందించారు. వైసిపి పాలనలో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేస్తూ జరిగిన 60లక్షల కిలోల కల్తీ నెయ్యి కుంభకోణం చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని, కనీసం డైరీ వ్యాపారం లేని, పాలు సేకరించని కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టి కెమికల్స్‌తో కూడిన ద్రవ్యాన్ని నెయ్యిగా సరఫరా చేయడం దైవద్రోహమన్నారు. ఈ మహా పాపాన్ని వెలుగులోకి తెచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై ఎదురుదాడి చేయడం వైసిపి నేతల దిగజారుడుతనానికి నిదర్శమని, గత పాలకులు చేసిన అపచారానికి ప్రాయశ్చితంగా ఆయన దీక్ష చేస్తే దానిని కూడా అవహేళన చేయడం వారి అహంకారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. మోనోగ్లిజరైడ్, పామాయిల్ కొనుగోలు చేసిన వివరాలు సిట్, ల్యాబ్ రిపోర్టుల ద్వారా స్పష్టంగా బయటపడ్డాయని, ఆధారాలతో సహా బయటపడినా వైసిపి నేతలు ఇంకా బుకాయించడం సిగ్గుచేటని, కూటమి ప్రభుత్వంలో నిజాలు నిగ్గుతేలుతున్నాయన్నారు.

## జగన్ పర్యటనలో ఉల్లంఘనలపై కేసు నమోదు

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధినేత జగన్ పర్యటన సందర్భంగా అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎస్సై రవివర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి జోగిరమేష్ తదితరులపై ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసులు పలు సెక్షన్లనను చేర్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో బయలుదేరి జోగి రమేష్ ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్ పర్యటన కారణంగా గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు చోట్ల వైకాపా కార్యకర్తలు రెచ్చగొట్టే చేష్టలు చేశారు. జనసమీకరణ చేయొద్దని జోగి రమేష్‌కు పోలీసులు నోటిసులు ఇచ్చినా బేఖాతరు చేశారు. దీంతో బీఎన్ఎస్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జగన్ పర్యటన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన అఖిల్ అనే యువకుడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అతను చేతిని కోసుకుని జగన్ ఫ్లెక్సీకి రక్త తిలకం దిద్దాడు. అందరినీ భయభ్రాంతులకు గురి చేసినందుకు, చట్టవిరుద్ధంగా గుమిగూడినందుకు, న్యూసెన్స్ తదితర కారణాలతో కేసు నమోదు చేశారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లుకు చెందిన వైకాపా నాయకుడు రాంబాబు, ఇబ్రహీంపట్నం ర్యాలీకి వచ్చి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా పోస్టు మార్టం నివేదిక రాకపోవడంతో అనుమానాస్పద మృతి కింద కేసు పెట్టారు. నివేదిక వచ్చిన తర్వాత సెక్షన్లు మార్చే అవకాశం ఉంది.

## విజయవాడ బైపాస్‌లో హాయ్‌ల్యాండ్ వరకు వాహనాలకు అనుమతి

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల పదో తేదీ సాయంత్రం నుంచి విజయవాడ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే కార్లు, బైక్‌లను హాయ్‌ల్యాండ్ రోడ్డు వరకు అనుమతిస్తారు. ప్రస్తుతం కృష్ణా నది, సీడ్ యాక్సెస్ రోడ్ దాటిన తర్వాత బైపాస్ నుంచి పక్కకు దిగి మందడం వెళ్లే రోడ్‌లోకి చేరుకొని సచివాలయం, హైకోర్టువైపు వెళ్లేందుకు వాహనాలను అనుమతిస్తున్నారు. ఇప్పుడు గొల్లపూడి వైపు నుంచి గుంటూరు వైపు వెళ్లాలనుకునే వాహనాలను కూడా హాయ్‌ల్యాండ్ రోడ్ వరకు అనుమతించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బైపాస్‌లో టోల్‌ప్లాజా దాటాక ముందుకు వెళ్లేందుకు అవకాశం లేదు. పదో తేదీ సాయంత్రం నుంచి అందుకు అనుమతించి హాయ్‌ల్యాండ్ రోడ్ వరకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తారు. హాయ్‌ల్యాండ్ రోడ్డులోకి దిగి 200 మీటర్లు ప్రయాణించి చెన్నై కోల్‌కతా సర్వీసు రోడ్డు నుంచి వెళ్లొచ్చు. తొలుత కార్లు, బైకులను మాత్రమే ఇలా అనుమతిస్తారు. ఈ నెల 20 నుంచి గొల్లపూడి నుంచి వచ్చే లారీలను సైతం గుంటూరువైపు అనుమతించనున్నారు.

హాయ్‌ల్యాండ్ రోడ్డు వద్ద కాకుండా నేరుగా చెన్నై-కోల్‌కతా హైవేలోకి దిగి, విజయవాడ వైపు కొంత దూరం వెళ్లి, సర్వీసు రోడ్డులోకి చేరుకుని , ఎన్ఆర్ఐ ఆస్పత్రి కూడలి వద్ద అండర్‌పాస్ నుంచి యూటర్న్ తీసుకొని గుంటూరు వైపు సర్వీసు రోడ్డులో కొంత దూరం వెళ్లి, అక్కడి నుంచి ప్రధాన హైవేలోకి చేరుకోవచ్చు.

# తిరుమల పవిత్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- కమలదళం అడ్డుకోవడంతోనే గత వైసిపి జిఒ వెనక్కి**

**- తిరుపతి సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**

**తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవం...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిలయమైన తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఆ దిశగా పవిత్రతకే ప్రాధాన్యతనిస్తూ కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్ర అద్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు.తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యిఘటనలో వైసిపి నేతలు వ్యవహరిస్తున్న తీరు పై ఆయన మండిపడ్డారు. తిరుమల పవిత్రతకు గత వైసిపి హయాంలో ఓ జిఒ తీసుకువచ్చారని, దాన్ని కమలదళం అడ్డుకోవడంతో వెనక్కుతీసుకున్నారని మాధవ్ గుర్తుచేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అపవిత్రం జరిగితే బిజెపి ,కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తిరుపతిజిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆదివారం ఉదయం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో "బిజెపి కమలవికాసం "సదస్సు నిర్వహించారు. ప్రత్యేక అతిధులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, విశిష్టఅతిధులుగా బిజెపి రాష్ట్రకమిటీ నాయకులు దయాకర్ రెడ్డి, నాగోతు రమేశ్‌నాయుడు, కోలా ఆనంద్, అశోక్‌రాజు, పనతుల సురేశ్, నిషిధరాజు, భాను ప్రకాశ్‌రెడ్డి, జల్లిమధుసూదన్, వర ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



కూటమిలో బిజెపి లేకపోతే రాష్ట్రంలో టిడిపి ,జనసేనలేదు:ఆది నారాయణ

కూటమిలో బిజెపి కలవకుంటే రాష్ట్రంలో టిడిపి, జనసేన లేదని బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమిలో బిజెపినే ప్రధానమని, ఆ తరువాతే టిడిపి, జనసేన పార్టీ వాళ్ళుంటారని ఘాటుగా స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులకు అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. ఆదివారం తిరుపతిలో జరిగిన "బిజెపి కమలవికాసం "సదస్సు ఆయన పాల్గొని రాష్ట్ర చీఫ్ మాధవ్ ముందే మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని, కూటమిలో అన్ని పార్టీలకు తగిన గుర్తింపు నివ్వాలని ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో పదవులు పందేరంపై ఆయన చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్రరాజకీయాల్లో దుమారం రేపుతూన్నాయి. 1983లో అప్పట్లో ఎన్టీఆర్ సిఎంగా ఉన్నపుడు గజ్జల మల్లారెడ్డి ప్రభుత్వ పాలన కమ్మగా ఉందని చెప్పాడని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితి అలానే ఉందని ,అందరికీ అర్తమై ఉంటుందని ఆయన చేసిన వ్యాఖ్యలు సభలో చర్చకు దారితీశాయి. పార్టీకోసం ,ప్రభుత్వం కోసం గట్టిగా పనిచేసిన వారిని గుర్తించి కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలని, అన్నికులాల వారికి న్యాయం చేయాలని ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కూటమి ప్రభుత్వం ఆయన వ్యాఖ్యలపై ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే.

# కులం పుట్టుకకు గాని అవకాశం కోసం కాదు: జనసేన ఎమ్మెల్సీ కె.నాగబాబు

విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి: కులం అనేది పుట్టక పరంగా చెప్పుకుంటాం తప్పించి. అవకాశాల కోసం కాదని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె.నాగబాబు స్పష్టం చేశారు. ఎలా బతకాలో మనం నిర్ణయించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ప్రాక్టికల్‌గా ఉంటూ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా వీడియో విడుదల చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలకు పలు ప్రశ్నలు సంధించారు. పెద్ద సంఖ్యలో ఉన్న కులాలు.. చిన్న సంఖ్యలో ఉన్న కులాల వారిని ప్రోత్సహించాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పవన్ ప్రకటించారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నలభై శాతం కాపులు ఉన్నప్పటికీ.. బీసీ సోదరుడు కొణతాల రామకృష్ణకు టికెట్ ఇచ్చారు. కాపులు, బీసీలు కలిసి పని చేసి రామకృష్ణను గెలిపించుకున్నారు.విశాఖపట్నం సౌత్‌లో కూడా కుల సమీకరణలు పక్కన పెట్టి బీసీ యాదవ సోదరుడు వంశీ కృష్ణకి సీటు ఇచ్చారు. కులాలను పక్కన పెట్టి.. అందరూ సమానమనే భావనతో పవన్ ముందుకు సాగుతున్నారు. వైసీపీ నాయకులకు ముని శాపం ఉంది.. వారు నిజాలు చెబితే.. తల వెయ్యి ముక్కలయ్యి చస్తారు. నోరు విప్పితే చాలు.. అబద్దాలు.. బూతులు.. ఇవే వారికి తెలుసు. చిన్న అవకాశం వచ్చినా కులాలను రెచ్చగొట్టి.. కుల రాజకీయాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ముఖ్యమంత్రిని బండ బూతులు తిడితే జైల్లో పెట్టక ముద్దు పెట్టుకుంటారా?. ఇలాంటి వారికి కులాన్ని ఆపాదించి కుల చిచ్చు పెట్టేవారిని కూడా అరెస్టు చేస్తే దరిద్రం వదలిపోతుంది. కాపులు



తాగుబోతులు, తిరుగుబోతులు అని పిచ్చిపిచ్చిగా మాట్లాడే అంబటి రాంబాబు లాంటి వాడిని రంగా బొమ్మ పక్కన రాంబాబు బొమ్మ పెట్టిన వైసీపీ నేతలను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా..? 2024 ఎన్నికలలో గ్రేటర్ రాయలసీమ ప్రాంతాలలో కాపు, బలిజలు 20 శాతం వరకు ఉన్నా ఒక్క ఎంపీ సీటు ఇవ్వలేదు. 74 అసెంబ్లీ సీట్లలో ఒకే ఒక్క సీటు మాత్రమే కాపులకు ఇచ్చారు.

# అంతర్జాతీయ నాటకోత్సవాలతో గుంటూరుకు ప్రపంచ ఖ్యాతి

**తెలుగు నాటక రంగాన్ని విదేశాలకు విస్తరిస్తాం: అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ**

**ఉత్సాహంగా సాగుతున్న 25వ భారత్ రంగ్ మహోత్సవ్**

**చిలకలూరిపేట, గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం అంతర్జాతీయ నాటక సౌరభాలతో పులకించిపోతోంది. 25వ అంతర్జాతీయ భారత్ రంగ్ నాటకోత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఏపీ తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీనియర్ కళాకారులు కారుమూరి సీతారామయ్య, విద్యారంగం ప్రముఖులు పెరుమాళ్ల హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు. కళాకారులను ప్రోత్సహిస్తేనే సమాజ వికాసంఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. వైద్యానికి నిధులు తగ్గించినా పర్వాలేదు కానీ, మానసిక వికాసాన్ని ఇచ్చే వినోదానికి, కళలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరిన వ్యక్తిని తానే అన్నారు. తెలుగు నాటక రంగానికి సురేష్‌బాబు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడం గర్వ కారణ మన్నారు. మనదేశంలో విదేశీ యులు నాట కలను ప్రద ర్శన రావడంతో పాటు అదే విధం గా తెలుగు నాట కం కూడా విదేశాలలో ప్రదర్శించే స్థాయి రావాలని ఆకాంక్షించారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ద్వారా రాష్ట్రానికి ఓ చాప్టర్ తీసుకురావాలన్న సురేష్‌బాబు సంకల్పాన్ని అందరూ అభినందించ విషయం అన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి దృష్టికి




నాటకరంగ సమస్యలను తీసుకెళ్లి, అకాడమీ బలోపేతానికి రూ.3 కోట్ల నిధుల అనుమతి సాధించామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు కళలపై మక్కువ పెంచుకుంటే ఒత్తిడి లేని మేధస్సు వికసిస్తుందని ఆయన హితవు పలికారు.

## శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం ప్రాజెక్టు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్య క్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పద కొండు రోజుల పాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణములోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రాను సారం జరిపించబడ్డాయి.



చండీశ్వరునికి పూజలు చేస్తున్న ఇఒ

ఈప్రారం భ పూజలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.రమేష్‌నాయుడు,శ్రీశైలం దేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు,అర్చకస్వాములు, వేదపండితులు,అదికారులు సంప్రదాయబద్దంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు.ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండితులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు(ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.దినికే శివసంకల్పం అనిపేరు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు సంకల్పం చేసారు.సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈబ్రహ్మోత్సవాలు సృష్టికర్తఅయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో,శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది.చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు)శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు,కార్యనిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు.తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది.

బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యత వుంది.

## నేడు ఎపి మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు

**- 10న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన**

**విజయవాడ, ఫిబ్రవరి 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 56,374 మంది నమోదిత వైద్యులు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ)-2026 ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఈ ఎన్నికల ద్వారా మొత్తం 13 మంది సభ్యులను ఎన్నుకోనున్నారు.

# తిరుమల సమాచారం

## ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ఆరంభమైన కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,పిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభ మయ్యాయి. అర్చకుల వేదమంత్రోచ్చరణలు, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారు, వినాయక స్వామి, చండికేశ్వరస్వామి, వల్లిదేవసేనసమేత



సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో మకర లగ్నంలో నందిచిత్రంతో కూడిన ధ్వజపటం ఉదయస్వామిగురుకుల్ అధిరోహింపజేశారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ ప్రత్యేక అధికారి ఫణికుమార్‌నాయుడు, ఆలయ సూపరిండెంటెంట్ కెవి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 15న ఆదివారం మహాశివరాత్రి పర్వదినం విశేషంగా జరుగుతుంది. 16న సాయంత్రం కల్యాణోత్సవం, చివరగా 17న మంగళవారం ఉదయం త్రిశూలస్నానంతో ,రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి. ఆలయంలో భక్తులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై ఇఒ రవిచంద్ర ఆరా తీశారు.

## స్వామివారి ఆశీస్సులతో మంచి జరగాలి: న్యాయమూర్తులు


**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శేఖర్ ప్రార్థించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లోకుటుంబంతో కలసి ఆలయం లోనికి చేరుకున్నారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారికి అపవిత్రత జరిగితే పోరాటం చేస్తాం

**- టిటిడి నిధులు ధర్మంకోసం వినియోగించాలి - బిజెపి చీఫ్ మాధవ్**

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అపవిత్రత కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదని, దానిపై పోరాటం సాగిస్తామని బిజెపి ఏపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. దేవుని కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు ఆగమోక్తంగానే జరగాలని, అదే కూటమి ప్రభుత్వం పరిపాలన అని అన్నారు.టిటిడి నిధులు ధర్మం కోసం వినియోగించాలని, వేరే ఇతర కార్యక్రమాలకు వ్యయం చేయొద్దని ఆయన హితవు పలికారు. శ్రీవారికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు.ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన పివిఎన్ మాధవ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని విశ్రాంత డిజిపి ఆర్‌పి ఠాకూర్ కాంక్షించారు. విఐపి బ్రేక్‌లో ఆదివారం ఉదయం ఆలయం లోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు దర్శ నం చేయించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పటిష్టంగా తెప్పల నిర్మాణం

**- పనులను పరిశీలించిన అదనపు ఇఒ చౌదరి**

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల దేవుని సాలకట్ల తెప్పోత్సవాలకు సిద్ధమవుతున్న తెప్పను ఆదివారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం పరిశీలించారు. తెప్పను పటిష్టంగా ఏర్పాటు చేయాలని, ఇందుకు ఇంజనీరింగ్ అధికారులు భక్తితో పనిచేయాలన్నారు. ఆదివారం ఉదయం పుష్కరిణిలో సిద్ధమవుతున్న తెప్పను పరిశీలించిన సూచనలు చేశారు.ఈనెల 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగా తెప్పోత్సవాలు జరగనున్నాయి. ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లతో తెప్పను తీర్చిదిద్దుతున్నారు. ఈనెల 26వతేదీ గురువారం సాయంత్రం నుండి మార్చి 2వతేదీ సోమవాంర వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు.

## రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది :మంత్రి జనార్థన్‌రెడ్డి

**తిరుమల, పిబ్రవరి 8 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ,కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రజలకు మరింత సేవచేసే శక్తిని ఇవ్వాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి జనార్థనరెడ్డి తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

ENDOWMENTS DEPARTMENT
SRI KRISHNALAYAM & SRI KODANDA RAMA SWAMY TEMPLE
Gokula Nagar, Proddatur (T&M), YSR Kadapa District
e-Procurement Tender
NIT.No.P/COE/52/2026, Dt:07-01-2026
e-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
EXECUTIVE OFFICER

pnb Housing Finance Limited
Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002
www.pnbhousing.com
B.O. విజయవాడ : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యూయలరీ పైన, ఎం.జి రోడ్, విజయవాడ - 520010

| (A) | (B) | (C) | (D) | (RP) (E) | (F) | (G) | (H) | (I) | (J) | (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/0321/873907 [illegible] | రూ. 17,55,173.74 & 13.11.2024 | భౌతికంగా స్వాధీనం | Assmt No.98, ఇ.నం.1-163, RS No 67/1, [illegible] | రూ. 10,71,000 | రూ. 1,07,000 | 26.02.2026 | రూ. 10,000 | 13.02.2026 [illegible] | 27.02.2026 [illegible] | తెలియదు |
| HOU/VJWD/1019/748587 [illegible] | రూ. 28,26,382.45 & 08.04.2021 | [illegible] | [illegible] | రూ. 16,37,000 | రూ. 1,63,700 | 26.02.2026 | రూ. 10,000 | 13.02.2026 [illegible] | 27.02.2026 [illegible] | తెలియదు |
| HOU/VJWD/0321/876648 [illegible] | రూ. 1,49,70,650.74 & 17.01.2023 | [illegible] | [illegible] | రూ. 1,27,56,000 | రూ. 12,75,600 | 26.02.2026 | [illegible] | 13.02.2026 [illegible] | 27.02.2026 [illegible] | తెలియదు |

[illegible]
తేదీ: 09.02.2026 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలనిస్తుంది.

-కె. స్టాన్‌స్లావిస్కి

# ఆత్మాహుతి దాడులకు అంతమెప్పుడు?


దాయాదులు తగవులాడుకుంటుంటే పరాయి వాళ్లు పక్కలో బల్లెంలా తయారౌతారన్నది పాకిస్థాన్ విషయంలో అక్షరాలా నిజమైంది. ఏనాటి నుంచో ప్రత్యేకదేశంగా విడిపోయి తమ పాలన తామే చేసుకుంటామని డిమాండ్ చేస్తున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తమకు ప్రత్యేక 'స్వతంత్ర బలూచిస్థాన్ కావాలన్న డిమాండ్‌తో నిరంతరం పాక్ సైనికులపై దాడులకు తెగబడుతోంది. పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడులంటే మామూలుగా జరిగేవేననే అభిప్రాయం బలపడుతోంది. ఈదాడుల్లో పెద్దఎత్తున సైనికులు ప్రాణ త్యాగం చేయాల్సివస్తోంది. రాజధాని ఇస్లామాబాద్ శివార్లలో ఉన్న షియా మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా అత్యంత శక్తివంతమైన పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 69మందికిపైగా దుర్మరణంచెందగా 169 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. షెహబాద్ టౌనన ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద ఈ పేలుడుకు దుండగులు ఓపక్కా ప్రణాళిక ప్రకారంఏర్పాటుచేశారు. షియా ప్రార్థనా మందిరం ప్రధాన ద్వారంవద్ద ఆత్మాహుతి దాడిలో మృతుల సంఖ్య భారీగానే ఉంది. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్‌లో అత్యయిక స్థితిని విధించింది. పేలుడు తీవ్రతలో చాలా మంది కాళ్లూచేతులూ తెగిపడ్డాయి. ఆ ప్రాంతమంతా క్షతగాత్రుల, బంధుమిత్రుల ఆర్తనాదాలతో నిండిపోయింది. మృతుల్లో ఇస్లామాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సోదరుడు, మరోబంధువు కూడా ఉన్నారు. ఆత్మాహుతి బాంబర్‌గా ఒక విదేశీయుడని తేలింది. అతను ఫిత్నా అల్ ఖ్వారాజీ లియాస్ తెహ్రీక్ -ఇ- తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) సభ్యుడని గుర్తించారు. కాగా ఆ సంస్థ మాత్రం ఈ దాడితో తమకేమీ సంబంధం లేదని ప్రకటించింది. ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు వాటికి బాధ్యులైన వారు బహిరంగంగానే ప్రకటించుకుని తమ సంస్థ ఉనికిని కాపాడే ప్రయత్నం చేస్తుంటారు. పాక్ గత కొంతకాలంగా ఎన్నో ఆత్మాహుతి దాడులను ఎదుర్కొంటోంది. గత ఆరు నెలలలో ఇది రెండవఆత్మాహుతి దాడి. గత యేడాది నవంబరు నెలలో ఒకతను ఇస్లామాబాద్ కోర్టు కాంప్లెక్స్‌లో తనకారులో తనను తాను పేల్చేసుకోగలిగాడు. ఆ విషాద ఘటన నుంచి పాకిస్థాన్ ఇంకా తేరకోలేదు. ఈ ఘటనలో కనీసం 12 మంది దుర్మరణం పాలయ్యారు. అంతక్రితం 2008 సెప్టెంబరు నెలలో ఇస్లామాబాద్‌లోని మారియట్ హోటల్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 63 మందిచనిపోయారు. ఇలా ఏ ఆత్మాహుతి దాడి జరిగినా ఎక్కువ మందే బలైపోతున్నారు. తాజా సంఘటనకు ఎన్నుకున్న లక్ష్యంమేరకు ఆత్మాహుతి బాంబర్ తొలుత కాల్పులకు తెగబడి తర్వాత తనను ప్రవేశ ద్వారం వద్ద సెక్యూరిటీ గార్డులు అడ్డగించడంతో వెంటనే తనను తాను పేల్చేసుకున్నాడు. పేలుడు తీవ్రతకు ప్రవేశద్వారం ధ్వంసమైంది. సమీప భవనాలు కిటికీలు విధ్వంసమయ్యాయి. చుట్టూ చిన్నాభిన్నమైనమృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. ఘటన నేపథ్యంలో ఇస్లామాబాద్‌లోని అన్ని ఆస్పత్రులలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఎక్కడా వైద్యసేవలకు సెలవు ప్రకటించేందుకు వీల్లేకుండా ఈఉత్తర్వుల కారణంగా వైద్య సేవలు యుద్ధప్రాతిపదికన అందుతాయి. క్షతగాత్రులందరూ పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(పిమ్స్)తోపాటు ఇతర ఆసుపత్రులలో కూడా చికిత్స పొందుతున్నారు. ఒకపక్క పాకిస్థాన్ నిన్నమొన్నటి భారత్‌తోయుద్ధానికి ముందు నుంచి బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీతో విబేధాలు కొని తెచ్చుకుంది. పైగా ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. పాక్ ప్రజలు ఇతర దేశాలకు బిచ్చగాళ్లుగా మారేందుకైనా సిద్ధపడి వలసవెళ్లిపోతున్నారు. ఆర్థిక అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్న పాక్ ఇప్పటికీ భారత్ సంగతి తేల్చేస్తామంటూ బీరాలు పలుకుతోంది. వాస్తవంలో పడేందుకు పాక్ ఏ మాత్రం ప్రయత్నించడం లేదు. మరోపక్క బలూచిస్థాన్ విషయంలో కూడా పాక్‌స్థిరమైన నిర్ణయం తీసుకోలేకపోతోంది. ఎడాపెడా వైరాన్ని పెట్టుకుని లేనిదర్జానువెళ్లబెడుతోంది. భారత్‌లో వైరంలో తోకముడిచిన పాకిస్థాన్ సింధు నదీజలాల విషయంలో కూడాసయోధ్య సాధించలేకపోయింది. స్వతంత్ర బలూచిస్థాన్ ఉద్యమ వాదులు ఆ మధ్య భారత్, పాక్ మధ్యపోరు సమయంలో బలూచిస్థాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించుకోగా పాక్ కత్తికట్టింది అంతే తప్పవారితో సయోధ్యకు ప్రయత్నించకపోగాసవాల్ విసిరింది. పాక్ ఆర్మీజనరల్ మునీర్ తన పదవీ ప్రాపకం కోసం అమెరికాతో స్నేహహస్తం అందించారు తీసుకున్నారు తప్ప అంతర్యుద్ధం రాకుండా చూసుకోలేకపోయారు. పాక్ ఆర్థిక పరిస్థితి ఏస్థాయికి దిగజారిందంటేపాకిస్థాన్‌లో జనం మ్యాన్‌హోల్స్ మూత లు అమ్ముకుని బతికేస్తున్నవైనం. 30 కిలోల వరకు బరువుండే మ్యాన్‌హోల్స్ మూతల్ని స్క్రాప్ షాపుల్లో అమ్మేసుకుంటున్నారు. అంతటి దైన్యస్థితి వారిది. అందుకే మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె చందాన పాకిస్థానీయులు సొంతదేశంలో కాలక్షేపం చేయడం విశేషం. పాలకుల అవ్యవస్థను సరిదిద్దగలిగే దేశభక్తులు లేకపోవడంవల్లనే ఆదేశపరిపాలనకు చీడపట్టింది. దాన్నుండి బయటపడాలంటే ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకోవడం, అంతర్గత సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమొక్కటే మార్గం. అప్పుడే అసంతృప్తి దారుల ఆత్మాహుతిదాడుల నుంచి గట్టెక్కగలుగుతుంది. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ పాక్‌లో పర్యటిస్తున్న సందర్భంలోనే ఇలా ఆత్మాహుతి దాడులు జరగడంతో అసలు ఆత్మాహుతి దాడి లక్ష్యం ఎవరై ఉంటారనే అనుమానం వ్యక్తమౌతోంది.

అధికారంలో ఉన్న వారికి చదవడానికి తీరిక ఉండదు. అయితే చదవడానికి తీరిక లేనివారు అధికారానికి అనర్హులు.



ఆస్కార్‌వైల్డ్

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి. జాన్సన్

# ప్రజావాక్కు



## కల్తీపై చర్యలు చేపట్టాలి

నగర, పట్టణ కూడళ్లలో ఇంకా రోడ్డు వెంబడి అమ్మే చిరుతిండ్లు, టిఫిన్లు, మిఠాయిలు, హలీం తదితర ఆహార పదార్థాలనాణ్యతపై సర్వత్రాచర్చ జరుగుతోంది. ఆహార పదార్థాల తయారీ కోసం వాడే నూనెలు, రంగు రుచి కోసం కలిపే ప్రమాదకర మిశ్రమాలపై ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోకపోవటంవల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. కేంద్రంతెలిపిన గణాంకాల ప్రకారం మనదేశంలో దాదాపు ఇరవైలక్షల వరకు రోడ్డు వెంబడి అమ్మే తోపుడు బండ్లు, చిన్న చిన్న కొట్లు ఉన్నట్లు అంచనా! వీరు చేసే ఆహారవ్యాపారం తక్కువేం ఉండదు. ప్రజలకు చట్టాలపై అవగాహన లేకపోటంవల్ల ఈచిరువ్యాపారులను ప్రశ్నించలేకపోతున్నారు. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు తప్పకుండా ఆహార నాణ్యతను పాటించాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## ప్రాణం తీసిన పదవీ వ్యామోహం

**తెలంగాణా** రాష్ట్రంలోపురఎన్నికలపోటీలో పాల్గొనే వారికి ఇద్దరు పిల్లలు మాత్రమే కలిగి ఉండాలనే రూలుందట. చాలామందికి ఈ సంగతితెలియదేమో. ఓప్రబుద్ధుడు తన మూడవ సంతానమైన ఆరేళ్ల కూతుర్ని ఓ నీటి ప్రవాహంలోకి విసరి, పోటీకి అర్హతసంపాదించాననుకున్నాడు. కాని పాపను చంపినందుకు కటకటాల పాలయ్యాడు. పదవీ వ్యామోహం ఎంతఘాతుకానికి అయినా తెగిస్తుందనేందుకు ఈ ఘటన ఓ ప్రత్యక్ష సాక్ష్యం. ప్రపంచ చరిత్రలో ఇవి కొత్తమీ కావని ఆనాడే నిర్ధారణ అయింది. పూర్వం మహారాజులను పదవి కోసం కన్నబిడ్డలనే కడతేర్చిన కథలు చరిత్రలో కోకొల్లలుగా కనిపిస్తాయి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## హైడ్రాను ఏర్పాటు చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని ప్రతిమండలకేంద్రాలలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసినఎస్సి, ఎస్టీ, వికలాంగులకు ఉన్న ఇండ్లస్థలాలు కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కాలనీలలో రెవిన్యూ రికార్డుల ప్రకారం ఇండ్లస్థలాలు ఆక్రమించి మరుగుదొడ్లు, స్నానపు గదులను నిర్మించిన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలరు. తెలంగాణ ప్రభుత్వం మండల కేంద్రాలలో కూడా హైడ్రా ఏర్పాటు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## తగ్గిన సుంకాలు

**అమెరికా** ప్రభుత్వం భారతీయ దిగుమతులపై సుంకాలను 25 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం భారత ఆర్థిక వ్యవస్థకు లభించిన గొప్పఊరట. డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వెలువడిన వెంటనే అటు భారతీయ, ఇటుఅమెరికా స్టాక్ మార్కెట్లు భారీలాభాలను ఆర్జించాయి. పెట్టుబడిదారులలో పెరిగిన విశ్వాసానికి ఇది నిదర్శనం. రష్యానుండి చమురు కొనుగోళ్లను నియంత్రించాలనే షరతులు, అమెరికా మార్కెట్లో భారతదేశం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలనే ప్రతిపాదనలు ఈ ఒప్పందంలో భాగంగా ఉన్నాయి. భారతదేశం ఐరోపా సమాజంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న కొద్ది రోజుల్లోనే వాషింగ్టన్ తన వైఖరిని మార్చుకోవడంవిశేషం. ఇది అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం సాధించిన దౌత్య విజయం. దీనిని కేవలంరాజకీయ కోణంలోలొంగుబాటుగా అభివర్ణించడం ఆర్థిక వాస్తవాలకు విరుద్ధం. ఈ సుంకాల తగ్గింపు వల్ల ఆక్వాకల్చర్ వంటి రంగాలు ఎగుమతిదారులు తమపై ఉన్న ఆర్థిక ఒత్తిడి నుండి విముక్తి పొందుతారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సమన్యాయం అవసరం

**మణిపూర్‌లో** ముఖ్యమంత్రిమార్పిడి తరవాతఅయిన ఆ రాష్ట్రం కోలుకోవాలని ఆశించడంలో తప్పులేదు. అయితే ఇంతకు ముందు ముఖ్యమంత్రిగా చేసిన భీరెన్‌సింగ్ మయితీ తెగకు సంబంధించినవాడు అయ్యి కుకీలకు నాగలకు ఇతర మైనారిటీ జాతులకు విశ్వాసం కల్పించడంలో విఫలమయ్యారు. అయితే ఇప్పుడు ఉపముఖ్యమంత్రులుగా నియమించబడిన ఇద్దరితోనే ఆ జాతుల కోపం చల్లరుతధా అంటే అది ఇక్కడితో ఆగకూడదు. విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలలో కూడా మయితీలతో సమానంగా హక్కులు అధికారాలు దక్కాల్సిందే. ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ ఏదో ఒక రూపంలో తిరుగుబాటు వస్తుంది.

- భారత అవినాష్, జనగామ

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

**తెలుగు రాష్ట్రాల** ప్రభుత్వాలు ప్రయాణికులరక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటువాహనాలను నిరంతరము పర్యవేకిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగాఉన్నవాహనాలపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి. ప్రభుత్వాలు రోడ్డుప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపటాలి. ట్రాఫిక్ నియమనిబంధనలను అతిక్రమిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి.

- కె.రామకృష్ణ, నల్గొండజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# క్రికెట్‌కు రాజకీయ నీడలెందుకు?

దురదృష్టవశాత్తు ఈ రాజకీయ ప్రహసనంలో క్రికెట్ క్రీడ ఇరుక్కోవటం క్రికెట్ ఆటను అభిమానించే చాలా మందికి ప్రపంచవ్యాప్తంగా బాధను కలిగిస్తున్నది. ఇంతవరకు పాకిస్థాన్ ఇండియాల మధ్య ఎన్నిసమస్యలు, చిన్నపాటి అలజడులూ సరిహద్దుల దగ్గర యుద్ధాలు జరిగినా క్రికెట్ ఆటను రెండు దేశాలూ అమితంగా ప్రేమించటం వల్లరెండు దేశాల మధ్య ఆట ఆగిపోవటం చాలా అరుదుగా జరిగిఉండవచ్చు. కానీ క్రికెట్ ఆటనూ స్పోర్ట్స్‌మన్ షిప్‌నూ ఎన్నడూ ఈవిధంగా దెబ్బతీయలేదు. అందుకనే క్రికెట్ ఆటను సమస్యగా మార్చి రాజకీయ పణంగా దేశాలు పెట్టకూడదని క్రికెట్ అభిమానులు కోరుతున్నారు. క్రీడలను, రాజకీయాలను దేశాలు విడదీసి చూసినప్పుడే రాజకీయాల్లోకూడా స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ క్రమేపీ విస్తరించే అవకాశం ఉంది.



రావులపాటి సీతారాం రావు

క్రికెట్ ఆట దేశాలను కలిపేఆటగా కొన్నేళ్ల క్రిందట వరల్డ్ కప్ జ్వరం ఇంగ్లండు నుంచి అందర్నీఆవహించినప్పుడు కపిల్‌దేవ్‌లు, శ్రీకాంత్‌లూ సచిన టెండూల్కర్, మహేందర్ అమర్‌నాథ్‌లూ రోజర్ బిన్నీలు పుట్టుకొచ్చి చివరకు వరల్డ్ కప్‌ను గెలవటమే కాకుండా ప్రపంచమంతటాజేజేలు సాధించారు. ప్రస్తుతం సీన్ రివర్స్ కాలేదు కానీ అన్ని వ్యవస్థలలో సోకినట్లే ఈ ఆటలో కూడా రాజకీయం పురుగుగా సోకి లేనిపోని కక్షలకూ, కార్పణ్యాలకు దారి తీస్తున్నది. కొన్ని దేశాలు ఆటల్లో గానీ, రాజకీయాల్లో గానీ విలువలకు కట్టుబడి ఉంటాయి! మరికొన్ని దేశాలు విలువలను హతమార్చేందుకే కట్టుబడి ఉంటాయి. అలాంటి దేశాలు చాలా కొద్ది సంఖ్యలోనే ఉన్నాయి కానీ, చుక్క విషం చాలు కడివెడు పాలను విషంగా మార్చటానికి అన్నట్లు పాకిస్థాన్ దేశంలోని రాజకీయ నాయకులు చాలు ఏదైనా రాజకీయం చేసి విషజ్వాలలు ఎల్లెడెల్లా వ్యాపింపచేయడానికి అన్న తీరుగా ప్రస్తుత క్రికెట్ ఆట పరిస్థితులలో అల్లకల్లోలం సృష్టించే వైఖరిని తీసుకోవటం అత్యంత గర్హనీయం, దురదృష్టకరంగా మారింది. సరిహద్దు తగాదాలను క్రికెట్ తగాదాలుగా మారే విధంగా పాకిస్థాన్ ప్రవర్తిస్తుండటంవల్ల మొత్తం క్రికెట్ ఆటకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఐసిసి ట్వెంటీ ట్వెంటీ వరల్డ్ కప్‌లో ఫిబ్రవరి 15నాడు కొలంబోలో ఇండియాతో జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆడననిమొండికేయడంతో క్రికెట్ అభిమానులు ఆశ్చర్యంతో ఇది నిజమా అన్నట్లుగా నమ్మలేకపోతున్నారు. ఇంతవరకూ స్పోర్ట్స్‌ను ప్రపంచవ్యాప్తంగా అభిమానించే వారేగాని, దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారు దాదాపు లేరు అనే చెప్పొచ్చు. పాకిస్థాన్ వింత వైఖరికి కారణం ఒకప్పుడు తన చేత నానా అవస్థలు పడి విడిపోయిన బంగ్లాదేశ్, రాజకీయ కారణాల వల్ల ఇండియాతో ఆడటానికి 'న్యూట్రల్ వెన్యూ' కావాలని లేకపోతే ఆడనని చెప్పటంతో ఛాంపియన్ షిప్ నుంచి తొలగించటాన్ని నెపంగా చూపి, తనూ ఇండియాతో కొలంబోలో ఆడనని భీష్మించింది. పాకిస్థాన్‌కు న్యూట్రల్ వెన్యూ శ్రీలంకలో ఇచ్చినట్లయితే అదే విధంగా బంగ్లాదేశ్‌కు ఇవ్వాల్సి వచ్చేది. నిజానికి పాకిస్థాన్ ఆడాల్సిన ప్రదేశాలు చాలా రోజుల ముందే నిర్ణయించటం జరిగింది. అకస్మాత్తుగా ఆడాల్సిన ప్రదేశాన్ని మార్చాలని కోరటం అదీ ప్రిలిమినరీ గేమ్స్‌ను ఇండియా కాకుండా అవతల ప్రదేశాలు ఆటస్థలాలుగా నిర్ణయించాలనటం చాలా ఇబ్బంది కలిగించేవిషయం. మొత్తం షెడ్యూల్ కకావికలు అయ్యేది. బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిర్ రెహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్‌ను స్క్వాడ్ నుంచి తొలగించటంతో దానికి ప్రతిగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఛాంపియన్ షిప్‌కే ఎసరు పెట్టే ప్రయత్నం ఈ చర్యద్వారా చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే పాకిస్థాన్ కావాలనే తమ టీం ఇండియాతో శ్రీలంకలోఆడదని, బంగ్లాదేశ్‌తో సంబంధాలు బాగా పునరుద్ధరించుకోవటం కోసం ఈ ఎత్తుగడ పన్నినట్లు క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. నిజానికి బంగ్లాదేశ్ సెక్యూరిటీ కారణాలు చూపించి ఇంటర్ నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)ని ముందుఆడాల్సిన నాలుగు మ్యాచ్‌లను ఇండియా నుంచి దూరంగా షిఫ్ట్ చేయాలని కోరింది. ఐసిసి అంగీకరించలేదు. స్కాట్లండ్‌ను బంగ్లాదేశ్ స్థానంలో గ్రూప్ సిలో చేర్చింది. దీనికి పాకిస్థాన్ అంతగా స్పందించాల్సిన అవసరం లేనేలేదు. కేవలం ఇష్యూను సృష్టించి ఛాంపియన్ షిప్ గేమ్స్ పరిస్థితిని అతలాకుతలం చేయాలని ప్రయత్నించింది. బంగ్లాదేశ్ పూర్వ ప్రధాని షేక్ హసీనా ఇండియాలో తలదాచుకోవటం, మరో ప్రభుత్వం అధికారం చేపట్టటంతో క్రికెట్ సమస్యను పెద్దది చేసి బంగ్లాదేశ్‌ను మచ్చిక చేసుకొనే వ్యూహంలో ఒక భాగంగా పాకిస్థాన్ ఈ విధమైన ఎత్తుగడ వేసిందని అనుకోక తప్పదు. 'ఇస్లామిక్ బ్రదర్ హుడ్'ను సెంటిమెంట్‌గా వాడే ప్రయత్నంలో ఒక భాగమని మరికొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే బెంగాలీ గౌరవం నిలబెట్టుకోవాలి అప్పటి ఈస్ట్ బెంగాల్ పాకిస్థాన్‌తో పోరాడిన విషయంతేలిగ్గా తీసుకోటానికివీల్లేదు. పాకిస్థాన్ అనుకున్నంత మాత్రాన, బంగ్లా ప్రజలు అంత తేలికగా పాక్ చేసిన పాతగాయాలను మర్చిపోలేరు. ప్రస్తుతం ఈ ఛాంపియన్ షిప్ క్రికెట్ ఆట మూడు సరిహద్దు దేశాల మధ్య ఇండియా, బంగ్లాదేశ్ పాకిస్థాన్ పెద్ద సమస్యగా మారింది. రాజకీయ నాయకులు తమ అవసరానికి క్రీడారంగాన్ని కూడా రాజకీయాల్లోకి జొప్పించి రణరంగంగా మార్చగల సమర్థులని ఈ సంఘటన నిరూపిస్తున్నది. త్వరలోనే బంగ్లాదేశ్ ఎన్నికలు జరగబోతున్నాయి. పూర్వప్రధాన మంత్రులు, వారి పార్టీలు బలాబలాలు తేల్చుకోటానికి సిద్ధపడుతున్న ఈ తరుణంలో క్రీడా సమస్య ఎన్నికలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో చూడాలి! షేక్‌హసీనా దేశం వదిలి వచ్చినా, ఆమె మీద ఎన్నో కేసులు పెట్టి ప్రస్తుత ప్రభుత్వం వేధిస్తున్నా ఆమెపార్టీ రాజకీయ బలంతో ఎన్నికల కోసం సిద్ధపడుతున్నదని వార్తలు వస్తున్న నేపథ్యంలో కావాలనే పాకిస్థాన్ టీ20 ఛాంపియన్ షిప్‌ను ఎన్నికలలో పెద్ద సమస్యగా మార్చి ప్రభావితం చేయాలని చూస్తున్నది. బంగ్లాదేశ్ ప్రభుత్వం కూడా తెలిసో తెలియకో, పాకిస్థాన్ వలలో పడినట్లు కొందరు రాజకీయ పండితులు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నికలు దగ్గర్లో లేనట్లయితే, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఈ సమస్యను సృష్టించేవి కావని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈ రాజకీయ ప్రహసనంలో క్రికెట్ క్రీడ ఇరుక్కోవటం క్రికెట్ ఆటను అభిమానించే చాలా మందికి ప్రపంచవ్యాప్తంగా బాధను కలిగిస్తున్నది. ఇంతవరకు పాకిస్థాన్ ఇండియాల మధ్య ఎన్ని సమస్యలు, చిన్న పాటి అలజడులూ సరిహద్దుల దగ్గర యుద్ధాలు జరిగినా క్రికెట్ ఆటను రెండు దేశాలూ అమితంగా ప్రేమించటం వల్లరెండు దేశాల మధ్య ఆట ఆగిపోవటం చాలా అరుదుగా జరిగి ఉండవచ్చు. కానీ క్రికెట్ ఆటనూ స్పోర్ట్స్‌మన్ షిప్‌నూ ఎన్నడూ ఈ విధంగా దెబ్బతీయలేదు. అందుకనే క్రికెట్ ఆటను సమస్యగా మార్చి రాజకీయ పణంగా దేశాలు పెట్టకూడదని క్రికెట్ అభిమానులు కోరుతున్నారు. క్రీడలను, రాజకీయాలను దేశాలు విడదీసి చూసినప్పుడే రాజకీయాల్లో కూడా స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ క్రమేపీ విస్తరించే అవకాశం ఉంది. ●



# వేతన సవరణలో జాప్యం..ఉద్యోగుల్లో అసహనం


నల్ల రవికుమార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులకు వర్తించిన 11వ పే రివిజన్ కమిషన్ గడువు 30 జూన్ 2023తో ముగిసింది. సాధారణంగా ఐదేళ్లకోసారి చేపట్టాల్సిన వేతన సవరణ ప్రక్రియలో భాగంగా, 12వ పిఆర్‌సి నియామకం, రివైజ్డ్ పే స్కేల్స్ అమలు 1 జూలై 2023 నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా, ఇప్పటికీ దీనిపై స్పష్టమైన ప్రకటనగానీ, కార్యాచరణ రోడ్మ్యాప్ గానీ లేకపోవడం ఉద్యోగ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. 11వ పిఆర్‌సి గడువు ముగిసి ఇప్పటికే 18 నెలలకుపైగా గడిచినా ప్రభుత్వం మౌనం పాటించడమే విమర్శలకు కారణమవుతోంది. ఈ జాప్యానికి సంబంధించిన నేపథ్యం కూడా గమనించాల్సి ఉంది. గత ప్రభుత్వం జులై 2023లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డా.మన్మోహన్ సింగ్‌ను పే రివిజన్ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. అయితే జూన్ 2024లో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో, 12వ పిఆర్‌సి ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తరువాత ఇప్పటివరకూ కొత్త చైర్మన్ నియామకం గానీ, పిఆర్‌సి ప్రక్రియ పునఃప్రారంభంపై స్పష్టత గానీ లేకపోవడం వేతన సవరణను అనిశ్చితిలోకి నెట్టింది. పాలనా మార్పుల కారణాలు ఏమైనా కావచ్చు దాని ప్రభావం ఉద్యోగులపై పడుతోంది. ఈ నేపథ్యంలో జూన్ 2024లో అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వంపై ఉద్యోగులు కొంత ఆశ పెట్టుకున్నారు. అయితే డియర్నెస్ అలవెన్స్ విషయంలో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు పరిమితంగానే కనిపిస్తున్నాయి. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1 జనవరి 2024కు సంబంధించిన ఒక్క విడత డిఎను మాత్రమే ఇటీవల మంజూరు చేసింది. అయితే ఇంకా జులై 2024, జనవరి 2025, జులై 2025కు సంబంధించిన మూడు విడతల డిఏలు మంజూరుకు నోచుకోకుండా పెండింగ్లోనే ఉన్నాయి. జీవన వ్యయాలు నిరంతరం పెరుగుతున్న ఈ సమయంలో వరుసగా మూడు డిఏ విడతలు నిలిచిపోవడం ఉద్యోగుల ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఇదే సమయంలో, గత పిఆర్‌సికు సంబంధించిన అరియర్స్ను పూర్తి స్థాయిలో చెల్లించకపోవడం, కనీసం తాత్కాలిక ఉపశమనంగా భావించే ఇంటరిమ్ రిలీఫ్ అంశాన్ని కూడా ప్రస్తావించకపోవడం ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. డిఏ అనేది దయాదాక్షిణ్యం కాదు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాన్ని సమతుల్యం చేయడానికి ఇచ్చే న్యాయమైన హక్కు అన్న విషయం ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. అంతేకాదు, గత ఆరు సంవత్సరాలుగా లీవ్ ఎన్క్యాష్మెంట్ నిలిపివేయడం ఉద్యోగుల వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను పూర్తిగా దెబ్బతీసింది. వైద్యం, విద్య, గృహ రుణాలు వంటి తప్పనిసరి ఖర్చులు వేగంగా పెరుగుతున్న పరిస్థితుల్లో వేతనాల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం ఉద్యోగులను అప్పుల ఊబిలోకి నెట్టే ప్రమాదాన్ని సృష్టిస్తోంది. టోకు ధరల సూచీతోసహా అన్ని ధరల సూచీలు పెరుగుతున్నప్పటికీ, వేతనాలు స్థిరంగా ఉండటంతో నిజ వేతనం గణనీయంగా తగ్గిపోతోంది. దీని ప్రభావం ప్రభుత్వోద్యోగుల జీవన ప్రమాణాలపై మాత్రమే కాకుండా, ప్రభుత్వ సేవల పనితీరు, నాణ్యతపై కూడా దీర్ఘకాలికంగా పడే అవకాశముంది. ఈ ఆర్థిక ఒత్తిడికి తోడు, పెన్షన్ భద్రతపై ఉన్న అనిశ్చితి ఉద్యోగుల్లో మరింత ఆందోళనను కలిగిస్తోంది. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌లో ఉన్న ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తే, కనీసం తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో అయినా ఒక గ్యారంటీడ్ పెన్షన్ విధానం రూపొందించాల్సిన అవసరం ఉంది. సేవా కాలం పూర్తైన తర్వాత గౌరవప్రదమైన జీవితం ఉంటుందనే భరోసా ఇవ్వడం సంక్షేమ పాలన మౌలిక బాధ్యత. అయితే విమర్శల మధ్యలోనూ ప్రభుత్వం తీసుకున్న కొన్ని సానుకూల చర్యలను గుర్తించాల్సిందే. ఇటీవల ప్రభుత్వోద్యోగులకు సామూహిక భీమా కల్పించేందుకు ఎస్‌బిఐతో చేసుకున్న ఒప్పందం అభినందనీయం. అనుకోని ప్రమాదాలు, ఆపత్కాలాల్లో ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికభద్రత కల్పించే దిశగా ఇది ఒక ముందడుగు. ఇలాంటి చర్యలు ప్రభుత్వం-ఉద్యోగుల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రభుత్వోద్యోగుల సమస్యలను వాయిదా వేయడం ద్వారా పరిష్కరించలేం. వేతన సవరణ, పెన్షన్ భద్రత, జీవన వ్యయాలకు తగిన ఆదాయం ఇవన్నీ ఉద్యోగుల హక్కులే కాకుండా సమర్థవంతమైన పాలనకు అవసరమైన పునాదులు. ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్‌సి నియామకంపై స్పష్టతఇవ్వాలి. పెండింగ్లో ఉన్న మూడు విడతలు, అరియర్స్ చెల్లింపులకు ఖచ్చితమైన కాలపరిమితిని ప్రకటించాలి. కనీసం ఇంటరిమ్ రిలీఫ్ ద్వారా తాత్కాలిక ఉపశమనమివ్వాలి. అలాగే టిపిఎస్ తరహా గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్పై గంభీరంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసేపాలన చివరికి ప్రజల విశ్వాసాన్నే కోల్పోయే ప్రమాదం ఉందన్న సత్యాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలి. ●

# పాఠశాలల పునరుజ్జీవనానికి హేతుబద్ధీకరణే మార్గమా?

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ అనే అంశం ఇటీవలి కాలంలో రాష్ట్ర విద్యా విధానంలో అత్యంత కీలకమైన మలుపుగామారింది. విద్యావ్యవస్థలో అసమానతలు, వనరుల వృథా, ఉపాధ్యాయుల అసమతుల పంపిణీ వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారంగా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ఈ ప్రక్రియను పూర్తిగా అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈనిర్ణయానికి పూర్వాపరాలు, దానికి దారితీసిన సంఘటనలు, ప్రస్తుతం ఉన్న గణాంకాలు, భవిష్యత్‌పై దీని ప్రభావం అన్నిటినీ సమగ్రంగా పరిశీలిస్తే ఇదికేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యా భవిష్యత్తును నిర్ణయించే కీలకచర్యగా కనిపిస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ చరిత్రను పరిశీలిస్తే ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు తరచూరాజకీయ, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతూనే వచ్చాయి. ఒక దశలో విద్యార్థుల సంఖ్యకు మించిన ఉపాధ్యాయులు కొన్ని పాఠశాలల్లో ఉండగా, మరికొన్ని గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో కనీస అవసరానికి సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నసందర్భాలు అనేకం. ఉదాహరణకు, గత దశాబ్దంలో నిర్వహించిన విద్యాశాఖ అంతర్గత సర్వేల్లో పట్టణ ప్రాంతాల్లోని కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:15 లేదా 1:18 ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి ఉండగా, మారుమూల మండలాల్లో అదే నిష్పత్తి 1:60 లేదా అంతకంటే ఎక్కువగా నమోదైంది. ఈ అసమానతలు విద్యా నాణ్యతపై ప్రత్యక్ష ప్రభావం చూపడమే కాకుండా ప్రభుత్వ వ్యయాన్ని కూడా అనవసరంగా పెంచాయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ అనే భావన ముందుకు వచ్చింది. హేతుబద్ధీకరణ అంటే ఉద్యోగాలను తగ్గించడం కాదు, ఉన్న వనరులను సమర్థంగా, న్యాయంగా పంపిణీ చేయడం. ప్రభుత్వ వివరణ ప్రకారం విద్యార్థుల సంఖ్య, పాఠశాల స్థాయి, తరగతుల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు వంటి ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్యను ఖరారు చేయడం ఈ ప్రక్రియ మూల ఉద్దేశం. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల సంఖ్య, వాటిలోపనిచేస్తున్న ఉపాధ్యాయుల మొత్తం సంఖ్య, విద్యార్థుల నమోదు గణాంకాలను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజా అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వాటిలో దాదాపు నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. కానీ విద్యార్థుల మొత్తం సంఖ్య గత పది సంవత్సరాల్లో క్రమంగా తగ్గుతూ రావడం గమనార్హం. ప్రైవేట్ పాఠశాలల విస్తరణ, వలసలు, జనాభా ధోరణుల మార్పు వంటి కారణాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పడిపోయింది. ఈ గణాంకాలే హేతుబద్ధీకరణకు బలమైన ఆధారంగా మారాయి. ఉదాహరణకు, ఒక పాఠశాలలో మొత్తం విద్యార్థులు 40 మాత్రమే ఉండగా అక్కడ ముగ్గురు లేదా నలుగురు ఉపాధ్యాయులుఉండటం,



మరో పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటం వంటి పరిస్థితులుస్పష్టమైన అసమతులతను చూపుతున్నాయి. ప్రభుత్వం విడుదలచేసిన నివేదికల ప్రకారం సుమారు 20శాతం పాఠశాలల్లో అవసరానికి మించిన ఉపాధ్యాయులు ఉండగా, దాదాపు 30 శాతం పాఠశాలల్లో తీవ్ర కొరత ఉంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బదిలీలు, పునర్వ్యవస్థీకరణ తప్పనిసరిగా మారింది. హేతుబద్ధీకరణ నిర్ణయానికి దారితీసిన సంఘటనల్లో మరో ముఖ్యమైన అంశం జాతీయ విద్యా విధానం సూచనలు. విద్యానాణ్యత, ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రాథమిక స్థాయిలో 1:30, ప్రాథమికోన్నత స్థాయిలో 1:35 నిష్పత్తి సాధించాలన్న సూచనలను రాష్ట్రం పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రమాణాలను సాధించాలంటే ఉన్న ఉపాధ్యాయులను సమర్థంగా వినియోగించడమే ప్రధాన మార్గమని విద్యాశాఖభావించింది. కొత్త నియామకాలు చేపట్టడం కంటేముందుగా ఈ అసమానతలను సరిదిద్దడం ఆర్థికంగా కూడా ప్రభుత్వానికి మేలు చేస్తుందని ఆర్థికశాఖ అంచనా వేసింది. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే ఉపాధ్యాయ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు దీన్ని అవసరమైన సంస్కరణగా స్వాగతిస్తే, మరికొందరు ఉద్యోగ భద్రత, బలవంతపు బదిలీలు, కుటుంబ సమస్యలు వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం స్పష్టంగా ఒక విషయం చెబుతోంది హేతుబద్ధీకరణ వల్ల ఒక్క ఉపాధ్యాయుడి ఉద్యోగం కూడా పోదు, వేతనాలు తగ్గవు. కేవలం పాఠశాలల మధ్య సమతుల పంపిణీ మాత్రమే జరుగుతుంది. బదిలీల్లో పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానం, స్పష్టమైన పాయింట్ల వ్యవస్థను అమలు చేస్తామని ప్రకటించింది. సీనియారిటీ, మహిళా ఉపాధ్యాయుల సమస్యలు, అనారోగ్య కారణాలు వంటిఅంశాలకు ప్రత్యేకప్రాధాన్యం ఇస్తామని హామీఇచ్చింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్న లక్ష్యం వెనుక ఒకవ్యూహం ఉంది. విద్యా సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయుల మార్పులు జరిగితే బోధనకు అంతరాయం కలుగుతుందన్న విమర్శలు గతంలో వచ్చాయి. అందుకే ఈసారి వేసవి సెలవుల కాలాన్ని వినియోగించి హేతుబద్ధీకరణను పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి ప్రతి తరగతికి సరిపడా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో జిల్లాల వారీగా డేటా సేకరణ, మండలస్థాయి సమీక్షలు, రాష్ట్రస్థాయి ఆమోదం వంటి దశలను ఖరారు చేశారు. గణాంకాల పరంగా చూస్తే ఈ చర్యవల్ల సంవత్సరానికి వందల కోట్లరూపాయల ప్రభుత్వ వ్యయం సమర్థంగా వినియోగంకానుంది. అవసరానికి మించిన ఉపాధ్యాయులున్న పాఠశాలల్లో అదనపు తరగతులు లేకపోయినా వేతనాలు చెల్లించాల్సి వస్తుండేది. మరోవైపు ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా ఫలితాలు దెబ్బతింటున్నాయి. ఈ రెండు సమస్యలకు ఒకేసారి పరిష్కారం చూపే మార్గంగా హేతుబద్ధీకరణను ప్రభుత్వం చూస్తోంది. విద్యాశాఖ అంతర్గత అంచనాల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తయితే ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తిలో 90 శాతం వరకు సమతులత సాధ్యమవుతుంది. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడుతున్నారు. అక్కడ ఉపాధ్యాయుల కొరత ఉండటం అంటే నేరుగా ఆ వర్గాల భవిష్యత్తుపై ప్రభావం పడటమే. హేతుబద్ధీకరణ ద్వారా అటువంటి ప్రాంతాలకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు అందుబాటులోకి రావడం విద్యలో సమాన అవకాశాలను పెంచుతుంది. ●

విజయవాడ వార్త

## విధులు నిర్వహించే సమయంలో సంయమనంతో వ్యవహరించాలి

### ఏడిసిపి మురళీకృష్ణ

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** నేడు గుణదలలో జరుగనున్న మేరీ మాత ఉత్సవాల సందర్భంగా విధులు నిర్వహించే సమయంలో సంయమనంతో వ్యవహరించాలని ఏడిసిపి ఎండిఎం మురళీకృష్ణ అధికారులను ఆదేశించారు. గుణదల మేరీ మాత ఉత్సవాల బందోబస్తు సిబ్బందికి దిశా సమూహ నియంత్రణలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ముఖ్య ప్రదేశాలలో సీసీ కెమేరాల ద్వారా నిఘా,డ్రోన్ పర్యవేక్షణ వంటి ఆధునిక ఏర్పాట్లు చేపట్టామని పేర్కొన్నారు. విధులు నిర్వహించే సమయంలో సంయమనంతో



నిర్దేశం చేశారు. ఈ నెల 9 నుండి 11 వరకు విజయవాడలోని గుణదల మేరీ మాత ఉత్సవాల సందర్భంగా సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ఈస్ట్ డిసిపి కృష్ణకాంత్‌పటేల్ పర్యవేక్షణలో ఆధునిక సాంకేతి కతను ఆధారంగా చేసుకొని అత్యంత పటిష్ఠంగా బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో,జన వ్యవహరించాలని,భక్తుల రద్దీ ఏర్పడకుండా ఎప్పటికప్పుడు కదిలేలాగా చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కల్గకుండా అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాల న్నారు. ఉత్సవాలు శాంతియుతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు సిఐలు,బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని,అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## బీసీలకు బడ్జెట్లో రూ.20వేల కోట్లు కేటాయించాలి

### ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్




**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ సందీప్ అధ్యక్షతన స్వరాజ్ మైదానంలోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర వచ్చే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రంలోని బీసీలు జనాభా దామాషా ప్రకారం 20 వేల కోట్ల కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్యాంకు లతో సంబంధం లేకుండా బీసీలకు నేరుగా రుణాలు అందజేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల సంక్షేమానికి పలు డిమాండ్లను ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వినిపించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు యార్లగడ్డ సందీప్, రాధారపు ఎల్ల బాబు, వెంకటరమణ, రొయ్యూరు వాసుకుమార్ భవ్య, పి.దుర్గాప్రసాద్ , ఎన్.శంకర్, ఎమ్.సతీష్, ఎమ్.రవి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## గద్దె అనురాధ నాయకత్వంలో తెదేపా మరింత బలోపేతం

### -తెదేపా సీనియర్ నేత గడ్డి కృష్ణారెడ్డి



**ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సతీమణి గద్దె అనురాధను తిరువూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ లీడర్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గద్దె అనురాధ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్తాబైన గుణదల మాత పుణ్యక్షేత్రం

**-గుణదల లూర్దుమాత 102వ మహోత్సవాలకు సన్నద్ధం. తిరునాళ్ళకు భారీ ఏర్పాట్లు. సోమవారం ఉదయం 7 గంటలకు లాంఛనంగా మహోత్సవాలు ప్రారంభం**

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :** గుణదల లూర్దుమాత 102వ మహోత్సవాలకు పుణ్యక్షేత్రం ముస్తాబైంది. ఆధ్యాత్మిక శిఖరం గుణదల కొండ, పుణ్యక్షేత్రం, బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్, పరిసర ప్రాంతాలు విద్యుత్ కాంతుల మధ్య దేదీప్యమానంగా వెలుగొందుతుంది. మూడు రోజులపాటు జరిగే మహోత్సవాలకు దేశం నలుమూలల నుండే కాక, వివిధ రాష్ట్రాల నుండి తరలి రానున్న లక్షలాదిమంది యాత్రికోల కోసం నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. కొండపై, ఏలూరు రోడ్, గుణదల మాత పుణ్యక్షేత్రం పరిసరాలలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా భారీకేడులు







ఏర్పాటు చేశారు. పోలీసు, రెవిన్యూ, వియంసి, వైద్య, అగ్నిమాపక తదితర ప్రభుత్వశాఖల అధికారులు అన్ని సదుపాయాలపై దృష్టి సారించి ఏర్పాట్లను సర్వంసిద్ధం చేశారు. లక్షల సంఖ్యలో తరలివచ్చే భక్తులు కొండపై కొలువైన లూర్దుమాతను దర్శించుకొని ఆ తల్లి దీవెనలు పొందుతారు, 9, 10, 11 తేదీలలో యాత్రికులు పవిత్ర పూజా కార్యక్రమాలు తిలకించే విధంగా బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్లోని పవిత్ర కళావేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆర్టిసి రైల్వే అధికారులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 9వ తేది సోమవారం ఉదయం 7 గంటలకు బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్లో బిషప్ జోసఫ్ రాజారావు, వికార్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు, ఎడ్యుకేషన్ డస్క్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, పొక్రెయిటర్ ఫాదర్ జి. కిరణ్ తదితర డయోసిస్ గురువులు లాంఛనంగా మహోత్సవాలను ప్రారంభిస్తారు.

## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు



**వత్సవాయి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** వత్సవాయి గ్రామంలో పోలీస్ స్టేషన్ సెంటర్ నందు ఆటో ఆటో స్టాండ్ నందు సమ్మె కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అధిక పెనాల్టీ వేసే జీవో నెంబర్ 21న రద్దు చేయాలని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. దేశంలో కోట్ల మంది ఉపాధి పొందుతున్న ట్రాన్స్పోర్టు రంగంలో ఎంవి యాక్ట్ సవరణ చట్టం ద్వారా ఓలా, ఊబర్ వంటి ప్రైవేటు, విదేశి కంపెనీ సర్వీస్లకు దేశంలో అవకాశం కల్పించారు. సహజ వనరులైన ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను అంబాని, అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ప్రైవేటు కంపెనీలు లాభాలే పరమావధిగా విపరీతంగా ఆయిల్ ధరలు పెంచుతున్నారు. ఫలితంగా ఆటో, ట్రాలీ ఆటో, టాటా ఏస్, గూడ్స్ ఆటోల మెయిన్టెనెన్స్, స్పేర్పార్ట్స్ ధరలు, ఇన్సూరెన్స్ రేట్లు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆటోలకు కిరాయిలు లేక ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక వాహనాలు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆటో డ్రైవర్లకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి. ఆటో ఉపాధిని దెబ్బతీసే ఓలా. ఓబర్ వంటి విదేశీ, ప్రైవేటీ కంపెనీలకు అనుమతి రద్దుచెయ్యాలి.

**కేరళ రాష్ట్రంలో వలె ప్రభుత్వమే ఉచిత యాప్ పెట్టాలి.**

ఆటోల కొనుగోలుకు బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చెయ్యాలి.పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జె.శ్రీను, ఎం.శ్రీను, నరసింహరావు, గోపి, గోవింద్, రమేష్, శ్రీను మధు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు

### -సెక్రటరీ రాచమళ్ల వెంకటేశ్వరరావు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కోట పుల్లమ్మ పుల్లారావు గ్రామ పంచాయతీ సెక్రటరీ రాచమళ్ల వెంకటేశ్వరరావు గ్రామంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రణాళిక పనులు నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ ఆర్ వెంకటేశ్వరరావు తెలిపారు. స్టేట్ పంచాయతీ రాజ్ కమీషనర్, జిల్లా పరిషత్ అధికారి (డిపివో) డిఎల్‌పివో, ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు డిప్యూటీ ఎంపిడివోల సూచనల మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మీకుల ద్వారా గ్రామంలో పైప్‌లైన్‌ల మరమత్తులు నిర్వహించి తాగునీరు సక్రమంగా గ్రామంలోని కుళాయిలకు సరఫరా జరిగే విదంగా ప్రజలకు ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సెక్రటరీ రాచమళ్ల వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి 100 శాతం ఇంటిపన్ను వసూళ్ల విస్తృతంగా క్యూఆర్‌కోడ్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ముఖ్యంగా



పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత అలాగే ఐవిఆర్ కాల్స్ గురించి అవగాహన కల్పించి ప్రజల్లో పారిశుధ్యంపై పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ఇంటి పరిసరాల పరిశుభ్రత తదితర సమస్యలపై చైతన్యం చేస్తున్నట్లు ప్రజా రోగ్యాన్ని కాపాడే చర్యలు తీసుకుంటున్నట్లు సెక్రటరీ వెంకటేశ్వరరావు తెలిపారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

**మైలవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను



అధిరోహించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (ఎల్బీఆర్సి ఈ) వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, కో ఫౌండర్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకులు దివంగత లకిరెడ్డి బాలిరెడ్డి అమెరికా వెళ్లి శ్రమించి అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బాలిరెడ్డి మాతృభూమిని మరువకుండా ఆయన వెల్వడం గ్రామానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మైలవరం ప్రాంతంపై మమకారంతో ఇక్కడ లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పి స్థానికంగా ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎల్బీఆర్సి ఈలో చదువుకునే ప్రతి విద్యార్థి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రయోజకులుగా ఎదగాలన్నారు. భారతీయ విద్యార్థులు ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరూ ప్రపంచంలో అత్యుత్తమ మానవ వనరులుగా మారిన భారతీయుల్లో మన ఎల్బీఆర్సీ ఈ విద్యార్థిని, విద్యార్థులు కూడా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


**తిరువూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణంలోని 4వ వార్డు, 5వ వార్డు, 6వ వార్డు, 7వ వార్డు, 17వ వార్డు మరియు నియోజకవర్గానికి సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు



20వ వార్డులలో పర్యటించి 6గురు లబ్ధిదారులకు 3,21,332/ రూపాయలు విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుఆనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఖర్చు పెట్టుకొని ఆర్థిక ఇబ్బందిలు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేపించి ఇంటి దగ్గరికి వచ్చి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయనకు సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కొరకు తిరువూరు తెలిపిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు పట్టణానికి చెందిన ఎక్కిరాల సునీల్ అనే నిరుద్యోగికి జాబ్ అపాయింట్‌మెంట్ లెటర్ అందజేశారు. అనంతరం తిరువూరు పట్టణం, 19 వార్డులో అనారోగ్య సమస్యలతో ఆదివారం మరణించిన పరసగాని వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తిరువూరు పట్టణ కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అంకమ్మ మహాలక్ష్మమ్మ గుడి వార్షికోత్సవం

**ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో వేంచేసివున్న శ్రీ అంకమ్మ మహాలక్ష్మమ్మ తల్లి దేవాలయం గుడి 4వ వార్షికోత్సవాన్ని ఆలయ చైర్మన్ మరీదు జమలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి గుడికి విచ్చేసిన భక్తులు అర్చకులు పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ అంకమ్మ తల్లి మహాలక్ష్మమ్మ తల్లికి భక్తులు



సమర్పించిన సారెలను (చీరలను) వేలం వేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో చైర్మన్ జమలయ్యతో పాటు పూజారి సూరిశెట్టి సుబ్బారావు గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మూత్ర సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు

**పెనమలూరు ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** ఎల్లప్పుడూ శరీరంలో నీటిశాతం అధికంగా ఉండేలా నీరు త్రాగాలని నీరు శరీరానికి సరిపోయేంత ఉంటేనే మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంటాయని ఆయుష్ హాస్పిటల్ వైద్యులు శ్రీమన్నారాయణ తెలిపారు.కానూరు సిద్దార్థ డీమ్డ్ టూబీ



యూనివర్సిటీలో ఆదివారం సిద్దార్థ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మూత్రసంబంధిత వ్యాధి లక్షణాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నుముకకు ఇరువైపులా నడుము దగ్గర ఉండే ఆరోగ్యకరమైన మూత్రపిండాలు మనిషికి ఎంతో అవసరమని తెలిపారు.రక్తాన్ని శుద్ధి చేయడంలోను,రక్తంలో ఉన్న వ్యర్థాలు విషపదార్థాలను తీసివేసి శుద్ధిచేయడం, శరీరంలో అవసరంలేని నీరు లవణాలు మూత్రంగా మారి శరీరం నుంచి బయటకు వెళ్ళేలా చేస్తాయని తెలిపారు.రక్తపోటు నియంత్రణలోను రెనిన్ అనే హార్మోనుద్వారా బిపీని నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు.రక్త నిర్మాణానికి సహకారంగా ఉంటూ ఎరిథ్రోపొయిటిన్ అనే హార్మోను విడుదల చేసి ఎర్రరక్తకణాలు ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయని తెలిపారు.విటమిన్ డి ని క్రియాశీలకంగా మార్చి ఎముకలు బలంగా ఉండేలా చేస్తాయని తెలిపారు. మూత్ర పిండాలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో విషాలు పేరుకుపోతాయని ముఖం,కాళ్ళు వాపులకు గరై అలసట,ఆకలి తగ్గడం రక్తపోటు పెరగడం వంటి వాటిని ఎదుర్కొన వలసి వస్తుందని తెలిపారు.సరైన నీరు త్రాగడం, ఉప్పు మితంగా వాడడం,అవసరం లేని మందులను దూరంగా ఉంచడం ఆరోగ్యానికి అత్యంత ప్రాముఖ్యమని తెలిపారు. సీనియర్ సిటిజన్స్, వాకర్స్‌క్లబ్ సభ్యులు అడిగిన సమస్యలకు సమాధానాలిచ్చి వారి సందేహాలను నివృత్తి చేసారు. అనంతరం సిద్దార్థ వాకర్స్ కమిటీ సభ్యులు వైద్యులు నారాయణను ఘనంగా సత్కరించారు.ఈ అవగాహన సదస్సుకు సిద్దార్థ వాకర్స్‌క్లబ్ కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ రూప్‌కుమార్, సెక్రటరీ ఆనం వెంకటేశ్వరరావు,ట్రెజరర్ మానుకొండ వెంకటేశ్వరరావు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## 17వార్డులో దోమల మందు పిచికారి


తిరువూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 17 వ వార్డులో దోమల నిర్మూలనకై నగర పంచాయతీ సిబ్బంది



నాగరాజు మరియు నరసింహారావు దోమల మందు పిచికారి చేయడం జరిగింది. 17వ వార్డు కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్ పర్యవేక్షించారు.

## ఇండియన్ ఆయిల్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంఎన్నిక

కంకిపాడు ఫిబ్రవరి8,ప్రభాతవార్త : తాడిగడప వేదికగా ఆంధ్రప్రదేశ్‌లోని 26జిల్లాల ఐటీసీఎల్ డీలర్స్ అందరూ కలసి ఆంధ్రప్రదేశ్ ఇండియన్ ఆయిల్ డీలర్స్ అసోసియేషన్‌గా ఏర్పడి వారి వ్యాపారాలలో ఉన్న సమస్యల మీద పోరాటానికి



శ్రీకారం చుట్టారు.ఆదివారం ఉమ్మడి 13జిల్లాల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకుల డీలర్ల ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా పెట్రోలుబంకుల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుంచు నరసింహారావు గారి అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఐకమత్యంగా ఉండి మన సమస్యలను ఢిల్లీదాకా వెళ్ళి పెట్రోలియం మినిస్ట్రీ కి ,ప్రధాని మోడీ దృష్టికి తీసుకువెళ్ళాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్‌మార్జిన్ గత 8సంవత్సరాలు నుండి పెంచకుండా మోసం చేసారని, మాకు చెప్పకుండా మాకు చెప్పకుండా మాకు తెలియకుండా మోసపూరితంగా మా ఐటిసిఎల్ సాప్ అకౌంట్స్‌లో నుండి ఐటిసిఎల్ వారు లక్షలు మోసం చేస్తున్నారని తెలిపారు.ఐటిసిఎల్ డీలర్స్‌కు టార్గెట్స్ పెట్టి మమ్మల్ని ఐటిసీఎల్ అధికారులు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని తెలిపారు.ఎల్ఎఫ్ఆర్ ఛార్జెస్ పేరుమీద ఐటిసిఎల్ డీలర్స్ నుండి లక్షల్లో మోసం చేస్తున్నారని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ ఇండియన్ ఆయిల్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు గుడివాడ శ్రీనివాసరావు,మాజీఅధ్యక్షులు నారాయణప్రసాద్, జిల్లా అధ్యక్షులు చుంచు నరసింహారావు,సెక్రటరీ రాజశేఖరరెడ్డి, ట్రెజరర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కరుణించు... దయచూపే... గుణదలమాత
గుణదలమాత తిరునాళ్ళకు విచ్చేయుచున్న అశేషభక్తకోటికి స్వాగతం ! సుస్వాగతం !!
రండి... రక్షణ పొందండి... గుణదలమాత దీవెనలు పొందండి...
గుణదల లూర్దుమాత 102 వసంతాల మహోత్సవాలు-2026
ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో
102 YEARS 1924-2026
దేవుని కృపావరప్రసాదాలకు పవిత్రవేదిక గుణదలమాత పుణ్యక్షేత్రం.
మహాసాధ్వీమణి, కన్య మరియ మానవ రక్షణకై మహోన్నత కుమారుని కని, పెంచి మనకందించిన మాతృమూర్తి,
ఈ సమస్త మానవాళికి చల్లని దీవెనలు, ఆయురారోగ్య మహాభాగ్యములు ప్రసాదిస్తున్న గుణదలమాత నీకే వందనం !!!
విజయవాడ కతోలిక పీఠం, ఉమ్మడి కృష్ణాజిల్లా.
గుణదలమాత పుణ్యక్షేత్రం ఉత్సవ కమిటీ



పల్నాడు జిల్లా వార్త





# తెలుగు నాటక రంగాన్ని విదేశాలకు విస్తరింపజేస్తాం

**అంతర్జాతీయ నాటకోత్సవాలతో గుంటూరుకు ప్రపంచ ఖ్యాతి - అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ- ఉత్సాహంగా సాగుతున్న 25వ భారత్ రంగ్ మహోత్సవ్**

చిలకలూరిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం అంతర్జాతీయ నాటక సౌరభాలతో పులకించిపోతోంది. 25వ అంతర్జాతీయ భారత్ రంగ్ నాటకోత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఏపీ తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీనియర్ కళాకారులు కారుమూరి సీతారామయ్య, విద్యారంగం ప్రముఖులు పెరుమాళ్ల హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు. కళాకారులను ప్రోత్సహిస్తేనే సమాజ వికాసంఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. వైద్యానికి నిధులు తగ్గించినా పర్వాలేదు కానీ, మానసిక వికాసాన్ని ఇచ్చే వినోదానికి, కళలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరిన వ్యక్తిని తానే అన్నారు.

## నిశ్శబ్ద ధ్యాన స్థితిలోకి తీసుకెళ్లిన నాటక ప్రదర్శన

చిలకలూరిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: భారత్ రంగ్ మహోత్సవ్‌లో భాగంగా, అంతర్జాతీయ నాటకోత్సవం రెండో రోజైన శనివారం, పోలాండ్‌కు చెందిన ఉమాదేవి వాండా డోన్స్కి అనే ప్రయోగాత్మక నాటకం ప్రదర్శించబడింది. ఉమాదేవి వాండా డోన్స్కిను ఒక ఆధునిక అబ్సర్డ్ (విచిత్ర) నాటకం. ఇది కేవలం పోలిష్ నాటక కళా చరిత్రను మాత్రమే కాకుండా, ఆధునిక మనిషి ఎదుర్కొంటున్న విరుద్ధతలు, అయోమయాలు మరియు అస్తిత్వ



సంబంధ ప్రశ్నలను సున్నితంగా ప్రతిబింబిస్తుంది.ఉమాదేవి పాత్ర సమాజాన్ని నిశ్శబ్దంగా పరిశీలించే వీక్షకురాలిగా ఉండగా, వాండా డోన్స్కి పాత్ర ఆధునిక మానవ మనస్తత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. ఈ నాటకంలోని ప్రత్యేకత ఏమిటంటే, సంభాషణలకంటే హావభావాలు, శరీర భాష, మాట్లాడే కళ (వెంట్రిలోక్విజం) మరియు తెరపై చూపించే దృశ్యాల ద్వారా భావాలను వ్యక్తపరచడం. అర్థరహితమైన పారిపోవడం, ఒంటరితనం, సంబంధాల విచ్ఛిన్నం వంటి అంశాలను అబ్సర్డ్ శైలిలో ప్రస్తావిస్తూ, ప్రేక్షకులను ఆలోచనలోకి నడిపిస్తుంది. జీవితం, వ్యక్తిత్వం, అస్తిత్వం వంటి తాత్విక అంశాలు నాటకం అంతటా ప్రతిధ్వనిస్తాయి.వేదిక అలంకరణ, కాంతి విన్యాసం మరియు సంగీతం పోలిష్ రంగస్థల సంప్రదాయంలోని ఆధునిక ప్రయోగాత్మక ధోరణిని స్పష్టంగా చూపిస్తాయి. అంతర్జాతీయ నాటకోత్సవంలో ప్రదర్శించబడిన ఈ నాటకం ప్రేక్షకులను నిశ్శబ్దమైన ధ్యాన స్థితిలోకి తీసుకువెళ్లింది.

తెలుగు నాటక రంగానికి సురేష్‌బాబు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం గర్వకారణమన్నారు. మనదేశంలో విదేశీయులు నాటకలను ప్రదర్శన రావడంతో పాటు అదే విధంగా తెలుగు నాటకం కూడా విదేశాలలో ప్రదర్శించేస్థాయి రావాలని ఆకాంక్షించారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ద్వారా రాష్ట్రానికి ఓ చాప్టర్ తీసుకురావాలన్న సురేష్‌బాబు సంకల్పాన్ని అందరూ అభినందించ విషయం అన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి దృష్టికి నాటకరంగ సమస్యలను తీసుకెళ్లి, అకాడమీ బలోపేతానికి రూ.3 కోట్ల నిధుల అనుమతి సాధించామని తెలిపారు.
విద్యార్థులు చదువుతో పాటు కళలపై మక్కువ పెంచుకుంటే ఒత్తిడి లేని మేధస్సు వికసిస్తుందని ఆయన హితవు పలికారు. అగ్రదేశాల్లో ఈ విధానం ఎప్పటి నుంచో ఉందని దానిని తాను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. అదేస్థాయిలో మనం కూడా బాల్య దశనుంచే విద్యార్థులకు కళావిద్యను కూడా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే అంతర్జాతీయస్థాయి నాటకాలను కళాకారులు, రచయితలు, కళాసంఘాలు, ప్రేక్షకులు ప్రోత్సహించాలని కోరారు. అంతటి గొప్ప దేశం నుండి కళాకారులు గుంటూరుకు రావడం విశేషమని ప్రేక్షకులు ప్రశంసించారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. వారం రోజులుగా గుంటూరు జిల్లా మన సంప్రదాయాలను, కళలను కాపాడుతున్న వేదిక అధ్యక్షులు సురేష్‌బాబుకు కృషి అభినందనీయమని ఆయన తెలిపారు. అయన ఎక్కడుంటూ అక్కడే కళ ఉంటుందని, పండుగ వాతావరమే కానవస్తుందని చెప్పారు. సురేష్ బాబు కృషికి ప్రశంసలు దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా గుంటూరులో ఇంతటి భారీ స్థాయిలో అంతర్జాతీయ నాటకోత్సవాలను నిర్వహిస్తున్న సురేష్‌బాబును అతిథులు ప్రశంసలతో ముంచెత్తారు. నాటకం కోసం బతుకుతూ, దాని విస్తరణ కోసం పరితపించే సురేష్ బాబుకు కళాకారులందరూ అండగా ఉండాలని సీతారామయ్య మరియు పెరుమాళ్ల పిలుపునిచ్చారు.

## ఇంజనీరింగ్ విద్యతో పాటు కోలాటం వేదికపై మెరిసిన యువత ప్రతిభ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: గుంటూరు లో అంతర్జాతీయ నాటకం ప్రారంభం ముందు గా.. మలినేని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల అడుగుల సవ్వడి... ఇంజనీరింగ్ వంటి



సాంకేతిక విద్య చదువుతున్నప్పటికీ, సంప్రదాయ కళల పట్ల ఉన్న అనుబంధాన్ని విడువని యువతరం మరోసారి తన ప్రత్యేకతను చాటింది. తరగతి గదుల్లో సూత్రాలు నేర్చుకుంటూనే, వేదికపై




కోలాటం నృత్యంతో లయబద్ధమైన అడుగులు వేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సమన్వయ కదలికలు, శాస్త్రీయ క్రమశిక్షణతో సాగిన కోలాటం ప్రదర్శన యువతలోని సృజనాత్మకతకు అద్దం పట్టింది.

# కొండవీడు చరిత్రను అందరూ తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది

**: మంత్రి కందుల దుర్గేష్**

**.- పర్యాటకాన్ని అశ్రద్ధ చేసిన గత ప్రభుత్వం**

యడ్లపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : రెండురోజులపాటు ఆహ్లాదకర వాతావరణం లో జరిగిన ఉత్సవాలలో భాగంగా రెండవరోజు ఉత్సవాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తన సహచర నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు తో కలిసి ప్రారంభించారు.




తొలుత మొట్టమొదటిసారి కొండవీడు కోట కు విచ్చేసిన కందుల దుర్గేష్ కు స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఆర్డీవో మధులత లుపుషగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం కేరళ సాంప్రదాయ నృత్యాలతో కొండవీడు కోటకు తోడ్కొని వెళ్ళారు. అనంతరం కొండపై గొలుసుకట్టు చెరువులలో ఏర్పాటు చేసిన బోటింగ్ వద్దకు వెళ్ళి స్వయంగా బోటు షికారు చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొండవీడు చరిత్ర అందరూ తెలుసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనాటి పాలకులు ఎంతో ముందు చూపు తో ఏర్పాటు చేసిన గొలుసుకట్టు చెరువులు అద్భుతమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం టూరిజంను పూర్తిగా అశ్రద్ధ చేసిందని విమర్శించారు. ఇప్పుడున్న మన ప్రభుత్వం ఎంతో ముందు చూపు తో దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు పర్యాటకానికి కేటాయింపులు జరిగాయని తెలిపారు. కొండవీడు కోటకు రూ.110 కోట్ల వ్యయంతో అభివృద్ధికి నాంది పలుకుతామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం బోటు షికారులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్లు కృత్తికా శుక్ల ,హిమాన్ష శుక్ల పాల్గొన్నారు.



కొండవీటి కోట ఉత్సవాలకు కనివిని ఎరుగని ఏర్పాట్లు చేసిన స్థానిక శాసనసభ్యులు పుల్లారావు మరియు జిల్లా యంత్రాంగం కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఇక పై ప్రతి సంవత్సరం కొండవీడు ఉత్సవాలు నిర్వహిస్తామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.అనంతరం నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రత్తిపాటి నేతృత్వంలో కొండవీడు ఉత్సవాలు విజయవంతం అయ్యాయని,అలాగే రాబోయే మహాశివరాత్రి నాడు జరగనున్న కోటప్ప కొండ పై జరగనున్న తిరునాళ్ళ కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్సవాలకు విచ్చేసిన మంత్రి దుర్గేష్ కు,సహచర శాసనసభ్యులు అరవింద్ బాబు కు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా జ్ఞాపిక లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన కొండవీడు కోట 2026-ఫెస్ట్

**..భారీగా తరలి వచ్చిన విద్యార్థులు, పర్యాటకులు**

యడ్లపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : చారిత్రక ప్రాంతమైన కొండవీడు కోటలో 2026ఫెస్ట్ కార్యక్రమాల నిర్వహణ రెండు రోజులతో ఘనంగా ముగిసాయి. రెండవ రోజు కార్యక్రమాలలో భాగంగా తొల హెలీ రైడ్‌ను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ప్రారంభించారు. ఆంధ్రుల పౌరుషానికి నిలువుటద్దంలా నిలిచిన కొండవీడు కోట గోడలు నేడు మళ్ళీ ఆనాటి రాజసంతో పులకించిపోయాయి. రెడ్డి రాజుల పాలనలో హిందూ సామ్రాజ్య రక్షణ కవచంలా నిలిచిన ఈ గిరిదుర్గం, శతాబ్దాల యుద్ధ గాయాలను మాన్పుకుని రెడ్డిరాజుల కొండవీటి కోట... కొండవీడు ఫెస్ట్ వేదికగా ఇప్పుడు తన వైభవాన్ని చాటిచెప్పింది. కాలం ఎన్ని దాడులు చేసినా, శత్రువుల కత్తులు ఎన్నిసార్లు కదం తొక్కినా.. ఇక్కడి సంస్కృతి, తెలుగు వారి అస్తిత్వం మాత్రం ఏమాత్రం చెక్కుచెదరకుండా నిలబడటం మన చరిత్ర గొప్పతనం.



# విద్యార్థుల ప్రతిభతో కళా జాతర కళకళ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు.. దర్శకత్వం వహించిన వారిని ఆయా విద్యా సంస్థల యాజమాన్యం కృషి ప్రశంసనీయం... బుడి బుడి నడకలతో, ముద్దు మాటలతో హృదయాలు దోచుకున్న చిన్నారులు కొంతమంది... అంతర్జాతీయ నాటక ఉత్సవం అంటే వేదికపై ప్రదర్శనలే కాదు.. నాటకోత్సవానికి ప్రాణం పోసిన ముందస్తు కళా కార్యక్రమాలు వేదికపై నాటకం మొదలయ్యేలోపే కళ అంటే ఏమిటో, అది హృదయాలను ఎలా కలుపుతుందో ఈ





కళా జాతర చాటిచెప్పింది. దాదాపు నాలుగు గంటల ముందే వేదిక చుట్టూ కళా జాతర మొదలైంది.... వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు బృందా లు తమ ప్రతిభను ఏకపాత్రాభినయాలు, నృత్య ప్రదర్శనల రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు. భావ వ్యక్తీకరణలో పరిపక్వత, కళ్లలో కలలు, అడుగుల్లో ల యవిద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది చిన్నారుల కళా సందడి. బుడిబుడి నడకలతో వేదికపైకి వచ్చి, ముద్దు ముద్దు డైలాగ్‌లతో నవ్వులు పూయించారు. వారి సహజ నటన, అమాయక హావభావాలు చూసి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. అంతర్జాతీయ వేదికపై దేశీయ కళల





సందడి ప్రదర్శన ల అనంతరం వేదిక అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు విద్యార్థుల ను అభినందించారు..



## ముచ్చటగా మూడో రోజు డప్పు కళాకారుల హేల..

అంతర్జాతీయ నాటకం ఉత్సవం కి ముందు సాంస్కృతిక కార్యక్రమాల లో..శ్రీ వెంకటేశ్వర విజ్ఞానమందిరం, గుంటూరులో ఈరోజు ఆదివారం నవదుర్గా నాట్యధర్మిక, చిలకలూరిపేట వారి శాస్త్రీయ నృత్యాలు, నరసరావుపేట టీచర్ల బృందం వారి కోలాటం, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, యడ్లపాడు వారి కొండ వీడు చరిత్ర మీద నృత్యాలు, అమరేశ్వర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, అమరావతి., దుర్గా ప్రసాద్ అకాడమీ, గుంటూరు శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రేక్షకుల ను అలరించాయి...

## ఘనంగా అరబిక్ డిగ్రీ పట్టాల ప్రదానోత్సవం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: స్థానిక మద్దినగర్, చీరాల రోడ్‌లోని మదరసా జీనతుల్ ఖురాన్ అరబిక్ కళాశాల జీనతుల్ ఉర్దూ-ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో ఉర్దూ నందు డిగ్రీ పూర్తి చేసిన 12మంది విద్యార్థులకు ఉర్దూ అరబిక్ డిగ్రీ పట్టాల ప్రదానోత్సవం మరియు





బహుమతులను మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పేద ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు, పేద ముస్లిం కుటుంబాలకు మదరసా జీనతుల్ కమిటీ వారి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను పుల్లారావు గారు కొనియాడారు, ఈ కార్యక్రమములో షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, మదరసా కరస్పాండెంట్ మోలానా ఖలీద్ ఖాన్ నద్వీ, సెక్రటరీ షేక్ అబ్దుల్ రెహమాన్ (కాటన్), ప్రిన్సిపాల్ ముఫ్తీ అనాస్ ఖాన్ నద్వి, షేక్ బాజీ, షేక్ భారీ, సిద్ధిక్, అన్వర్ మరియు నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...









## కొండవీడు కోట 2026-ఫెస్ట్ చిత్రమాలిక







## పాడి పశువులు మన సంప్రదాయంలో భాగం: ఎమ్మెల్యే
### దుర్గి తిరునాళ్ల సందర్భంగా ఎడ్ల బలప్రదర్శన ప్రారంభం




మాచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: పాడి పశువులు మన సంప్రదాయంలో భాగమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దుర్గిలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 72వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన ఒంగోలు జాతి ఎండ్ల పందేలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పోటీలో పాల్గొన్న ఎడ్ల యజమానులను పరిచయం చేసుకుని అభినందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు సంపద వృద్ధి చెందినప్పుడే పంటలు బాగుంటాయన్నారు. తిరుణాల సందర్భంగా ప్రతి యేటా ఎడ్ల పందేలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకుంటేనే భావితరాలు బాగుంటాయన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మానవత్వాన్ని చాటుకున్న పట్టణ సీఐ



మాచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: బాధ్యతాయుతమైన విధి నిర్వహణతోపాటు మానవత్వాన్ని చాటుకున్నారు పట్టణ సీఐ తురక వెంకటరమణ. తప్పిపోయిన ఏడేళ్ల చిన్నారిని గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించి అందరి ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళితే... గురజాలకు చెందిన పరస ప్రకాశ్ కుమార్తె కావ్య (7) తల్లిదండ్రుల నుంచి తప్పిపోయింది. చిన్నారి ఆచూకీ తెలియక తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్న సమయంలో సీఐ వెంకటరమణ తక్షణమే స్పందించి పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. చిన్నారి ఆచూకీ లభించడంతో పోలీసు స్టేషన్‌లో తల్లిదండ్రులకు అప్పగించారు. బిడ్డను చూసిన ఆ తల్లిదండ్రులు ఆనందభాష్పాలతో సీఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రద్దీ ప్రదేశాల్లో, ప్రయాణాల్లో చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు నిరంతరం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ద్విచక్రవాహనాల దొంగను పట్టుకున్న పోలీసులు



మాచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: గత కొద్దిరోజులుగా పట్టణంలో ద్విచక్రవాహనాలు మాయమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేయడంతో ద్విచక్రవాహనాల దొంగను ఎట్టకేలకు పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 1న పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన ఓ వ్యక్తి తన ఇంటి ముందు ద్విచక్రవాహనాన్ని నిలిపి ఉంచాడు. రాత్రి సమయంలో తన వాహనం కనిపించకుండా పోయింది. ఎంత వెతికినా వాహనం కనిపించకపోవడంతో 7వ తేదీన పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురజాల ఎస్‌డీపీఓ ఆధ్వర్యంలో పట్టణ సీఐ వెంకటరమణ, ఎస్సైలు ఎం.వెంకటరావు, పి.రమేష్‌లు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. సాంకేతికను వినియోగించి శనివారం రాత్రి నిందితుడిని పట్టణంలోనే అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా మొత్తం 9 బైకులు అపహరించినట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితుడిని పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## 'వైసీపీ నాయకుల అసత్య ప్రచారం సిగ్గుచేటు'



కారంపూడి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీ నాయకులు సిగ్గు లేకుండా ఇంకా అసత్య ప్రచారం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నెయ్యిలో కల్తీ జరిగింది అని ఒప్పుకున్నా వైసీపీ నాయకులు అసత్యాలు మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. వైసీపీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కిలారి పవన్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కోదాటి ప్రభావకర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు మీరావలి, సైదులు, చంటి, అంజిరెడ్డి, వెంకటేష్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులంతా ఐక్యమత్యంగా ఉండాలి
### - ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు

గురజాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ఆర్యవైశ్యులంతా ఐక్యమత్యంగా ఉండాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘ మండల నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారానికి ఆయన




ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆర్యవైశ్యులంతా సంఘటితం కావాలని, కలిసికట్టుగా ఉంటేనే రాజకీయరంగాన ఎక్కువగా పదవుల్లో ఉండవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ఎటువంటి సహకారం అందించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యుల కుల దైవమైన వాసవి మాత పేరు మీద పెనుగొండ వాసవి జిల్లాగా పేరు మార్చారని, వాసవీమాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబశివరావు, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు,నాగార్జున సాగర్ కుడికాలువ ప్రాజెక్ట్ చైర్మన్ పులుకూరి కాంతారావు ఆహ్వానించారు .

**మండల ఆర్యవైశ్య అధ్యక్షునిగా చింతా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం**


ఆర్యవైశ్య సంఘం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. మండల అధ్యక్షునిగా చింతా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఉపాధ్యక్షునిగా చీదెళ్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మారం రామలింగేశ్వరరావు, కోశాధికారిగా ఊటుకూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షునిగా కాకుమాను సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి కామిశెట్టి ఆదినారాయణ, కోశాధికారిగా యేమూరి శ్రీనివాసరావు, మండల యువజన అధ్యక్షునిగా గుండా రవితేజ, ప్రధాన కార్యదర్శిగా యేమూరి మణిదీప్, కోశాధికారిగా దివ్వెల మణికంఠ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాకెళ్ల సాత్విక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, గురజాల మండల మాజీ అధ్యక్షుడు బొగ్గవరపు ఆత్మేశ్వరరావు, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన చైర్మన్ మూర్తి శ్రీనివాసరావు, కోశాధికారి పుల్లారావు, టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఆకుల పిచ్చియ్య గుప్తా, వాణిజ్య విభాగం నేతలు చిన్ని శ్రీనివాసరావు, ప్రభాకరరావు, భవిరిశెట్టి ఫణి, వంతంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సీ కమిషన్‌ను నియమించి వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలి



సత్తెనపల్లి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు యుటిఎఫ్ నేతలు వినతి పత్రం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తక్కెళ్ళపాటి శేషగిరి రావు, యుటిఎఫ్ సత్తెనపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలెపోగు రమేష్ బాబు, నంబూరి విష్ణు, మాజీ జిల్లా కార్యదర్శి దాసరి తోమాసయ్య, మాజీ మండల అధ్యక్షులు కస్తూరి ఆనందరావు, సీనియర్ నాయకులు బొర్రా వెంకటరావు, షేక్ అన్వరల్లా, అనుముల శ్రీనివాస రెడ్డి, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నా ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఇంటింటికీ కార్యక్రమం



సత్తెనపల్లి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ఎమ్మెల్యే కన్నా ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 4వ వార్డు టిడిపి అధ్యక్షుడు డి. జానకిరామయ్య, ప్రధాన కార్యదర్శి జాని, ఓసి సెల్ వార్డు అధ్యక్షుడు వి. పాండురంగారావు, కార్యదర్శి వి.నాగేశ్వరరావు, కోశాధికారి జిల్లా మురళి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు షేక్ ఆలీ, తెలుగు యువత కార్యదర్శి వనమా రామారావు సభ్యులు షేక్ బుల్లో , ఉపాధ్యక్షుడు పొట్టి సుబ్రహ్మణ్యం, కిరాణా ప్రసాదం తదితరులు పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిటీ వివిధ సమస్యల పరిష్కారానికి తీర్మానం చేశారు.

## ఆకట్టుకున్న సంగీత విభావరి



సత్తెనపల్లి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: మంజీరా మెలోడీస్ అధినేత రంజిత్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్లో ఆదివారం రాత్రి శ్రవణానందకరంగా సాగిన సంగీత విభావరి. అలనాటి మధుర గీతాలు సత్తెనపల్లి పట్టణ ప్రజలను అలరించాయి. ప్రముఖ న్యాయవాది మర్రి వెంకటసుబ్బారెడ్డి, అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పోతుగంటి రామకోటేశ్వరరావు గాయని గాయకులకు పారితోషకం అందజేశారు

# పల్నాడు జిల్లా వార్త



## నేడు కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'
### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ::జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు కలెక్టరేట్ లో ఖ్రప్రజా సమస్యల పరిష్కార వేదికఖ నిర్వహించనున్నట్లు కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు వేదికలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారన్నా రు. అర్జీదారులకు సూచనలుప్రజలు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి.



గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు.మున్సిపల్ మరియు మండల స్థాయిలో జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చు. అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించ వచ్చునని కలెక్టర్ కృత్తిక శుక్లా సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్టేటస్ తెలుసుకునే నిమిత్తం ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అలాగే, meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు.

## పరిపాలన అధ్వానంగా మారింది : వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : : నరసరావుపేట పట్టణంలో పరిపాలన గాలిలో దీపంలా తయారైందని, పరిపాలన అధ్వానమైందని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని



1వ వార్డులో ఆదివారం పర్యటించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ స్థానిక పిట్టల బజార్, రాముల వారి వీధి ప్రాంతాల్లో గత 15 రోజులుగా మంచినీటి సరఫరా లేదని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్, డిఈ, ఎంఈ అధికారులకు ఫోన్ చేసినా సరైన స్పందన లేదన్నా రు. మంచినీటి పైప్‌లైన్ రిపేర్లు చేయడానికి బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలిపారు. వార్డులో ఎక్కడ వీధి దీపాలు వెలగడం లేదని, ప్రజలే స్వయంగా డబ్బులు వేసుకుని వైర్లు, లైట్లు వేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో డ్రైనేజీ కాలువలను కేవలం రెండు సార్లు మాత్రమే శుభ్రం చేశారని, ఆ చెత్తను కూడా ఆరు నెలలుగా తొలగించలేదని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించనప్పుడు ప్రజలు మున్సిపల్ పన్నులు ఎందుకు కట్టాలని ప్రశ్నించారు.వార్డులో సచివాలయ సిబ్బంది, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు గానీ ఎవరూ పర్యవేక్షించడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే వద్దకు సమస్యల గురించి తెలిపితే, మీ కాలువలు మీరే శుభ్రం చేసుకోండి, మీ లైట్లు మీరే వేసుకోండని సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. ఇంత బాధ్యతారహితమైన ప్రజాప్రతినిధిని ఎక్కడా చూడలేదన్నారు. ఒకవేళ ఎమ్మెల్యే చెప్పినా కూడా అధికారులు కూడా వినే పరిస్థితి లేదని అన్నారు. నరసరావుపేటకు ఇంతవరకు రెగ్యులర్ మున్సిపల్ కమిషనర్ గాని, డీఎస్పీ గాని లేరన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధి, అధికారులు వాళ్ళ సంపాదన మీద దృష్టి పెట్టారేతప్ప, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇక నుంచి గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం ద్వారా వాలంటరీగా ఎక్కడైనా వేస్ట్ ఉంటే దాన్ని కూడా క్లియర్ చేసే కార్యక్రమం చేపడతాం అని డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలు ఎంచుకున్న లక్ష్యాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
### నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
### -కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ::పిల్లలు తమ లక్ష్యాలను ఎంచుకుని తొలి అడుగు వేసేక్రమంలో తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని అదే వారి జీవితంలో కీలక మలుపుగా మారుతుందని నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. స్థానిక కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ 2వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ గా జిల్లాలోని ప్రజల సంక్షేమానికి తాను బాధ్యత వహిస్తానని తెలిపారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి విద్యే ప్రధాన కారణమని పేర్కొన్నారు. భారతీయ పర్వతారోహకురాలు మరియు ప్రపంచంలోనే అతి పిన్న వయసులో శిఖరారోహణ చేసిన మాలవత్ పూర్ణ, ప్రసిద్ధ పాలిగ్లాట్ పూల వెంకటబాల, తిరుమల గ్రూప్ చెందిన నల్లబోతు వెంకటరావు హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటనేని నాసరయ్య, ప్రిన్సిపాల్ జి. బర్నబాస్, క్యాంపస్ ఇన్చార్జ్ కోట బాపూజి, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్వమత సమగ్రతా నడకకు విశేష స్పందన: ఎంఏఎం విద్యాసంస్థల చైర్మన్ రామ శేషగిరిరావు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : స్థానిక ఎంఏఎం విద్యాసంస్థలు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మరియు పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన సర్వమత సమగ్రతా నడక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.




సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలను పెంపొందించడమే లక్ష్యంగా నరసరావుపేటలోని టౌన్ చర్చి నుంచి మండలంలోని ఇసప్పాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు 5 కే వాక్ నిర్వహించినట్లు ఎంఏఎం విద్యాసంస్థల చైర్మన్ ఎం. రామ శేషగిరిరావు తెలిపారు. మార్గమధ్యలో ఉన్న మసీదు, చర్చి మరియు అయ్యప్ప స్వామి దేవాలయాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తి మార్గాలు వేరైనా చేరే గమ్యం ఒక్కటే అని, మానవత్వమే అన్నిటికంటే మిన్న అని చెప్పారు. 5 కే రన్ లో పాల్గొన్న వారు అన్ని మతాలు అన్ని కులాలు ఒక్కటే అనే నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. ఈ శాంతి యాత్రలో ఎంఏఎం విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు, మానవతా సంస్థ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి ప్రాథమిక సభ్యత్వానికి 'సరిపూడి' రాజీనామా


పెదకూరపాడు,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: జలాల్‌పురం గ్రామానికి చెందిన సరిపూడి రామారావు ఆదివారం తన ప్రాథమిక టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపిలో



ఉన్నామని కొత్తగా వచ్చిన నాయకులకు ఇచ్చినంత గుర్తింపు తమకు లేదన్నారు. జలాలపురంలో పార్టీ గెలుపు కోసం తన భుజాలపై వేసుకొని అహర్నిశలు కృషి చేస్తే తనకు అన్యాయమే జరిగిందన్నారు. గత నాలుగు నెలల క్రితం తనపై దాడి జరిగి, హత్యాయత్నం చేసినప్పటికీ పార్టీ అధినాయకుడు గానీ,మండల నాయకులు గానీ, గ్రామ నాయకులు గానీ కనీసం పరామర్శించటం కూడా చేయలేదని రామారావు వాపోయారు. కేసు కూడా నమోదు చేయకపోవడంతో ప్రైవేట్ కేసు వేసామన్నారు. అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తన రక్తంలో కూడా టిడిపి పార్టీ ప్రవహిస్తుందని అలాంటి తనకే ఎదురు దెబ్బ తగిలిందని అందుకే ప్రాథమికంగా సభ్యత్వానికి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య కు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు కాలంలో తన రాజకీయ ప్రయాణం అంశంపై నిర్ణయాన్ని మరల తెలియజేస్తానని రామారావు తెలిపారు.

## 'మట్టి పాత్రలో మన చద్దన్నం' : వివిధ పోషక విలువలతో లభిస్తున్న ఆహారం

సత్తెనపల్లి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ప్రకృతి సిద్ధమైన, సాంప్రదాయమైన, వివిధ రకాల పోషకాల ఆహారం అందించాలనే లక్ష్యంతో మట్టి పాత్రలో ""మన చద్దన్నం' జరిపారు. సత్తెనపల్లి గాంధీ బొమ్మల సెంటర్ వినాయక గుడి పక్కన ఇటీవల ఏర్పాటు చేశారు. రాగి, జొన్న, మిల్లెట్ వంటి పోషక విలువలతో కూడిన ఆహారం లభిస్తోందన్నారు. .ఆదివారం ఉదయం లోక్ జనశక్తి పార్టీ



(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్.. మన చద్దన్నం కేంద్రాన్ని సందర్శించారు.

## త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న సినీనటుడు రాజేంద్రప్రసాద్



నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ::ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత రాజేంద్రప్రసాద్ ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్‌స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ముందుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాజేంద్రప్రసాద్ ను ఆలయ ప్రాంగణంలో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేసి, సత్కరించారు ఆలయ దర్శనం అనంతరం రాజేంద్రప్రసాద్ కోటప్పకొండ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రశంసించారు.

## యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

రొంపిచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం యూటీఎఫ్ పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మోహనరావు మాట్లాడుతూ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పిఆర్సి కమిషనర్ ను నియమించి వెంటనే 29 మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర సంఘం తలపెట్టిన ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమిటీ చైర్మన్ ఎం. హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ప్రేమ్ కుమార్, జెవిడి నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాసిం పీరా, సాహాధ్యక్షురాలు ఏ. భాగ్యశ్రీ దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. ఆయేషా సుల్తానా, రాష్ట్ర కౌన్సిలర్ టి. శేషగిరిరావు, జిల్లా కార్యదర్శిలు, భూవిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ రెండోసారి అధ్యక్షునిగా నాగమల్లేశ్వరరావు

నరసరావుపేట టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ::ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఎపిఆర్ఎస్ ఎ) పల్నాడు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా పిడుగురాళ్ల తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కె. నాగమల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికై, వరుసగా రెండోసారి బాధ్య తలు స్వీకరించారు. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం, జిల్లాలో రెవె న్యూ వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా జరిగిన ఈ ఎన్నికల్లో



సభ్యులందరూ నాగమల్లేశ్వరరావు నాయకత్వంపై పూర్తి విశ్వాసం ప్రకటించారు. గతంలో అందించిన సేవలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను గుర్తించి, మరోసారి పగ్గాలు అప్పగించారు. రెండోసారి బాధ్యతలు చేపట్టిన నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడిని తగ్గించడం మరియు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన లక్ష్యం అన్నారు. . వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన నాగమల్లేశ్వరరావును జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. పిడుగురాళ్ల ప్రాంత ప్రజలు, తహశీల్దార్ జిల్లా స్థాయి గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కోటప్పకొండలోని త్రికోటేశ్వర అలయ అధికారులపై చర్యలు తీసుకోండి : జనసేన నాయకులు

నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :: కోటప్పకొండ పై వేంచేసి ఉన్న త్రికోటేశ్వరుని ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి అద్రూఫ్ మాట్లాడుతూ..డిసెంబర్ 29 న




కోటప్పకొండలో విధినిర్వహణల ఉన్న దాసరి నాసరయ్య కనుమూశారన్నారు.కొండపై జరుగు తున్న అవకతవకలపై కలెక్టర్ కి,దేవాదాయశాఖ కి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలోని జనవాణిలో పిర్యాదు చేసినట్లు అద్రూఫ్ తెలిపారు. అక్కడి అధికారుల వేధింపుల వలనే నాసరయ్య చనిపోయాడని,కొండపై ప్రసాదాలలో, శానిటేషన్ లో ఉన్నలోపాలను పిర్యాదు చేసిన నేపథ్యంలో , దేవాదాయ శాఖ ఆఫీస్ నుండి మా ఫిర్యాదుపై విచారణ జరిపామని, పిర్యాదు ని క్లోజ్ చేసినట్లు తెలపటం శోచనీయమన్నారు . నిన్నటి రోజు ఉదయం 10 గంటలకు డిప్యూటీ కమిషనర్ కోటప్పకొండకు విచారణకు వస్తున్నట్లు కోటప్పకొండ అధికారి మాకు సమాచారమిచ్చారని తెలిపారు.కొండమీద ఉదయం 9 గంటలనుండి సాయంత్రం వరకు ఎదురుచూసిన ఎవరూ రాక పోవటంతో రేపు తిరిగి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. నాయకులుతెడ్ల వెంకటేశ్వర్లు , కృష్ణం శెట్టి ఏడుకొండలు , హనుమంతరావు , పసుపులేటి పార్థసారథి , జడ శ్రావణి , అంబటి రేణుక , మాధవి మొదలగువారు పాల్గొన్నారు.

## వైకాపా సర్పంచ్ పై హత్యాయత్నం



నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :: మండలంలోని పెద్ద తురకపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆరిఫ్ బాషా పై ఆదివారం మధ్యాహ్నం హత్యాయత్నం జరిగింది. నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు సర్పంచ్ భాషా వివరాలు తెలియజేశారు. చిలకలూరిపేట రోడ్ లోని ఓవర్ బ్రిడ్జి దిగువన ఉన్న పెట్రోల్ బంక్ వద్ద కారుతో తన ద్విచక్ర వాహనాన్ని ప్రత్యర్థులు ఢీకొట్టడం జరిగిందన్నారు. స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి కేకలు వేయడంతో కార్ తో సహా అక్కడి నుండి వారు పరారయ్యారని తెలిపారు. ఒక కేసు విషయంలో సాక్షి గా ఉన్న తనపై కక్ష పెంచుకొని ఈ దురాగతానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ సంఘటనలో అదృష్టవశాత్తు తాను ప్రాణాలతో బయటపడ్డానని పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, తనకు రక్షణ కల్పించడంతోపాటు సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సర్పంచ్ ఆరిఫ్ భాష కోరారు. వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆరిక్ భాషను పరామర్శించి ధైర్యం చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'ఆదర్శ కమ్యూనిస్టు నేతలు నంద్యాల కోటిరెడ్డి, చిన్నపరెడ్డి'

నరసరావుపేట,ఫిబ్రవరి8 ప్రభాతవార్త :: మార్క్సిజం లెనినిజం సిద్ధాంతాలను నమ్మి చివరిదాకా కట్టుబడి పని చేసిన ఆదర్శ కమ్యూనిస్టు నేతలు కామ్రేడ్ నంద్యాల కోటిరెడ్డి, కామ్రేడ్ గాదె చిన్నపరెడ్డి అని సిపిఎం నేతలు కొనియాడారు. నరసరావుపేట మండలం లోని పాలపాడు గ్రామంలో ఆదివారం






ఇటీవల మృతి చెందిన సిపిఎం నాయకులు కామ్రేడ్ నంద్యాల కోటిరెడ్డి, కామ్రేడ్ గాదె చిన్నపరెడ్డి ల సంస్మరణ సభ సీనియర్ నాయకులు బి.ఆంజనేయరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, కోటిరెడ్డి, చిన్నపరెడ్డి చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. చిన్నపరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించడం సహజమని అయితే మృతి చెందినా సమాజ అభ్యున్నతి కోసం పాటు పడిన వారు మృతి చెందిన ప్రజల్లో బ్రతికే ఉంటారని ఆ కోవకు చెందిన వ్యక్తులే కోటిరెడ్డి, చిన్నపరెడ్డి లు అని అన్నారు. నాడునరసరావుపేటలో కాంగ్రెస్ బలంగా ఉన్న రోజుల్లో ఎస్.డబ్ల్యూఎఫ్,ఎస్ఎఫ్ఐ సంఘాల ద్వారా 30 ఏళ్ల పాటు సిపిఎం రాజకీయ విధానానికి కట్టుబడి పని చేసిన వ్యక్తులని కొనియాడారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ మాట్లాడుతూ నరసరావుపేట ప్రాంతంలో కోటిరెడ్డి, చిన్నపరెడ్డి అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారని సిపిఎంకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రజా సంఘాలలో అంకితభావంతో పని చేశారని వారి ఆశయాలను కొనసాగించడమే వారికిచ్చే నిజమైన నివాళి అన్నారు. హై కోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ 1985 లో ప్రజా నాట్య మండలి కళాకారునిగా కామ్రేడ్ చిన్నపరెడ్డి తో కలిసి సారాకు వ్యతిరేకంగా సారా సర్కారు నాటిక 100 గ్రామాలలో ప్రదర్శించామన్నారు. సిఐటియు నాయకులు టివిజి రవి శంకర్, డాక్టర్ శివ బాబు, వామపక్ష నాయకులు బి. ఆంజనేయ రెడ్డి, మెట్టు కోటిరెడ్డి,ఎన్. కాళిదాసు, ఎస్.రామకృష్ణ రాజు, దరియావలి, పచ్చవ రామారావు తదితరులు మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఇరువురితో తాము నిర్మించిన పోరాటాలను,సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. కోటిరెడ్డి, చిన్నపరెడ్డి నాయకత్వంలో పని చేసిన అనుభవాలను సబీకులతో పంచుకున్నారు.

## ఉర్రూతలూగించిన సాంస్కృతిక ప్రదర్శనలు...



యడ్లపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: పర్యాటకులను ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు.... అతిధులను సైతం అబ్బురపరచిన కళాకారుల విన్యాసాలు.... చిమ్మ చీకటిలో వెలుగులు విరజిమ్మిన క్రాకర్స్ షో..... వెరసి ఇవన్నీ

కొండవీడు విద్యలలో భాగంగా రెండవరోజు ముగింపు వేడుకలలో కనిపించిన దృశ్యాలు... ముంగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు,రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మాత్యులు బీసీ జనార్ధనరెడ్డి, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి,నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాల లో భాగం గా ప్రముఖ సింగర్ గీతా మాధురి చే సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. అనంతరం వెలుగులు విరజిమ్ముతూ క్రాకర్స్ షో నిర్వహించారు.

## ముగిసిన శ్రీ వారాహి అమ్మవారి వారోత్సవాలు



**కొల్లివర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లివరలో కొలువుదీరిన శ్రీ పంచముఖి వారాహి అమ్మవారి వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి.గత 3 రోజులుగా ఆలయం ఎదుట వేద మంత్రోచ్చారణతో హోమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు.పరమయోగి హర్షిత్ మహారాజ్ శ్రీ వారాహి అమ్మవారికి గణపతి,నవగ్రహ పూజలు చేయడంతో పాటు మహా చండీ,రుద్ర,వారాహి హోమాలు నిర్వహించారు.శ్రీ పంచముఖి వారాహి అమ్మవారి విశిష్టత గురించి భక్తులకు తెలియజేశారు.అనంతరం దేవాలయాన్ని దర్శించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బాపట్ల జిల్లా వార్త



## నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా



కొల్లివర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:మండలంలోని చిలువూరు రహదారిలో ఆదివారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వుల ప్రకారం మైనర్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్,నెంబరు ప్లేట్ లేని వాహనాలపై కొల్లివర ఎస్ఐ ప్రసాద్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.నిబంధనలను అతిక్రమించిన 20 మంది వాహనదారుల నుంచి రూ.14,200 చలానాలు వసూలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు సరైన పత్రాలు కలిగిఉండాలన్నారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ప్రసాదరావు,పోలీసులు రామకృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రద్ధగా, ఇష్టంతో చదువుకుని చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మండల తెదెపా అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు కోరారు.



మండలంలోని కొత్తపాలెంలో ఉన్న బిసి బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు ఫేర్ వెల్ పార్టీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహిళాభ్యుదయానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. మారు మూలన ఉన్న కొత్తపాలెంలో బిసి బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు వల్ల బాలికలు చదువు కోవాటానికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగిణి చక్కా గోపాలకృష్ణ, మోకా సముద్రాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

### -సీఎం సమీక్షా సమావేశం నేపథ్యంలో నిర్ణయం
### -మండల కార్యాలయాల్లో యధావిధిగా నిర్వహణ



**బాపట్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సి న ఖిపి.జి.ఆర్.ఎస్ఖి (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు అమరావతి సచివాలయం నుంచి వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులతో కీలక సమీక్ష నిర్వహించనున్నారు. జీడీపీ వృద్ధి రేటు, ఆర్టీజీఎస్ .పీపీపీ ప్రాజెక్టుల పురోగతి, స్వర్ణాంధ్ర విజన్2047 మరియు రాష్ట్రంలోని శాంతిభద్రతలపై వర్చువల్ విధానంలో జరిగే ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో రద్దు చేసినప్పటికీ, జిల్లాలోని అన్ని మండల తహశీల్దార్ కార్యాల యాలలో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం యధావిధిగా కొనసాగు తుందన్నారు. కావున ప్రజలు ఎవరూ జిల్లా కేంద్రానికి రావద్దని, తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను సంబంధిత మండల కార్యాల యాల్లోనే అందజేయాలని ఆయన సూచించారు

## అరవపల్లిలో 13నుండి మహా శివరాత్రి ఉత్సవాలు



**రేపల్లె, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా రేపల్లె మండలంలోని అరవపల్లిలో కొలువుదీరిన శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 13వ తేదీ రాత్రి 10.30 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమంతో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 14వ తేదీ వేకువజాము 4 గంటలకు బిందె తీర్థం, రాత్రి 7 గంటలకు గొళ్ళ పేరంటాలు, ప్రభ ఉత్సవం, రాత్రి 10 గంటలకు శివనామ సంకీర్తన, అర్ధరాత్రి 12.05 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారికి అభిషేకములు జరుగుతాయన్నారు. భక్తులు మొక్కుబడులు తీర్చుకుంటారని తలనీలాలు సమర్పించుకుంటారని చెప్పారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమర్పిస్తారని దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. ఆదివారం రాత్రి 10.30 గంటలకు జగాజ్యోతి లింగోద్భవ సమయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 16వ తేదీ ఉదయం 5.30 గంటలకు శ్రీ స్వామి వారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు జరుగుతాయన్నారు. 21వ తేదీ ఉదయం 7.30 గంటలకు ధ్వజా అవరోహణ కార్యక్రమంతో మహాశివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆయన వివరించారు. దేవాలయ అభివృద్ధికి ఆసక్తిగల దాతలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.

## ప్రమాదకరంగా మున్సిపల్ హైస్కూల్ రహదారి

**రేపల్లె, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పాతబస్తీలోని అంకమ్మ చెట్టు సెంటరు నుంచి మున్సిపల్ హైస్కూల్‌కు వెళ్ళే రహదారి ప్రమాదకరంగా మారింది. రహదారుల మార్జిన్లు సవ్యంగా లేకపోవడం, పక్కనే గోతులు ఉండటం వంటి కారణాలతో వాహనచోదకులు,పాదచారులు ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. జాగ్రత్తగా అడుగు తీసి అడుగు వేసినా వాహనాలు నడిపినా తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకుంటున్నారు. వర్షాలు కురిసినప్పుడు మాత్రం ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా ప్రమాదాలకు గురికావాల్సిందే. రాత్రి సమయంలో అయితే రహదారిలో పొంచి ఉన్న ప్రమాదాలను పసిగట్టలేకపోతున్నారు. అంకమ్మ చెట్టు సెంటరు నుంచి మున్సిపల్ ఉన్నత పాఠశాలకు వెళ్ళే రహదారి పక్కనే ఒకప్పుడు వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన కళ్యాణ మండపం ఉండేది. దీనికి ఎదురుగా శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం ఉండేది. భక్తులకు ప్రయోజనకరంగా ఉండేది. అయితే మూడు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వ హయాంలో రహదారి పక్కనే ఉన్న కళ్యాణ మండపం, షిరిడీ సాయిబాబా మందిరాన్ని తొలగించారు. ఈ ప్రదేశంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలనే ఆలోచనతో వీటిని తొలగించారని సమాచారం. ఏదిఏమైనప్పటికీ పొడవుగా పెద్దపాటి గొయ్యి ఏర్పడింది. రహదారి పక్కనే ప్రమాదం పొంచి ఉంది. పెనుమూడి రహదారి మలుపులో నేతాజీ పాఠశాల ఉంది. ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులలో కొందరు మున్సిపల్ హైస్కూల్ రహదారిలో వెళ్తుంటారు. వాహనాలు తిరుగుతుంటాయి. రహదారిలో ప్రమాదపరిస్థితి కొనసాగుతున్నందున యుద్ధప్రాతిపదికన పెన్సింగ్ ఏర్పాటుకు మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పాతబస్తీ ప్రజలు కోరుతున్నారు. రేపల్లె-గుంటూరు ప్రధాన రహదారి మలుపు నుంచి ప్రారంభమయ్యే అంకమ్మచెట్టు సెంటరు-మున్సిపల్ హైస్కూల్ రహదారి పక్కనే ప్రమాదాలకు కారణమవుతున్న గోతులను అధికారులు పరిశీలించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోయిన ఫోన్లను తిరిగి బాధితులకు అందజేత

**బాపట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జిల్లాలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో బాపట్ల జిల్లా పోలీసులు విశేష ప్రతిభ చూపుతున్నారు. జనవరి





నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఐటి కోర్ బృందం, స్థానిక పోలీసుల సమన్వయంతో సుమారు రూ.50 లక్షల విలువ గల 237 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ స్వయంగా బాధితులకు అందజేశారు. తమ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసివిలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.7 కోట్ల 73 లక్షల 80 వేల విలువ గల 3,866 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. గత డిసెంబర్ నెలలోనే 373 ఫోన్లను రికవరీ చేసినట్లు వివరించారు. నేటి సమాజంలో మొబైల్ ఫోన్ ప్రతి వ్యక్తికి అత్యంత అవసరమైన, విలువైన వస్తువుగా మారిందన్నారు. ఫోన్‌లో వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం ఉండటంతో ఫోన్ పోయినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అందుకే పోయిన ఫోన్లను తిరిగి బాధితులకు అందించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా **www.ceir.gov.in** వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సి ఈ ఐ అర్ పోర్టల్ ను ఎంచుకుని ।ఓటీని। నంబర్, మొబైల్ కొనుగోలు రసీదు కాపీని అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఇలా చేయడం ద్వారా పోయిన ఫోన్‌ను ఎవరైనా ఉపయోగించేందుకు ప్రయత్నిస్తే సిగ్నల్ బ్లాక్ అవుతుందని, తద్వారా ట్రేసింగ్ సులభమవుతుందని వివరించారు. సెకండ్ హ్యాండ్ మొబైల్స్ పట్ల జాగ్రత్తక్కువ ధరకు వస్తున్నాయని బిల్లులు లేని సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు ప్రజలుజాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బిల్లులు లేని ఫోన్లు కొనుగోలు చేసి అనవసరమైన ఇబ్బందుల్లో పడవద్దన్నారు. ఎక్కడైనా మొబైల్ ఫోన్ దొరికినట్లైతే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని ప్రజలకు తెలిపారు. ఫోన్ల రికవరీలో కీలక పాత్ర పోషించిన ఐటి కోర్ బృందాన్ని, పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి.మోయిన్, రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, సోషల్ మీడియా ఇన్‌స్పెక్టర్ వి. సూర్యనారాయణ తదితర అధికారులు

## కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

**రేపల్లె, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమానికి విఘాతం కలిగించే నాలుగు లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీ నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో విధిగా కార్మికులు పాల్గొనాలని



అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ పిలుపునిచ్చారు. ఆదివారం రేపల్లె సిపిఎం కార్యాలయంలో సార్వత్రిక సమ్మె బుక్‌లెట్‌లను ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ఉద్యమాలతోనే సమస్య లను పరిష్కరించుకోగలమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి పాత విధానాలనే అమలు చేయాలని, కార్మికుల సంక్షేమాన్ని కొనసాగించాలని ఝాన్సీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయా సంఘాలకు చెందిన సిహెచ్. మణిలాల్, డి.ప్రభాకరరావు, ఎన్.రవి,యు. రామ కృష్ణ,వి.మల్లి,బి.నాగరాజు,పి.విజయ్ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు చెప్పారు. ఆదివారం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందిన బాధితుల వైద్య ఖర్చులను ప్రభుత్వమే చెల్లించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి దోహదపడుతున్నదని తెలిపారు. బాధితుల వివరాలను రిఫరెన్స్ లెటరు ద్వారా సిఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపగా పరిశీలన అనంతరం నిధులు మంజూరవుతున్నాయని ఆయన తెలియజేశారు. నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందుతున్నదని ఆనందబాబు స్పష్టం చేశారు. 19 మంది లబ్ధిదారులకు రూ.6.5 లక్షల మేర ప్రయోజనం చేకూరిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన భట్టిప్రోలుకు చెందిన పి.రత్నకుమారికి రూ.13,084, పి.ప్రసన్నారంకు రూ.20,901,కె.ప్రభాకర్‌కు రూ.2500, కె.శాంతకుమార్‌కు రూ.21,495,గొరిగపూడికి చెందిన బి.చినపాములుకురూ. 23,400, వి.కృష్ణకుమారికి రూ.24,084, పెదపులివర్రుకు చెందిన ఎం.అప్పారావుకు రూ.56,908, వి.వెంకటేశ్వరమ్మకు రూ.32,028, వెల్లటూరుకుచెందిన జి.లక్ష్మణ కుమార్‌కురూ.43,795,వి.శ్రీనివాసరావుకు రూ.63,287, ఎం.వీరరాఘవులుకు రూ.30,975,పెదలంకకు చెందిన



బి.నాగరాజుకు రూ.44,825,కె.భీమయ్యకు రూ.20 వేలు,ఐలవరంకు చెందిన ఇ.నాగలక్ష్మికి రూ.16,200,ఎం.మల్లేశ్వరికి రూ.60,708, ఇ.వెంకటేశ్వరరావుకు రూ.41,795,సూరేపల్లికి చెందిన హరిబాబుకు రూ.20,901,పి.నాగలక్ష్మికి రూ.25,655 విలువైన చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు వ్యవసాయ మార్కెట్‌యార్డుచైర్మన్ జి.జె.వి.పూర్ణకుమారి,భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్మన్ పి.రమేష్,నాయకులు వి.శేషుబాబు, ఎం.పి.శ్రీవాసరావు ,వి.జగన్నాథ రావు, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అసత్య ప్రచారం పై భాజపా స్పందించాలి

### మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి డిమాండ్

బాపట్ల, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త: శ్రీవారి లడ్డు ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు చేస్తున్న అసత్య ప్రచారాలను బీజేపీ ప్రభుత్వం



తీవ్రంగా పరిగణించాలని బాపట్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉపసభాపతి కోన రఘుపతి డిమాండ్ చేశారు. ఆదివారం బాపట్లలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**లడ్డులో కొవ్వు కలిపితే అది మీరే చేసి ఉండాలన్నారు**

లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందంటూ కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కూటమి నేతలు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. "ప్రస్తుతం అధికారంలో ఉంది మీరే.. ఒకవేళ లడ్డులో పంది, చేప, గొడ్డు మాంసం కొవ్వులు కలిసి ఉంటే, అవి మీరే కలిపి ఉండాలి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. భక్తులు ఎంతో భక్తితో కళ్లకు అద్దుకునే ప్రసాదంలో బాత్రూంలు కడిగే యాసిడ్లు వాడారని మాట్లాడటం చంద్రబాబు క్రూరత్వానికి నిదర్శనమన్నారు. ఇందుకు ఆ దేవుడే తగిన బుద్ధి చెబుతాడని హెచ్చరించారు. హిందువులుగా పుట్టిన వారు విడాకులు తీసుకోరని పక్కనే ఉన్న పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. మరోవైపు జగన్ మోహన్ రెడ్డి లడ్డులో కొవ్వు కలుపుతారని తాను అనలేదని చెబుతూనే, బుద్ధి ఉన్నవారు ఎవరూ అలా అనరని తనను తానే విమర్శించుకుంటున్నారు" అని రఘుపతి ఎద్దేవా చేశారు.

**సూపర్ సిక్స్ ఎగ్గొట్టేందుకే ఈ కుట్రలు:** జగనన్న పాలనలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని, కానీ నేడు చంద్రబాబు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను అమలు చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే (డైవర్షన్ పాలిటిక్స్) శ్రీవారి లడ్డును అడ్డుపెట్టుకుని రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. లడ్డు వివాదంపై ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. మొన్న రమేష్, నిన్న అంబటి రాంబాబు.. ఇలా వరుసగా కేసులు పెడుతూ జైలు పాలు చేస్తున్నారు. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాల్సిందే, కానీ తప్పు చేయక పోయినా అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇబ్బందులకు గురిచేయడం ప్రజలు గమనిస్తున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య. చేజర్ల నారాయణరెడ్డి. మాల్యాద్రి. ఇమ్మడిశెట్టిశ్రీనివాసరావు. పిన్ని బోయిన ప్రసాదు. నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## సాంకేతికతతోనే నేరాలకు చెక్ పెట్టాలి

### జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు,నేర ప్రవృత్తి గల** రౌడీషీటర్లపై కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే వారిపై పీడీ చట్టాన్ని ప్రయోగించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం బాపట్ల జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఖినెలవారీ నేర సమీక్ష సమావేశంఖిలో ఆయన పాల్గొని, జిల్లాలోని నేరాల సరళి, దర్యాప్తు తీరుపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేస్తూ చేసిన కీలక సూచనలు ఇచ్చారు.





**సాంకేతికతే ఆయుధం.. స్మార్ట్ పోలీసింగ్ తప్పనిసరి!**

నేటి ఆధునిక కాలంలో నేరాల ఛేదనకు సాంకేతిక పరిజ్ఞానం వెన్నెముక వంటిదన్నారు. ప్రతి అధికారి స్మార్ట్ పోలీసింగ్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. శక్తి బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తూ మహిళలకు, విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, మత్తు పదార్థాల మూలాలను వెలికితీయాలి. పాడుబడిన భవనాలు, సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా నిఘా ఉంచాలి. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను డీఎస్పీ స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరిగిన నెల రోజుల్లోపే అక్కడ రక్షణ చర్యలు చేపట్టాలి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులపై రాజీ లేని చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో హైవేలపై "ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పోలీస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కోర్టులలో కేసులు వీగిపోతే, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బాపట్ల, రేపల్లె, చీరాల డీఎస్పీలు పి.జగదీష్ నాయక్, ఏ. శ్రీనివాసరావు, ఎం.డి.మోయిన్‌లతో పాటు జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## న్యాయవాద ఎన్నికల్లో బిసి అభ్యర్థులని గెలిపించండి: కేశన

**తెనాలి టౌన్ ఫిబ్రవరి8(ప్రభాతవార్త):** ఫిబ్రవరి 13న జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సామాజిక న్యాయం లక్ష్యం కొరకై బీసీ సామాజిక వర్గ అభ్యర్థులను పెద్దసంఖ్యలో గెలిపించవలసిందిగా మేధావులైన న్యాయవాదులకు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీఓ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిసి న్యాయవాదులు మహిళలు,పురుషులందరూ తప్పనిసరిగా బిసి అభ్యర్థులకే అన్ని ప్రాధాన్యతా ఓట్లు వేసి,కౌన్సిల్ సభ్యులుగా పెద్ద సంఖ్యలో బిసి అభ్యర్థుల




విజయం సాధించే విధంగా వ్యవహరించాలని కోరుతున్నానన్నారు. బిసి మహిళాఅభ్యర్థినిలు కూడా రిజర్వేషన్ కల్పించినందున, తగినసంఖ్యలో పోటీలో ఉన్నారని,వారు కూడా విజయం సాధించి బార్ కౌన్సిల్లో తమ వంతు పాత్ర నిర్వహించవలసి అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలోని చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేనందున రాజకీయంగా నష్టపోతున్నామని, దీనివల్ల ప్రతి రంగంలోనూ మన వంతు వాటాను పొందలేకపోతున్నామని, మహిళా రిజర్వేషన్ చట్టంలో బీసీ మహిళలకు కోటా కల్పించలేదని,ప్రస్తుత బార్ కౌన్సిల్లో కూడా బీసీ మహిళలకు 30శాతం రిజర్వేషన్ కల్పించారని,కానీ బార్ కౌన్సిల్లో బీసీ మహిళలు ఎవరూలేరని,ఇలాంటి అననుకూలపరిస్థితుల్లో బీసీ న్యాయవాదులందరూ, తప్పనిసరిగా బిసి న్యాయవాదులకే ఓటు వేయాలన్నారు. పురుషులైనా, మహిళలైనా బిసి అభ్యర్థులకు ఓటు వేయటం ద్వారానే బార్ కౌన్సిల్ లోకి బీసీ ప్రతినిధులను పంపగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు కుర్రా శ్రీను,వేముల కృష్ణ,ఓలేటి శివాజీ,మీరావలి, కేసన స్వాములు,సతీష్, జొన్నాదుల సాయి,ఎంవివి. నాగలింగం,జె.నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహా వ్రతాలు

**బాపట్ల. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:** భాను సప్తమి, స్వాతి నక్షత్రం కూడిన పవిత్ర ఆదివారం స్థానిక కోన కళాక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి వ్రతాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

సామూహిక వ్రతాలు : తెల్లవారుజామునే స్వామివారికి విశేష అభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం నిర్వహించిన శ్రీలక్ష్మీ నృసింహా సామూహిక వ్రతాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని



నోము నోచుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణతో ప్రాంగణం మారుమోగింది.

**కనులపండువగా పుష్పయాగ మహోత్సవం.**

సాయంత్రం వేళ నిర్వహించిన పుష్పయాగ శోభాయాత్ర భక్తులను మంత్రముగ్ధులను చేసింది. రంగురంగుల పుష్పాలతో స్వామివారికి నిర్వహించిన పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. నెమలికంటి హనుమంతరావు సారథ్యంలో జరిగిన ఈ వేడుకలకు, ప్రముఖ పండితులు శ్రీమాన్ ముత్తేవి శ్రీనివాస శశికాంత్ గారు యాగ్నిక పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలోరొంపిచర్ల కేశవాచార్యులు, పరాశరం రఘురామ్, గోపాలాచార్యులుకౌండిన్య, సాయి వెంకట్, విఖనస మూర్తి, మణికంబండి రాంబాబు, కృష్ణ గౌడ్ బాలాజీ, నాళం శ్రీను, సుదర్శన్, రాజు గారు మరియు ఇతర భక్తులు విశేషంగా పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. శోభాయాత్ర పొడవునా భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు.

## పెదనందిపాడు సత్యసాయి సేవా దళంచే తండులార్చిన

**పెదనందిపాడు ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)** పెదనందిపాడు షిరిడి సాయి మందిరంలో శ్రీ సత్య సాయి సేవాదళం బాలవికాస్ విద్యార్థులచే 108 సార్లు సాయి గాయత్రి మంత్రం. తండులార్చన కార్యక్రమం బాల వికాస్ గురువు బి ధనలక్ష్మి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో జరుగుతుంది అని గురువు బి ధనలక్ష్మి తెలిపారు.



తొలుత బాలవికాస్ విద్యార్థుల తల్లులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి భజన సమాజం సభ్యులు స్రవంతి. చంద్రిక. హరిప్రియ. నాగమణి. లక్ష్మి. కళావతి. చిన్నారి. రమ. పద్మ. తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు : విద్యుత్తు ఈఈ

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 8(ప్రభాతవార్త):** ప్రత్తిపాడు 220కెవి సబ్ స్టేషన్ నందు పవర్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంపుదల జరుగుతున్న కారణంగా(100ఎంవిఏ నుండి 16ఎంవిఏ)ఫిబ్రవరి 9వ తేదీ నుండి మార్చి 23వ తేదీ వరకు తెనాలి డివిజన్ పరిధిలోని పట్టణ మరియు రూరల్ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉందని, ఏపీసీపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్‌తెనాలి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా మనవి చేస్తున్నామన్నారు.




# ఇక మలేసియాలోను భారత్ యుపిఐ సేవలు

**కౌలాలంపూర్, ఫిబ్రవరి 8:** భారత్‌లో అమలవుతున్న యూపీఐ సేవలు త్వరలో మలేసియాలో కూడా అందుబాటులోకి వస్తున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ మలేసియా వేదికగా వెల్లడించారు. ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ మలేసియాలో కూడా త్వరలోనే యూపీఐ సేవల్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. ఎప్పటినుంచి అందుబాటులోకి వచ్చేది వెల్లడించలేదు. ఈ సేవలు అక్కడ ఉంటున్న భారతీయులకు మేలు కలిగిస్తాయని మోదీ అన్నారు. మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి. బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది. మరోవైపు దేశంలో యూపీఐ సేవలు దూసుకెళ్తున్నాయి. గత ఏడాది 640 మిలియన్ల ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు గణాంకాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వాడుతున్న వీసా కార్డ్ సేవల కంటే మన యూపీఐ సేవలే అధికం. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌లో సగానికిపైగా ఇండియాలోనే జరుగుతున్నాయి. మోదీ రెండు రోజుల మలేసియా పర్యటనలో భాగంగా ఆ దేశంతో కీలక ఒప్పందాలు చేసుకున్నారు. రక్షణ, వ్యాపారం, సహకారం, సెమీకండక్టర్ల సరఫరా వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మరోవైపు వివాదాస్పద మత గురువు జాకీర్ నాయక్‌ను ఇండియాకు అప్పగించే అంశంపై కూడా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. ఇండియాకు చెందిన జాకీర్ నాయక్ కొన్నేళ్లుగా మలేసియాలో ఉంటున్నాడు.

# బంగ్లాలోని హిందువులు పోరాడితే మద్దతు ఇవ్వనున్న ప్రపంచ హిందూజాతి

**ముంబయి, ఫిబ్రవరి 8:** బంగ్లాదేశ్‌లో ఉన్న హిందూ మైనార్టీల జనాభా తమ హక్కుల కోసం పోరాడితే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మద్దతు లభిస్తుందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్‌భగవత్ స్పష్టంచేసారు. వర్లీలోని నెహ్రూ సెంటర్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 100 ఇయర్స్ జర్నీ ఆఫ్ సంఘ్: న్యూ హారిజౌన్ అనే కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రసంగించారు. 2024 ఆగస్టులో హింసాత్మక నిరసనల కారణంగా అప్పటి ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. అప్పటి నుంచి అక్కడ హిందువులపై దాడులు మొదలయ్యాయి. ఇటీవల, విద్యార్థి నేత ఉస్మాన్ హాది మరణం తర్వాత హిందువుల్ని టార్గెట్ చేస్తూ పలు హత్యలు జరిగాయి. భారతదేశ సమస్యలపై స్పందించిన మోహన్ భగవత్ భారతదేశంలో మారుతున్న జనాభా స్వరూపాన్ని పరిష్కరించడానికి గత ప్రభుత్వాలు కృషి చేయలేదని అన్నారు. ఈ మార్పులకు జననాల రేటు, అక్రమ వలసలు ప్రధాన కారణమని అన్నారు. భారతదేశాన్ని ఇప్పుడు విడగొట్టలేదని , అలా ప్రయత్నించే వారే విచ్ఛిన్నమవుతారని ఆయన అన్నారు. ఏ కులం వారైనా ఆర్ఎస్ఎస్ చీఫ్ కావచ్చని, ఎస్టీఎస్టీ కావడం అనర్హత కాదని, బ్రహ్మణుడు కావడం అర్హత కాదని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభంలో బ్రహ్మణులతో ప్రారంభమైనప్పటికీ, అన్ని కులాల కోసం పనిచేస్తోందని చెప్పారు. 75 ఏళ్లు నిండినప్పటికీ ఆరెస్సెస్ చీఫ్ పదవి నుంచి ఎందుకు ఆయన ఇంకా దిగిపోలేదు అనే విషయంపై క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో హిందువుల గురించి మాట్లాడిన మోహన్ భాగవత్ మొత్తం నాలుగు రకాల హిందువులు ఉన్నారని పేర్కొన్నారు. ఇక భారతదేశంలో నివసించే ప్రతీ ఒక్క వ్యక్తి హిందువేనని తేల్చి చెప్పారు. హిందూ అంటే కేవలం నామవాచకం కాదని మన దేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణమని వెల్లడించారు. భారత్‌లో నివసిస్తున్న ముస్లింలు, క్రిస్టియన్లు అంతా ఈ దేశానికి చెందినవారేనని మోహన్ భాగవత్ వెల్లడించారు. ఇక భారత్‌లో నాలుగు రకాల హిందువులు ఉన్నారని మొదటి రకం వారు తాము హిందువులం అని గర్వంగా చెప్పేవారని తెలిపారు. ఇక రెండో రకం వారు హిందువులైతే గర్వపడడానికి ఏం ఉందని ప్రశ్నించేవాళ్లని పేర్కొన్నారు. అదే మూడో రకం వారు చాలా సున్నితంగా ఉంటారని వాళ్లు అడిగితేనే తాము హిందువులం అని చెబుతారని వెల్లడించారు. ఇక నాలుగో రకం వాళ్లు తాము హిందువులం అనేదే మర్చిపోయిన వాళ్లు అని లేదా మర్చిపోయేలా చేయబడిన వాళ్లని మోహన్ భగవత్ తెలిపారు. ఇంకా చాలా మంది హిందువులను కూడా.. తాము హిందువులమని మర్చిపోయేలా చేసేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఎవరైనా హిందుత్వాన్ని స్వీకరించాలని భావిస్తే తమ నమ్మకాలు, భాష, మతపరమైన ఆచారాలను వదిలేయాల్సిన అవసరం లేదని ఆరెస్సెస్

> వయసుమీరినా పదవిలో కొనసాగాలన్న ఆర్ఎస్సెస్
>
> ట్రేడ్ డీల్‌తో భారత్‌కు నష్టం లేదు: మోహన్‌భగవత్

చీ ఎ్ స్పష్టం చేశారు. అందరి భద్రతకు హిందుత్వం హామీ ఇస్తుందని వెల్లడించారు. ఒక వ్యక్తి విశ్వాసాలు, ఆహారపు అలవాట్లు, భాష వేర్వేరుగా ఉండొచ్చు కానీ మనం అందరం ఒకే సమాజం, ఒకే దేశం, ఒకే సంస్కృతి అని స్పష్టం చేశారు. దాన్నే హిందుత్వం అని పిలుస్తామని.. దీన్నే భారతీయత అని కూడా పిలవచ్చని తేల్చి చెప్పారు. అదే సమయంలో ఆరెస్సెస్ అధినేతగా తన రిటైర్మెంట్‌పై



స్పందించిన మోహన్ భగవత్ వయసు నిండినా పదవిలోనే ఉండాల సంఘ్ తనను కోరినట్లు చెప్పారు. ఒకవేళ చీఫ్ పదవి నుంచి దిగిపోవాలని ఆదేశాలు జారీ చేస్తే ఎప్పుడైనా తప్పుకునేందుకు రెడీగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆరెస్సెస్ చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ రిటైర్మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితి రాలేదని గుర్తు చేశారు. ఇక ఆరెస్సెస్ అధిపతి పదవికి ఎన్నికలుండవని రీజినల్, డివిజనల్ చీఫ్‌లు సర్‌సంఘ్‌చాలక్‌ను నియమిస్తారని వెల్లడించారు. పదవి నుంచి విరమణ ఉంటుంది కానీ పని నుంచి మాత్రం ఎప్పటికీ ఉండదని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరి చివరి రక్తపు బొట్టు వరకు స్వయంసేవకులను సంఘ్ పని చేయించుకుంటుందని వ్యాఖ్యలు చేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నను వీర్ సావర్కర్‌కు ప్రకటిస్తే దాని ప్రతిష్ఠ ఇంకా పెరుగుతుందన్నారు.


# గల్వాన్ ఘర్షణల తర్వాతే చైనా అణుపరీక్ష

## యుఎస్ సంచలన ఆరోపణ



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** చైనా 2020లో రహస్యంగా అణుపరీక్ష నిర్వహించిందని అమెరికా సంచలన ఆరోపణలు చేసింది. భారత్‌తో గల్వాన్ లోయలో ఘర్షణలు జరిగిన వారం రోజుల తర్వాత, జూన్ 22న ఈ పరీక్ష జరిగిందని తొలిసారి బహిరంగంగా వెల్లడించింది. అయితే, ఈ ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించగా, అంతర్జాతీయ అణు పరీక్షల పర్యవేక్షణ సంస్థ (సిటిబిటిఒ) కూడా అమెరికా వాదనకు విరుద్ధమైన ప్రకటన చేసింది. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన నిరాయుధీకరణ సదస్సులో అమెరికా అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ థామస్ డినాన్నో శుక్రవారం ఈ ఆరోపణలు చేశారు. 'చైనా అణు విస్ఫోటన పరీక్షలు నిర్వహించినట్లు అమెరికా ప్రభుత్వానికి తెలుసు. ప్రపంచం నుంచి తన కార్యకలాపాలను దాచిపెట్టడానికి 'డీకప్లింగ్' అనే సాంకేతికతను చైనా ఉపయోగించింది. 2020 జూన్ 20న అలాంటి ఒక పరీక్ష జరిపింది' అని ఆయన తెలిపారు. భూగర్భంలో పెద్ద ఖాళీ ప్రదేశంలో అణుపరీక్ష జరపడం ద్వారా భూకంప తరంగాలను తగ్గించి, పసిగట్టకుండా చేయడాన్నే డీకప్లింగ్ అంటారు. అమెరికా, రష్యా మధ్య కీలకమైన 'న్యూ స్టార్ట్' అణు ఒప్పందం ఇటీవల ముగిసిన నేపథ్యంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భవిష్యత్తులో అణ్వస్త్ర నియంత్రణ ఒప్పందాల్లో చైనాను కూ భాగం చేయాలని అమెరికా భావిస్తోంది. ఈ క్రమంలోనే ఒత్తిడి పెంచేందుకు ఈ ఆరోపణలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఆరోపణలపై చైనా తీవ్రంగా స్పందించింది. ఇవన్నీ నిరాధారమైన కథనాలని, ఆయుధ పోటీని పెంచుతున్నది అమెరికానే అని చైనా రాయబారి షెన్ జియాన్ విమర్శించారు.

మరోవైపు, అణు పరీక్షలను పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ సిటిబిటిఒ కూడా ఒక ప్రకటనల విడుదల చేసింది.



# ఎఫ్ఆర్ శాటిలైట్‌తో అంతరిక్షంలో నిఘా!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. కక్ష్యలో తిరుగుతున్న ఒక ఉపగ్రహం నుంచి మరో ఉపగ్రహం లేదా వస్తువుపై నిఘా పెట్టగల సామర్థ్యాన్ని సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అజిస్టా స్పేస్ అనే ప్రైవేట్ సంస్థ ఈ రికార్డు సాధించింది. తమ ఏఎఫ్ఆర్ శాటిలైట్‌ను ఉపయోగించి, కక్ష్యలో తిరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని (ఐఎస్ఎస్) విజయవంతంగా ట్రాక్ చేసి ఫొటోలు తీసింది. ఈ ప్రదర్శనతో అంతరిక్షంలో శత్రు దేశాల ఉపగ్రహాలపై గూఢచర్యం చేసే కీలక సాంకేతికత భారత్‌కు అందుబాటులోకి వచ్చినట్లయింది. 2023లో ప్రయోగించిన 80 కిలోల ఏఎఫ్ఆర్ శాటిలైట్ సుమారు 250 నుంచి 300 కిలోమీటర్ల దూరం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కదలికలను పసిగట్టి, స్పష్టమైన చిత్రాలను బంధించింది. దీనిని "నాన్‌ఎర్త్ ఇమేజింగ్" (ఎన్ఈఐ) టెక్నాలజీగా పిలుస్తారు. ఇది దేశ అంతరిక్ష భద్రతకు, వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంతముఖ్యమైనదని నిపుణుల అంచనా. అజిస్టా స్పేస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భరత్ సింహ్ రెడ్డి మాట్లాడుతూ "స్పేస్ సిచ్యుయేషనల్ అవేర్‌నెస్‌కు ఈ సామర్థ్యం చాలా అవసరం. ముఖ్యంగా సాయుధ దళాలు శత్రు దేశాల ఉపగ్రహాల కదలికలను గుర్తించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు. 2019లో భారత్ మిషన్ శక్తి ద్వారా యాంటీ శాటిలైట్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించి, అంతరిక్షంలో ఉపగ్రహాలను కూల్చివేసే సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఇప్పుడు ఒక ఉప గ్రహంతో మరో ఉపగ్రహంపై నిఘా పెట్టగల ఈ కొత్త టెక్నాలజీతో అంతరిక్ష రక్షణ రంగంలో భారత్ మరింత పటిష్టంగా మారింది. భారత అంతరిక్ష విధానం2023 ప్రకారం ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# థాయిలాండ్‌లో హంగ్?

## - ఏ పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేదు: సర్వేలో వెల్లడి



**బ్యాంకాక్, ఫిబ్రవరి 8:** థాయిలాండ్‌లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించకపోవచ్చని సర్వేలో వెల్లడైంది. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం 5 గం.లకు ముగిసింది. ప్రగతిశీల పీపుల్స్ పార్టీ, భుమ్‌జైతే, ఫ్యూథాయ్ పార్టీలతోపాటు దాదాపు 50 పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. సర్వేలు మాత్రం ఏ పార్టీ కూడా పూర్తి మెజారిటీని సాధించే అవకాశం లేదని స్పష్టం చేస్తున్నాయి. ఈసారి సంకీర్ణ ప్రభుత్వానికి అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్స్ కూడా చెబుతున్నాయి. నత్తఫాంగ్ రుయెంగ్‌పన్యావుట్ నేతృత్వంలోని ప్రగతిశీల పీపుల్స్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్‌పై అవిశ్వాస తీర్మానం పెడతామని బెదిరింపుల నేపథ్యంలో పార్లమెంటును రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 1న ప్రారంభమైన ముందస్తు ఓటింగ్ కాలంలో ఇప్పటికే 2.2 మిలియన్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, తాజాగా అందిన సమాచారం ప్రకారం 53 మిలియన్‌ల ఓటర్లలో 37 మిలియన్ల మంది ఓటేశారని ఎన్నికల సంఘం తెలిపింది.

## జమ్ముకాశ్మీర్ బడ్జెట్‌పై బిజెపి ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు

# స్వపక్ష విపక్షాలు సైతం బల్లలు చరిచి అభినందనలు

**శ్రీనగర్, ఫిబ్రవరి 8:** కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ బడ్జెట్‌ను కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో తొలిసారి ప్రసంగించిన ఆమె బడ్జెట్‌లోని లోటుపాట్లను ఎత్తిచూపారు. సీఎం ఒమర్ అబ్దుల్లాకు చెందిన అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎమ్మెల్యేలతో సహా ఇతర పార్టీల సభ్యులు ఆమెను ప్రశంసించారు. ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో రూ. 1.13 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతంలో ఎన్సీ సీనియర్ నేత అయిన దేవేందర్ సింగ్ రాణా, సీఎం ఒమర్ అబ్దుల్లాకు అత్యంత సన్నిహితుడు. 2024 అక్టోబర్‌లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్సీకి ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో నగ్రోటా నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా దేవేందర్ సింగ్ రాణా గెలిచారు. అయితే కొన్ని నెలలకే ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కుమార్తె దేవయాని రాణా బీజేపీ తరుపున పోటీ చేసింది. ఎన్సీ పెద్దగా పోటీ ఇవ్వక పోవడంతో ఆమె గెలిచింది. మరోవైపు జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. దీంతో అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తొలిసారి మాట్లాడారు. ఆమె తొలి ప్రసంగాన్ని ప్రోత్సహించాలని స్పీకర్ అబ్దుల్ రహీమ్ రథర్ సభ్యులను కోరారు. ఈ నేపథ్యంలో దేవయాని రాణా సుమారు 12 నిమిషాల ప్రసంగాన్ని సభ నిశ్శబ్దంగా ఆలకించింది. కీలక రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం తగ్గించడంపై దేవయాని తీవ్రంగా విమర్శించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యల కోసం కేటాయింపులను సగానికిపైగా తగ్గించడాన్ని తప్పుపట్టారు. విద్యా బడ్జెట్‌ను తగ్గిస్తే స్కూల్స్ మూసివేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం



చేశారు. అప్పుడు ఒక పేద బిడ్డ ఎలా అభివృద్ధి చెందుతాడని ఆమె ప్రశ్నించారు. సంక్షేమ పథకాలపై ప్రభుత్వ విధానపర లోపాలను ఎత్తిచూపారు. అయితే బీజేపీ యువ ఎమ్మెల్యే దేవయాని రాణా బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు చేసినప్పటికీ, ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించినప్పటికీ అధికార ఎన్సీతో సహా ఇతర పార్టీల సభ్యులంతా ఆమెను ప్రశంసించారు. బల్లలు చరిచి దేవయాని తొలి ప్రసంగాన్ని అభినందించారు.

## టోల్‌ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు రద్దు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** కేంద్ర ప్రభుత్వం టోల్ వసూళ్ల విషయంలో సులభతరం చేస్తోంది. వినియోగదారులకు మెరుగ్గా ఉండేందుకు సేవలను మరింత సులభతరం చేస్తోంది. అయితే టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు ఫాస్టాగ్‌ను తీసుకొచ్చింది. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ఆటోమేటిక్‌గా ఛార్జీలు కట్ అవుతాయి. అయితే ఈ ఫాస్టాగ్ వచ్చిన తర్వాత కూడా టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు పూర్తిస్థాయిలో తీరకపోవడంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్ ఉన్న వారికి మాత్రమే టోల్ వసూలు చేస్తున్నారు. ఇందులో నగదు చెల్లింపులు ఉండవు, అదే ఫాస్టాగ్ ఏని వారు లేదా పనిచేయనివారు యుపిఐ ద్వారా టోల్ చెల్లింపులు చేస్తుంటారు. అయితే ఈ సదుపాయం కూడా లేనివారు నగదు రూపంలో టోల్ రుసుము చెల్లిస్తుంటారు. ఈ సమయంలో ఇక్కడే సమస్య తలెత్తుతుంది. నగదు చెల్లింపుల కారణంగా టోల్ ప్లాజాల వద్ద జాప్యం ఏర్పడి మరింత రద్దీ పెరుగుతోంది.

# స్వింగ్‌రైడ్ కూలి ఇన్‌స్పెక్టర్ మృతి

## 13 మందికి తీవ్రగాయాలు



**చండీగఢ్, ఫిబ్రవరి 8:** ఒక మేళాలో స్వింగ్ రైడ్ కూలింది. దానిపై ఉన్న వారిని రక్షించేందుకు ప్రయత్నించిన పోలీస్ అధికారి మరణించగా మరో 13 మంది గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వింగ్ రైడ్ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సూరజ్‌కుండ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ క్రాఫ్ట్ ఫెస్టివల్ లో వినోదం కోసం పలు రైడ్స్, స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముందురోజు సాయంత్రం 6.15 గంటల సమయంలో 15 మంది వ్యక్తులు సునామీ స్వింగ్ ఎక్కారు. ఆ పెద్ద ఊయల వేగంగా రౌండ్స్ తిరిగింది. ఉన్నట్టుండి ఒకవైపు స్తంభం నుంచి ఆ స్వింగ్ ఊడిపోయింది. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ ప్రసాద్, మరి కొందరు సహాయం చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో రెండో స్తంభం నుంచి కూడా స్వింగ్ ఊడింది. సహాయం చేస్తున్న వారిపై అది పడింది. తలకు గాయం కావడంతో పోలీస్ అధికారి జగదీష్ ప్రసాద్ మరణించారు. మరో 13 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ ప్రమాదం నేపథ్యంలో మేళాలో గందరగోళం చెలరేగింది. దీంతో సందర్శకులను ఆ ప్రాంగణం నుంచి ఖాళీ చేయించారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.



## చరిత్రలో తొలి

# ఐవిఎఫ్ గిర్‌జాతి

## ఆవుదూడ జననం!

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 8:** గుజరాత్ పశుసంవర్థక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టం నమోదయింది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) పద్ధతి ద్వారా ఒక స్వచ్ఛమైన గిర్ జాతి దూడ జన్మించింది. అమ్రేలి జిల్లాలోని వరుడిలో ఉన్న గుజరాత్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ బోర్డ్‌కు చెందిన పిండ మార్పిడి ప్రయోగశాలలో ఈ విజయం సాధ్యమైంది. మేలుజాతి పశుసంపదను పెంచి, పాల ఉత్పత్తిని అధికం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ ప్రయోగంలో భాగంగా, అత్యుత్తమ జన్యు లక్షణాలున్న గిర్ జాతి ఆవు నుంచి సేకరించిన అండాలతో ప్రయోగశాలలో పిండాన్ని సృష్టించారు. ఆ పిండాన్ని కాంక్రేజ్ జాతికి చెందిన ఒక అద్దె గర్భం (సరోగసీ) దాల్చిన ఆవులోకి ప్రవేశపెట్టారు. తాజాగా ఆ ఆవు ఒక ఆరోగ్యవంతమైన గిర్ దూడకు జన్మనిచ్చింది.

# సంక్షిప్తంగా..

## భోలారీ ఎయిర్‌బేస్‌లో హ్యాంగర్‌ను తొలగిస్తున్న పాక్!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** ఆపరేషన్ సిందూర్ వేళ తమకు ఏమీ కాలేదని పాకిస్థాన్ చెబుతున్నా.. ఉపగ్రహ చిత్రాల్లో మాత్రం పరిస్థితిని దాచలేకపోతోంది. భారత్ దాడిలో దెబ్బతిన్న భొలారిలోని పాక్ వాయుసేన స్థావరంలోని హ్యాంగర్‌కు తాజాగా మరమ్మతులు చేస్తోంది. మే 10న భారత్ దీనిపై దాడి చేసింది. ఇక్కడ పాక్‌కు చెందిన ఎయిర్‌బార్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్ సాబ్-2000 విమానం ధ్వంసమైనట్లు భారత్ అంచనా వేసింది. ఈ యేడాది జనవరి 28న వాంటోర్ సంస్థకు చెందిన ఉపగ్రహాలు ఇక్కడ చిత్రాలను తీశాయి. ఆ సమయంలో ఎయిర్‌బేస్‌లో దెబ్బతిన్న హ్యాంగర్‌కు పాక్ దళాలు మరమ్మతులు చేస్తున్నట్లు తేలింది. అప్పటికే దెబ్బతిన్న ఆకుపచ్చటి పైకప్పును తొలగించినట్లు కనిపించింది.

## భారత్‌పై దాడిని 'ఘజ్వా - ఎ- హింద్'గా అభివర్ణించిన పాక్ ఆర్మీ చీఫ్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** పాకిస్తాన్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ భారత్‌పై ఎలాంటి వ్యతిరేకతను ప్రదర్శించాడో, జైషే మహ్మద్ ఉగ్రవాది చెప్పడం సంచలనంగా మారింది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా పాక్ ప్రారంభించిన దాడుల్ని 'ఘజ్వా - ఎ - హింద్'గా అభివర్ణించాడని జైష్ ఉగ్రవాది ఇలియాస్ కాశ్మీరీ అన్నాడు. భారత్‌పై మతపరమైన యుద్ధం చేసి, ఇస్లామిక్ పాలన స్థాపించాలనే సిద్ధాంతాన్ని 'ఘజ్వా ఎ హింద్' సూచిస్తుంది. ఫిబ్రవరి 5న పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని రావల్‌కోట్‌లో ఉగ్రవాదుల సమావేశంలో కాశ్మీరీ అన్నారు. వైమానిక దళానికి చెందిన 10కి పైగా ఎయిర్ బేసుల్ని భారత్ ధ్వంసం చేసింది.

## వాషింగ్టన్‌పోస్ట్ సిఇఒ రాజీనామా



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ప్రముఖ అమెరికన్ వార్తాపత్రిక ది వాషింగ్టన్ పోస్ట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సంస్థ పబ్లిషర్, సీఈవోగా వ్యవహరిస్తున్న విల్ లూయిస్ తన పదవికి ఆకస్మికంగా రాజీనామా చేశారు. 300 మందికి పైగా జర్నలిస్టులు సహా సిబ్బందిలో మూడో వంతు మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించిన మూడు రోజులకే ఆయన వైదొలగడం గమనార్హం. సంస్థ ఉద్యోగులకు పంపిన ఒక ఈ మెయిల్‌లో లూయిస్ తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. వాషింగ్టన్ పోస్ట్‌లో రెండేళ్ల పరివర్తన తర్వాత, నేను తప్పుకోవడానికి ఇదే సరైన సమయం. పత్రిక సుస్థిర భవిష్యత్తు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్నామని తన ఈమెయిల్‌లో పేర్కొన్నారు.

## ఇమ్రాన్ దంపతులకు 17 యేళ్ల చొప్పున జైలుశిక్ష

**రావల్పిండి, ఫిబ్రవరి 8:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయస్థానంలో మరో భారీ షాక్ తగిలింది. తీవ్ర సంచలనం సృష్టించిన తోషఖానా2 అవినీతి కేసులో ఆయనకు, ఆయన భార్య బుష్రా బీబీకి ప్రత్యేక కోర్టు 17 ఏళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధించింది. అధికారంలో ఉన్నప్పుడు సౌదీ ప్రభుత్వం నుంచి అందిన ఖరీదైన బహుమతులను ప్రభుత్వ ఖజానాలో జమ చేయకుండా, తక్కువ ధరకు అక్రమంగా సొంతం చేసుకున్నారన్న ఆరోపణలు రుజువయ్యాయి. రావల్పిండిలోని అడియాలా జైలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ తీర్పును వెలువరించారు. నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడినందుకు 10 ఏళ్లు, అవినీతి నిరోధక చట్టం కింద మరో 7 ఏళ్ల శిక్షను ఖరారు చేశారు. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ. 1.64 కోట్ల జరిమానా కూడా విధించారు.

## బెంగళూరులో కుప్పకూలిన శిక్షణ విమానం



**బెంగళూరు, ఫిబ్రవరి 8:** ప్రైవేట్ శిక్షణ విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తి కూలిపోయింది. ఆ విమానంలోని కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటకలోని విజయపుర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన ఒక ప్రైవేట్ శిక్షణా విమానం కలబురగి నుండి బెళగావికి వెళ్తున్నది. ఆకాశంలో ఎగురుతుండగా ఆ ట్రైనీ విమానం ఇంజిన్‌లో సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళూరు గ్రామంలోని పొలంలో అది కూలిపోయింది. ఆ విమానంలో ఉన్న కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# జపాన్‌లో పాలక కూటమిదే పైచేయి - ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** జపాన్ జపాన్ ప్రధానమంత్రి తకైచి పాలక కూటమి మరోమారు విజయదుందుభి మోగిస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఆదివారం జరిగిన కీలక పార్లమెంట్ ఎన్నికల్లో అధికార సంకీర్ణ కూటమి మూడింట రెండింతల మెజారిటీ సాధించే అవకాలున్నాయని ఎన్‌హెచ్‌కె పబ్లిక్ టెలివిజన్, ఇతర ప్రధాన నెట్‌వర్క్‌లు తమ ఎగ్జిట్ పోల్ ఫలితాలను విడుదల చేశాయి. ప్రధాని తకైచి తన లిబరల్ డెమోక్రటిక్ పార్టీ నేతృత్వంలోని పాలక సంకీర్ణం 465 సీట్ల దిగువ సభలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ గెలుచుకోగలదని ఎన్‌హెచ్‌కె చెబుతోంది, జపాన్ ఆర్థిక వ్యవస్థ, సైనిక సామర్థ్యాలను పెంచే లక్ష్యం సాధించడానికి వీలు కల్పిస్తుంది. వాషింగ్టన్‌తో సంబంధాలను పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. జపాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా తకైచి అక్టోబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంకా మూడు నెలలు పదవీకాలం ఉండగానే, పార్లమెంట్‌ను రద్దు చేసి ముందస్తుకెళ్లారు. ఆమె ఆశించినట్లుగా ఎగ్జిట్స్ పోల్స్ వెల్లడయ్యాయి. పూర్తి ఫలితాలలోనూ ఇదే కొనసాగుతుందని తకైచి ధీమా వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం 04:00 గంటల నుండి రాత్రి 07:00 గంటల వరకు "ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించిన 933 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ.5,76,590/ జరిమానా విధించగా, 72 వాహనాలు సీజ్ చేయడమైనది. మొత్తం 2,436 వాహనాలు తనిఖీ చేయబడ్డాయి. జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించగా, పోలీస్ అధికారులు,సిబ్బంది సమన్వయంతో ఈ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో జిల్లా పరిధిలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న జాతీయ, రాష్ట్ర, జిల్లా,మండల రహదారులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా నేషనల్ హైవేలను కవర్ చేసే పోలీస్ స్టేషన్లహైవే ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లుప్రమాద భూభాగాలు ప్రమాద హాట్‌స్పాట్లు ప్రమాదకర రహదారి మలుపులు రహదారులు కలిసే కూడళ్ల వద్ద ఈ ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్‌లో ముఖ్యంగా క్రింది ఉల్లంఘనలపై తనిఖీలు నిర్వహించబడ్డాయి త్రిబుల్ రైడింగ్,అతివేగం,హెల్మెట్ వినియోగం,మైనర్ బాయ్స్ డ్రైవింగ్‌ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ/ఎస్సై స్థాయి అధికారుల నేతృత్వంలో పోలీస్ సిబ్బంది బృందాలు తగిన ఎన్ఫోర్స్మెంట్ పరికరాలను ఉపయోగించి తనిఖీలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యలు,ప్రమాద సూచిక,హెచ్చరిక బోర్డుల ఏర్పాటుఅవసరమైన చోట్ల సర్వీస్ రోడ్లపై స్పీడ్





బ్రేకర్లు అమర్చడంప్రమాద భూభాగాలు వద్ద రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడంజిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టం నివారించేందుకు ఈ "ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్" కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

# మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**-రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం - సొంత వాహనంలో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే**

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు మరోసారి తన ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం కొండవీడులో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన అనంతరం తిరుగు ప్రయాణంలో ఉండగా, ఫిరంగిపురం - కొండవీడు మధ్య రహదారిలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ప్రమాదానికి గురై కారును ఢీకొని తీవ్రంగా గాయపడిన విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గమనించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆలస్యం చేయకుండా వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. రక్తస్రావంతో బాధపడుతున్న వారిని తక్షణమే తన స్వంత వాహనంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)కు తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే అక్కడ గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఎలాంటి పరిచయం లేని



తమను ప్రమాద సమయంలో ఆదుకుని, ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి మానవత్వానికి క్షతగాత్రులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధి అంటే కేవలం పాలన పరమైన బాధ్యతలు మాత్రమే కాక, ప్రజల కష్టాల్లో తోడుండడమనే విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరోసారి ఆచరణలో చూపించారని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

# ప్రభుత్వఉద్యోగుల బకాయిల సమస్య పరిష్కరించండి

## మంత్రి నాదెండ్ల తో ఉద్యోగసంఘ నేతలు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 8(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ ఆదేశాల



మేరకు, ఉద్యోగసంఘ నేతలు ఆదివారం, రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని, తన క్యాంప్ కార్యాలయంలో కలసి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై, మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఉద్యోగుల బకాయిలు మరియు సమస్యల గురించి ప్రస్తావిస్తానని చెప్పి హామీ ఇచ్చారు. అదే విధంగా రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ ప్రతి విషయం ఉద్యోగులకు మేలు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కావున రాష్ట్ర అధ్యక్షుడి తరవున మీరు ప్రతినిధులుగా వచ్చి వినతిపత్రం ఇచ్చినందుకు, నేను తప్పకుండా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రస్తావించడమే కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెనాలి ప్రెసిడెంట్ శివరాత్రి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ సుధారాణి, అసోసియేట్ ప్రెసిడెంట్ డి.సుధీర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దీపాల శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ మోర్ల పోతురాజు మరియు బాపనయ్య బాబు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# యువత భవితకు క్వాంటమ్ వ్యాలీ దిక్సూచి

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్


**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మరో కీలక గుర్తింపును సాధించే దిశగా ముందుకెళ్తోందని, క్వాంటన్ వ్యాలీ సాంకేతిక విప్లవానికి నాంది పలకబోతోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన క్వాంటమ్ వ్యాలీపై ఆదివారం ఎమ్మెల్యే నసీర్ ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ స్థాయి సాంకేతిక పరిశోధనలకు కేంద్రంగా రూపొందుతున్న క్వాంటం వ్యాలీ దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా కీలక ఆకర్షణగా మారబోతుందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో



పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు ఇది వేదికగా నిలవనుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ క్వాంటన్ వ్యాలీ ప్రాజెక్టు ద్వారా విద్య, పరిశ్రమ, పరిశోధన సంస్థల మధ్య సమన్వయం పెరగనుందని తెలిపారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, టెక్నాలజీ కంపెనీలతో భాగస్వామ్యాల ద్వారా అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారనిఅన్నారు. క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తులో సైబర్ భద్రత, ఆరోగ్య రంగం, ఫైనాన్స్, అంతరిక్ష పరిశోధన వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కావడం వల్ల దేశీయ ప్రతిభకు ప్రపంచ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ వ్యాలీ ద్వారా యువతకు అధునాతన శిక్షణ, పరిశోధన అవకాశాలు పెరగడమే కాకుండా, పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని చెప్పారు. స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేస్తూ, ఆవిష్కరణలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు రాష్ట్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా, భారతదేశాన్ని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టే కీలక అడుగుగా భావిస్తున్నామని వెల్లడించారు.

# పద్మశ్రీ రాజేంద్ర ప్రసాద్‌ను సత్కరించిన జనసేన పార్టీ నేతలు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ను జనసేన పార్టీ నేతలు సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆదివారం చిలకలూరిపేటలోని చిరంజీవి వీరాభిమాని, యువత నాయకులు కాసా రామశ్రీను స్వగృహంలో పద్మశ్రీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ గద్దె రాజేంద్ర ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో గుంటూరు 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్యలు ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యారెక్టర్ ఆర్టిస్టుగాను, విలన్‌గాను, హాస్యనటుడిగాను , హీరోగా పలు పాత్రల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారని వివరించారు. ఎన్నో సినిమా మరియు ఫిలింఫేర్ అవార్డులను సాధించిన రాజేంద్ర ప్రసాద్ ని నేడు



కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు గ్రహీతగా ఎంపిక చేయడం రెండు రాష్ట్రాలకు ఖ్యాతిని తన కళానైపుణ్యంతో కీర్తిని సాధించిన వ్యక్తి రాజేంద్ర ప్రసాద్ అని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ యువజన నాయకుడు యర్రగోపుల జయదీప్ , చిరంజీవి యువత నాయకులు మర్రిపూడి వెంకటేష్, తాటికొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జ్ఞానసాయి,అభయాంజనేయస్వామి దేవాలయాల వార్షికోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి రేవేందపాడు సెంటర్ చైతన్య నగర్ శ్రీ జ్ఞాన సాయిబాబా వారి దేవాలయ 11వ వార్షికోత్సవం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ పదవ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా



తెల్లవారుజామునుండే బాబావారికి, శ్రీ అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజల ప్రారంభమయ్యాయి. బాబావారికి తెల్లవారుజామున కాగడా హారతితో పూజలు ప్రారంభమై, రాత్రి శ్రీ సాయి పల్లకి ఊరేగింపు, శేజ హారతితో పూజలు ముగిసాయి. శ్రీ అభయాంజనేయస్వామి వారికి ఉదయం విశేష అభిషేకములు, శాంతి హోమం, అర్చనలు, శిఖర కలశ కుంబాభిషేకం, కృష్ణుడు, నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లాది విశ్వనాథం సిద్ధాంతి పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదల రమేష్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యేళ్ళ శివరామయ్య, జవ్వాది ఆంజనేయులు, యేళ్ళ శంకరరావు బాబా వారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ సందర్భంగా సుమారు 10వేల మంది భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని యార్డ్ ఛైర్మన్ కిరణ్ చంద్ ప్రారంభించారు. పెదవడ్లపూడి పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దేవాలయాల ప్రాంతంలో ఏర్పాటు చేసిన కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవాలయాల కమిటీ ప్రతినిధులు సైకం శివయ్య, పురేటి ఏసుబాబు, కంచర్ల సుబ్బారావు, నాగళ్ళ వెంకట్రావు, చిట్టిబొమ్మ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరవింద మోడల్ స్కూల్‌లో క్రీడా దినోత్సవం వేడుకలు

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** అరవింద మోడల్ స్కూల్, మంగళగిరిలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. వినుకొండ జ్యోత్స్న పాల్గొని పిల్లల ఆరోగ్యానికి హెల్తీ ఫుడ్, సంపూర్ణ ధాన్యాల ఆహారం, నిత్య వ్యాయామం ఎంతో అవసరమని వివరించారు. వ్యాయామం వల్ల పిల్లలలో చదువుపై శ్రద్ధ, ఆసక్తి పెరిగి ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. రాచపూడి చైతన్య మాట్లాడుతూ చిన్నపిల్లల్లో మొబైల్ ఫోన్ల అధిక వినియోగం వల్ల కంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఉదయం పూట ఎండలో బయట ఆడుకోవడం పిల్లల కంటి ఆరోగ్యానికి మంచిదని, అరవింద పాఠశాలలో అలాంటి కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారని అభినందించారు. పూర్వ విద్యార్థి, విదేశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేసి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తూ, అరవింద స్కూల్‌తో తనకు ఉన్న 12 సంవత్సరాల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన జీవితంలోని మధురస్మృతులుగా మిగిల్చిన బంగారు బాల్యాన్ని పదిలంగా కాపాడిన అరవింద కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థిని ఆఫ్రిన్ మాట్లాడుతూ అరవింద పాఠశాలలో ఏర్పడిన బలమైన పునాది కారణంగా తాను వైద్య వృత్తిని ఎంచుకున్నానని చెప్పారు. పిల్లలలో ఏకాగ్రత, శ్రద్ధ, సహనం వంటి




లక్షణాలు మందులతో కాకుండా శారీరక శ్రమ ద్వారా వస్తాయని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రాణి మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్పోర్ట్స్ డే వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పిల్లల సమగ్ర వికాసం కోసం తల్లిదండ్రులు చదువుతో పాటు ఆటలు, కళలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జ్ సత్యశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యం సరైన ఆహారం, శారీరక శ్రమ, తగినంత నిద్రపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. రోజువారీ దినచర్యలో ఆటలకు ప్రత్యేక స్థానం కల్పించాలని సూచించారు. ఈ క్రీడా దినోత్సవం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు

# సేవా సంకల్ప ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరంలో 170 మందికి చికిత్సలు

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** సంతనూతలపాడులో సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన మెగా వైద్య శిబిరంలో 170 మంది రోగులకు వివిధ పరీక్షలు, చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ సంపత్, ఛైర్మన్ శనగల వెంకటరమణ పర్యవేక్షణలో ఫౌండర్ తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ స్వర హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు హెచ్‌సీజీ ఎమ్మెన్నార్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని సంతనూతలపాడు సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షించారు. ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల 2వ ఆదివారం నాడు ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ఇది 5వ మెగా వైద్య శిబిరం. ముఖ్యంగా సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాలకు ఎంతో చేయూతనందిస్తున్నారు. అంతే కాకుండా సంవత్సరాలు పాటు పేద వర్గాలకు ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన వేడుకలను నిర్వహించారు. పేద విద్యార్థులకు విద్య నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ట్రస్టు ఆధ్వర్యంలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో అందిస్తున్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ పల్లవ్, డాక్టర్ చైతన్య ప్రియ, డాక్టర్ సుకుమార్, డాక్టర్ ఆర్‌వి రఘునందన్ రోగులకు ఈ సందర్భంగా చికిత్సలు అందించారు. బీపీ, షుగర్, గుండె తదితర వాటికి ఉచితంగా టెస్టులు చేశారు. ముఖ్యంగా సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులకు బీపీ, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి ఒక నెలకు సరిపడ మందులను ఉచితంగా అందిస్తున్నారు. సంతనూతలపాడులో సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ శనగల వెంకటరమణ, ట్రస్టువైస్ ఛైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు ఎస్.మల్లారెడ్డి, కొప్పోలు శ్రీనివాసావు, ఆర్.జార్జి, జి.శివశంకర్, స్థానిక యూత్ నేత దుంపా వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌సీజీ.ఎమ్మెన్నార్ క్యాన్సర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మెహర్ కుమార్, హాస్పిటల్స్ పీఆర్‌ఓలు రజనీకాంత్, వెంకట్రావు, సతీష్ కుమార్, ఆయా హాస్పిటల్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్య మహిళలందరూ అక్షరాస్యులు కావాలి

**రాచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల నిరక్షరాస్య మహిళలందరూ అక్షరాస్యులు కావాలని ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. నిరక్షరాస్య మహిళలందరినీ అక్షరాస్యులు చేయాలని ప్రధాన సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టగా మండలంలోని జేపీ చెరువు, ఆకవీడు గ్రామాల్లో శనివారం రాత్రి నిర్వహించిన రాత్రిబడుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పొదుపు గ్రూపులో ఉన్న చదువుకున్న మహిళలు చదువుకొని వారికి స్వచ్ఛందంగా చదువు నేర్పించి కనీసం చదవడానికి రాయడానికి అవకాశం కల్పించాలన్నారు. కొంత సమయం చదివించడం, కొంత సమయం రాపించడం, మరికొంత సమయం గణితంకాలపై అవగాహన కల్పించడం చేస్తే నిరక్షరాస్య మహిళలు అక్షరాస్యులుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి 100 గంటలు సమయం కేటాయిస్తే సత్ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర నియోజకవర్గ సూపర్వైజర్ ఎస్ రవీంద్రనాథ్ రెడ్డి, వెలుగు ఏపిఎం కె నరేష్, వెలుగు సీసీలు కృష్ణయ్య, వెంకటయ్య, కార్యదర్శులు శివరామకృష్ణ, వీరగురుడు, ఆయా గ్రామాల ప్రజలు వివోఏలు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి : సీఐ వెంకట్రావు

**బల్లికురవ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** టీ20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాలలో యువకుల కదలికలపై కుటుంబ సభ్యులు దృష్టి సారించాలని సంతమాగులూరు సీఐ కాకుమాను వెంకట్రావు, బల్లికురవ ఎస్సై నాగరాజులు సూచించారు. క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ప్రభావంతో యువత బెట్టింగ్‌లకు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని, ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు ముగిసేంత వరకు యువకుల కదలికలపై ప్రత్యేక నిఘా అవసరమన్నారు. బెట్టింగ్‌లతో యువకులు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని, సర్కిల్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ కొనసాగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసు శాఖకు ఆ సమాచారాన్ని చేరవేయాలన్నారు. యువకులు తమ బాధ్యతను గుర్తెరిగి వ్యవహరించాలని, బెట్టింగ్ నిర్వాహకుల మాయలో పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# డిపో మేనేజర్‌గా నరసింహులు చేసిన సేవలు మరువలేనివి

**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మార్కాపురం డిపో మేనేజర్‌గా టి.నరసింహులు చేసిన సేవలు మరువలేనివని మార్కాపురం జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి సిహెచ్ జనార్దన్ రావు కొనియాడారు. మార్కాపురం జిల్లా మార్కాపురం డిపో మేనేజర్ టి.నరసింహులు ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఉద్యోగ విరమణ సభలో సిహెచ్ జనార్ధన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధిలో డిపో మేనేజర్ నరసింహులు తనదైన శైలిలో ప్రత్యేక చొరవ చూపించి మార్కాపురం డిపో అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. డిపో పరిధిలో తన దృష్టికి వచ్చిన ఏలాంటి సమస్యనైనా త్వరితగతిన పరిష్కరించేవారన్నారు. ఉద్యోగులతో స్నేహభావంతో వ్యవహరిస్తూ అత్యంత సన్నిహితంగా ఉండేవారన్నారు. అనంతరం నరసింహులును దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరెడ్డి నాగార్జునరెడ్డి మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మార్కాపురం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ డి.వి.కృష్ణారెడ్డి తనయుడు నాగార్జునరెడ్డి (44) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆదివారం ఉదయం నాగార్జునరెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి తండ్రి డి.వి.కృష్ణారెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో అన్నా రాంబాబు వెంట పలువురు వైఎస్సార్సీపి నాయకులు గొలమారి శ్రీనివాసరెడ్డి, షేక్ సలీం, బట్టగిరి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక అలంకరణలో గ్రామ దేవత అల్లూరి పోలేరమ్మ

**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** శ్రీ మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి స్వరూపిణిని అలంకరణలో స్థానిక తర్లుపాడు రోడ్డులో వెలసియున్న మార్కాపురం గ్రామ దేవత శ్రీ అల్లూరి పోలేరమ్మ ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు మార్కాపురం పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అమ్మవారికి గులాబీల పారాయణం

**కందుకూరు పిబ్రవరి 8,ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో వెంచేసి ఉన్న కామాక్షితాయి అమ్మవారికి ఆదివారం లక్ష గులాబీలతో లలిత సహస్రనామపారాయణ కార్యక్రమం నిర్వహించారు. నేత్రానందంగా జరిగిన ఈ కార్యక్రమంలో గంగవరపు నాగమణి కాకర్ల రమాదేవి పర్యవేక్షణలో మన్నేపల్లి విజయలక్ష్మి,వెల్లటూరు విజయలక్ష్మి, అనంతరాజు వీణా దేవి అన్నలూరు సీతారావమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు

# ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడం కోసం ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐద్వా సంతనూతలపాడు మండల కార్యదర్శి ఎన్.మాలతి కోరారు. సంతనూతలపాడు శాంతినగర్‌లో సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి మాట్లాడుతూ ఉపాధి హామీ పాత చట్టాన్ని పునరుద్ధరించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకి రూ.600లు వేతనం ఇవ్వాలని ఆమె కోరారు. కార్మిక వర్గం పోరాడి అనేక త్యాగాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు ఉన్న హక్కులను కాల రాస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్‌లు బడా వ్యాపార వేత్తలకు లాభాలు, అధికారాలు కట్టబెట్టడం జరుగుతున్నట్లు మాలతి ఆరోపించారు. ఈ లేబర్ కోడ్‌లను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వ్యతిరేకిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు టి.మౌనిక, శోభారాణి, శాంతి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఒంగోలులోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఆదివారం నాడు విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్, డైరీని సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చెక్క సుబ్బరాయుడు, ఒంగోలు విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జునరావు, విశ్వహిందూ పరిషత్ నాయకులు వేమూరి వెంకట శేషారావు తదితరులు ఆవిష్కరించారు. ప్రపంచంలో ఉన్న హిందులందరూ కలిసిమెలిసి జీవించాలని విశ్వహిందూ పరిషత్ లక్ష్యమని సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చెక్క సుబ్బరాయుడు, ఒంగోలు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జునరావులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈమని బలరాం, సోమా సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పతి సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు

**గిద్దలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** గిద్దలూరు నుండి మార్కాపురం కలక్టరేట్ పిజిఆర్ఎస్‌కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటలకు గిద్దలూరు బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు గిద్దలూరు డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటలకు గిద్దలూరు బస్టాండ్ నుండి బస్సు బయలు దేరుతుందని, మార్కాపురం కలెక్టరేట్ నుండి మధ్యాహ్నం 2:00గంటలకు గిద్దలూరుకు వచ్చే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ అమాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన

**గిద్దలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని షాది ఖానాలో ఆదివారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఈగల్ (ఐ) ఛైర్మన్ డాక్టర్ రఫీ ఆధ్వర్యంలో నంద్యాల విష్ణ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి గిద్దలూరు పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారని, దాదాపు 500 మందికి పైగా ప్రజలు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులచే బీపీ, షుగర్, ఈసీజీ, ఎముకల సాంద్రత (బోన్ డెన్సిటీ), పీఎఫ్‌టీ, కంటి పరీక్షలు సమగ్రంగా నిర్వహించడం జరిగిందని, వ్యాధులు గుర్తించిన వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని స్థానికులు నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా డాక్టరు రఫీ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు.

# వాహన చోదకులు నిబంధనలు పాటించాలి

## -అర్బన్ ఎస్సై బొలగాని జగన్మోహనరావు

**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** వాహనదారులు, వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్బన్ ఎస్సై బొలగాని జగన్మోహనరావు కోరారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఆదివారం వాహనాల ప్రత్యేక తనిఖీ



నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనం నడిపే వ్యక్తులకు సంబంధిత లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అదే విధంగా వాహనానికి సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. తనిఖీ అధికారులు అడిగినప్పుడు వాటిని చూపించి, పోలీసులకు సహకరించాలన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని కోరారు. మైనర్లు వాహనాలను నడిపినట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అతి వేగము, సామర్థ్యానికి మించి ప్రయాణించడం అనేవి చట్టరీత్యా నేరమన్నారు. కొంత మంది వాహనాలపై నంబరు స్థానంలో రాజకీయ నాయకుల ఫోటోలు, సినిమా హీరోల ఫోటోలు, తదితరాలను ముద్రించి చట్టవిరుద్ధంగా తిరుగుతున్నారన్నారు. ఇలాంటి వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు భద్రతా సూచనలు పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చన్నారు. తద్వారా ప్రశాంతంగా గమ్య స్థానాలకు చేరేందుకు అవకాశం ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సరఫరా పునరుద్ధరణ

**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** నిడుబ్రోలు టిడ్కో ఇళ్ళ సముదాయం వద్ద తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ విషయాన్ని స్థానికులు మునిసిపల్ కమీషనర్‌కు విన్నవించారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు సంఘటనా స్థలానికి వెళ్ళి మంచినీటి సరఫరాలో కలిగిన అంతరాయాన్ని పసిగట్టి హుటాహుటిన మరమ్మత్తులు చేయించి తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కమిషనర్ స్పందించిన తీరుకు సంబంధిత టిడ్కో గృహ సముదాయంలోని యజమానులు, కుటుంబాల వారు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోతురాజు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ సేవే-మాధవ సేవ

## -ఇన్నర్‌వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ కె.స్వర్ణలత


**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** మానవ సేవే-మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఇన్నర్‌వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ కె.స్వర్ణలత అన్నారు. స్థానిక ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలోని చైల్డ్



హోమ్‌లోని అనాథలకు నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ అవసరార్థులను ఆదుకోవడంలోనే నిజమైన సేవ ఉందన్నారు. ఆకలిగా ఉన్నవాడికి పట్టెడన్నం పెట్టాలన్నారు. అనాథలను, అభాగ్యులను ఆదుకోవడం మానవ ధర్మమన్నారు. చైల్డ్ హోమ్ నిర్వాహకులు ఎంతో మంచి ఆశయం ఇన్నాళ్ళ వారి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించేవిధంగా ఆలోచన చేయాలన్నారు. చైల్డ్ హోమ్‌కు రూ.30వేల విలువ చేసే బియ్యం, కందిపప్పు, తదితర నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నగరాజకుమారి, ఎం.రాధిక, పిడిపి కొత్తమాసు పద్మజ, కవిత, సరోజిని, కొమ్మూరు దుర్గారాణి తదితరులున్నారు.

# చలమశెట్టికి పితృ వియోగం

**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** నిడుబ్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ చలమశెట్టి సీతారామయ్య తండ్రి చలమశెట్టి వీర రాఘవయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు జడవల్లి వెళ్ళి వీరరాఘవయ్య మృతదేహంపై పుష్పమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సీతారామయ్యను పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. వీర రాఘవయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు. రాఘవయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాదల వెంకటేశ్వరరావు, బొర్రా రామారావు, బండ్లమూడి బాబూరావు, గణిశెట్టి రామకృష్ణ, సముద్రాల ఆశీర్వాదం, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహేంద్ర(మేదరి)సంఘం అధ్యక్షునిగా కొండా శ్రీనివాసరావు

**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** పొన్నూరు మహేంద్ర(మేదరి)సంఘం అధ్యక్షుడిగా కొండా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ



సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండా శ్రీనివాసరావు, కార్యదర్శిగా నందికట్ల పాండురంగారావు, కోశాధికారిగా సూదేపల్లి నాగేశ్వరరావు, ప్రచారకార్యదర్శిగా కొండా నరేంద్ర ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అంటే తన బాధ్యతను మరింత పెంచినట్లుగా భావిస్తున్నా న్నారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతన కమిటి సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మైలపల్లి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి కనికరం యోగేష్, కోశాధికారి నందికట్ల విరిల్‌బాబు తదితరులు పాల్గొని నూతన కమిటిని అభినందించారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం

## -వైకాపా ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్



**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు అందరం కలిసి శక్తివంచన లేకుండా బలోపేతం చేద్దామని నియోజకవర్గ ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ పిలుపునిచ్చారు. స్థానిక 8వ వార్డులో ఆదివారం వార్డు పార్టీ అనుబంధ విభాగాల కమిటి ఎన్నికకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు 15నుండి20మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ నాజర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్ళీ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఉందని, కూటమి వైఫల్యాలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ వైకాపా పట్టణ మహిళా అధ్యక్షురాలు మూకిరి అనీలాకుమారి, జాకబ్‌పాల్, ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ గంగానమ్మ అమ్మవారి కొలుపులు

**కొల్లిపర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని దావులూరులో ఆదివారం శ్రీ గంగానమ్మ అమ్మవారి కొలుపులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. పెద్దలు, మహిళలు, పిల్లలు మెడలో గారెలు, బూరెల దండలు ధరించి మొలకెత్తిన గింజల



మూకుళ్ళను అడుగులు మడుగులు పాటిస్తూ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని




సుఖసంతోషాల నివ్వాలని పూజలు చేశారు. మహిళలు పొంగళ్ళను నివేదించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొల్లిపర ఎస్ఐ ఎన్.సి. ప్రసాద్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# తుళ్ళూరు దంపతుల వర్ధంతి

## బిసి నేతలఘన నివాళి

**తెనాలి టౌన్, ఫిబ్రవరి8, (ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో ప్రసిద్ధి చెందిన, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మి పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వైకుంఠపురం, వ్యవస్థాపక ధర్మకర్త, గంగానమ్మపేట లోని బాలాజీ లాడ్జి అధినేత, దివంగత తుళ్ళూరు నరసింహారావు గౌడ్ 40వ వర్ధంతి సందర్భంగా మరియు ఆయన



సతీమణి తుళ్ళూరు ఆదిలక్ష్మమ్మ 18వ వర్ధంతి సందర్భంగా, ఆదివారం బాలాజీ లాడ్జి వద్ద ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి, నాదెండ్ల మనోహర్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుళ్ళూరు జగన్మోహన్ రావు, తుళ్ళూరు శ్రీనివాసరావు, తుళ్ళూరు మాధవరావు, తుళ్ళూరు వివేకానంద, తుళ్ళూరు ఉదయ్ భాస్కరరావు, కేసన శంకర్రావు, కందుల సాంబశివరావు గౌడ్, కందుల వేణు వర్ధన్, వాకా రామ్ గోపాల్ గౌడ్, వీరంకి రంగారావు, మెకరాల రాము గౌడ్, బెల్లంకొండ సురేష్ గౌడ్, యేమినేని కోటేశ్వరరావు గౌడ్, గుంటూరు కోటేశ్వర రావు, అనంత లక్ష్మీనారాయణ, కుంభం బాలాజీ, మొహమ్మద్ ఖుద్దూస్, అన్నం పిన్నారావు తదితరులు, గౌడ సంఘం, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మిశ్రమ ఫలితాలను ఇస్తున్న బడ్జెట్

**గుంటూరు విద్య ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** దేశ దీర్ఘకాలిక ప్రయోజనాన్ని కాపాడే విధంగా 2026 కేంద్ర బడ్జెట్ ఉందని ఆర్థికవేత్త, హిందూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక నలంద నగర్ లోని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వారు ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని రాజశేఖర్ ప్రసంగించారు. సభకు క్లబ్ అధ్యక్షులు నంబూరు రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. డాక్టర్




రాజశేఖర్ ప్రసంగిస్తూ మూలధన వ్యయం పెంచడం, తయారీ రంగానికి ఊతమిచ్చే విధంగా రవాణా సౌకర్యాలను పెంచడం, ఎగుమతుల విస్తరణకు దిగుమతుల తగ్గింపుకు చర్యలు తీసుకోవడం ఉదాహరణ అన్నారు. ఇదే సమయంలో వి బి జి రామ్ జి పథకానికి కేంద్రం నిధులు తగ్గించడం, మెడికల్ టూరిజం ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం, విద్యా వైద్య రంగంలో మార్పులకు ఐదు నుంచి పది సంవత్సరాల కాల పరిమితిని పెట్టడం వంటి చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వవని అన్నారు. వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు లేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కనుమర్లపూడి రవి కిరణ్, సీనియర్ సభ్యులు పి డి జి, వడ్లమాని రవి, కొప్పర్తి రమేష్, కేబీవీ ప్రసాద్, పి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న వారిపై విమర్శలు తగదు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న గల్లా మాధవి ,పేమ్మసాని చంద్రశేఖర్ ల పై వైసీపీ మహిళా నాయకురాలు రోజా విమర్శలు చేయటం తగదని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు .పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఏసుబాబు మాదిగ మాట్లాడారు. వైసిపి హయాంలో గుంటూరు నగరానికి గాని పార్లమెంటు నియోజకవర్గానికి గాని అభివృద్ధి పరంగా వారి చేసింది ఏమీ లేదని కూటమి ప్రభుత్వం0 అభివృద్ధి పనులు చేస్తూ ఉంటే ఓర్వలేక రోజా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఏసుబాబు మాదిగ ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన రోజా కూటమి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని ఇలాంటి వ్యాఖ్యలు ఏమాత్రం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. గతంలో ఒక పోలీస్ అధికారి దగ్గర ఆమె మాట్లాడుతూ మేము ఎస్సీలను కాదు మమ్మల్ని ముట్టుకోవచ్చని పేర్కొనటం ఆమెకు ఏ మేరకు ఎస్సీల పట్ల కుల వివక్షత ఎంత ఉందో అర్థమవుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా ఏసుబాబు బాబు మాదిగ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం హయాములో గుంటూరు నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని అలా అభివృద్ధి చేస్తున్న ప్రజాప్రతినిధులపై రోజా విమర్శలు చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు.

# తిరుమల అపచారాలకు జగన్,చంద్రబాబు ఇద్దరూ బాధ్యులే

**-కల్తీ నెయ్యిపై రాజకీయ లబ్ధి కోసమే**
**-టిటిడి డెయిరీతోనే శాశ్వత పరిష్కారం**
**- వెయ్యి గోవులిస్తానన్నా ప్రభుత్వంలో చలనం లేదు**
**బోడె రామచంద్రయాదవ్**

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఒకప్పుడు వైభవం, ఉత్సవాల గురించి మాట్లాడుకునే తిరుమల క్షేత్రం, నేడు అవినీతి, అపచారాలు, రాజకీయాల గురించి మాట్లాడాల్సి రావడం కోట్లాది మంది హిందువుల మనోవేదనకు కారణమవుతోందని భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని తీవ్ర ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా, నిజమైన దోషులపై చర్యలు తీసుకోకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ అంశాన్ని వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వంలో తిరుమలలో సర్వం తానై వ్యవహరించిన నాటి అదనపు ఇవో ధర్మారెడ్డి పాత్రపై ఇప్పటివరకు ఎందుకు విచారణ జరపలేదని



రామచంద్రయాదవ్ ప్రశ్నించారు. గత పాలకమండలిని సైతం లెక్కచేయకుండా వ్యవహరించిన ధర్మారెడ్డిని వదిలేసి, చిన్నచిన్న ఉద్యోగులను బలి చేస్తూ చేతులు దులుపుకోవడం చంద్రబాబు ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమన్నారు. తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, లడ్డూ అంశాన్ని నాన్చుతూ భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని రామచంద్రయాదవ్ ఆరోపించారు. కల్తీ నెయ్యి వంటి అపచారాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, టెండర్లు, కాంట్రాక్టులు కాదని, టీటీడీ ఆధ్వర్యంలో సొంతంగా డెయిరీ ఫామ్ ఏర్పాటు చేయడమే ఏకైక శాశ్వత పరిష్కారమని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. తాను పుంగనూరు నుండి తిరుమలకు పాదయాత్ర చేసి మరీ ఈ విషయాన్ని ప్రభుత్వానికి సూచించానని, టీటీడీ డైరీ ఏర్పాటుకు ముందుకు వస్తే, దాతల సహకారంతో లక్ష గోవులను, తన సొంత 22 ఎకరాల మామిడి తోటను ఉచితంగా ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.

టీటీడీ డెయిరీ ఏర్పాటు కేవలం నెయ్యి కోసమే కాదని, ఇదొక బహుళ ప్రయోజన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు స్వచ్ఛమైన నెయ్యి, పాలు, పెరుగు అందించవచ్చని, పదివేల మందికి పైగా గోపాలకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. అంతేకాకుండా, గోవుల పేడ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి తిరుమల అవసరాలు తీర్చుకోవచ్చని, దీనికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా అందించామని గుర్తుచేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా, తిరుమలను సొంత జాగీరులా భావించి, తమకు కావాల్సిన ఏజెంట్లను నియమించుకోవడం పరిపాటిగా మారిందని రామచంద్రయాదవ్ అన్నారు. గత ప్రభుత్వంలో ధర్మారెడ్డి అయితే, నేటి ప్రభుత్వంలో వెంకయ్య చౌదరి వంటి వారిని పెట్టుకుని దర్శనాలు, వ్యాపారాలు, అక్రమాలకు తిరుమలను స్థావరంగా మార్చుతున్నారని ఆరోపించారు. ఈ కల్తీ నెయ్యి అపచారానికి గత, ప్రస్తుత ప్రభుత్వాల అధినేతలైన ఇద్దరు నూటికి నూరు శాతం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# దాతల సహకారముతో ప్రత్యేక టిక్కెట్ కౌంటరు ఏర్పాటు

**గుంటూరు వెస్ట్ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు రాహుకేతు పూజ మండపము వద్ద భక్తుల సౌకర్యార్థము ప్రత్యేక టిక్కెట్ కౌంటరును దాతల సహకారముతో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. పెదకాకాని గ్రామ వాస్తవ్యులు కౌశో పంది సీతారామయ్య ధ్రూప కనకమ్మ గార్ల కుమారుడు వెంకటశేషగిరావు ధవెంకటేశ్వరమ్మ వీరి కుమారుడు హేమంత్ వెంకటసాయి కుమార్ ఆదివారము ఉదయం లక్ష రూపాయలు విలువ చేయు ఐరన్ కౌంటరును అందజేసినట్లు తెలిపారు. పై కార్యక్రమములో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, మాజీ పాలకమండలి ఛైర్మన్ దర్శిభాస్కర్, ఉపసర్పంచ్ వలివేటి మురళీకృష్ణ స్థానిక పెద్దలు క్రోసూరు పూర్ణచంద్రరావు, దాత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నిత్య అన్నదానమునకు రూ. 50,000/లు విరాళము**

పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి నిత్య అన్నదాన పథకమునకు కృష్ణాజిల్లా, గన్నవరం, సూరంపల్లి వాస్తవ్యులు బెజవాడ కోటేశ్వరరావు రాధ వెంకాయమ్మ దంపతులు ఆదివారము ఉదయం నిత్య అన్న ప్రసాద పథకమునకు రూ. 50,000/లు విరాళముగా అందించినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శనము, ఆలయ అర్చకస్వాములు, వేదపండితులచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, దివ్య ప్రసాదము లడ్డు, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని



లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహకారములు అందిచవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# మండలాభివృద్ధికి అన్ని పార్టీల నేతలు సహకరించాలి : ఎంపీపీ చిలక రాజ్యం

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలాభివృద్ధికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులైన సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఎంపీపీ చిలక రాజ్యం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం




ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం గం.11:30ని.లకు ప్రారంభం కావలసిన సమావేశం మధ్యాహ్నం గం.12:20కు ప్రారంభమైంది. వ్యవసాయ, విద్య, వెటర్నరీ, ఐసిడిఎస్, రెవిన్యూ, తదితర శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ కార్యాలయ భవనం సర్వేనెంబర్ 214 లో నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసే నిమిత్తం సభ్యులు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. మీటింగ్ జరుగుతున్న క్రమంలో కొన్ని శాఖల అధికారులు ఆలస్యంగా రావడం జరిగింది. ఈ సమావేశానికి వైసీపీ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు హాజరు కాలేదు. టిడిపి ఎంపిటిసి సభ్యులతోనే సమావేశం నిర్వహించారు. గత నాలుగు సమావేశాలకు నుండి ఆబ్కారీ శాఖ, రహదారులు, భవనాలు శాఖ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ (డ్రైనేజ్), జెడ్పి ఏఈ, శాఖలకు సంబంధించిన అధికారులు హాజరుకావటం లేదు. హాజరుకాని అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు ఉదాసీనంగా ఉండడంతోనే క్రిందిస్థాయి సిబ్బంది కూడా ఇలాంటి సమావేశాలకు హాజరు కావడంలేదని మిగిలిన అధికారుల్లో వ్యక్తం అవుతుంది. కార్యక్రమంలో సర్పంచ్ లు దారా వెంకట్రావు (అనంతవరప్పాడు), మేదరమెట్ల శివశంకర్ (కాట్రపాడు), పాతూరు శివపార్వతి (లేమల్లెపాడు), ఎంపీటీసీ సభ్యులు గోగినేని కళ్యాణ్ చక్రవర్తి (ముట్లూరు1), కోసూరి నాగరాజుకుమారి (లేమల్లెపాడు), ఉప్పుటూరి సుజాత(వింజనంపాడు), భీమినేని కోటేశ్వరరావు (వట్టిచెరుకూరు), అధికారులు ఎంపీడీవో రమేష్ బాబు, తహసిల్దార్ క్షమారాణి, ఎంఈఓ సత్యనారాయణమూర్తి, పిఆర్ ఏఈ కిషోర్ బాబు, ఎలక్ట్రికల్ ఏఈ రవితేజ, డాక్టర్ సరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాధవి చిన్నమ్మాయి, పశువైద్యాధికారులు కోటేశ్వరమ్మ, హౌసింగ్ ఏఈ బాబురావు, వ్యవసాయాధికారి సునీత, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు. 17 మంది సర్పంచులకు గాను నలుగురు మాత్రమే హాజరయ్యారు. 13 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను ఆరుగురు ఎంపిటిసి సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశం సర్పంచులకు ఆఖరి సమావేశంగా తెలిపారు. ఈ సమావేశానికైనా పూర్తిస్థాయిలో సర్పంచులు హాజరవుతారని అందరూ ఎదురుచూసినా నలుగురు సర్పంచులు మాత్రమే హాజరై మామ అనిపించారు. ఆదివారం కావడంతో కొన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఈరోజు నిర్వహించాల్సి వస్తుందని సంబంధిత శాఖాధికారులు తెలిపారు. ఏది ఏమైనా సమావేశం ఎలాంటి ప్రశ్నలు లేకుండానే ప్రశాంతంగా ముగిసింది.

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్ట్‌లో వ్యవస్థాపక విద్యా భాగస్వామిగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిఅమరావతి క్వాంటం వ్యాలీఖి ప్రాజెక్ట్‌లో ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ వ్యవస్థాపక విద్యా భాగస్వామిగా చేరింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా దేశంలోనే మొట్టమొదటి, ప్రపంచంలో నాలుగోదైన క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం (ల్నీగీ) కుదిరింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీఏపీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ప్రేమ్ కుమార్, డీన్‌రీసెర్చ్ డాక్టర్ రంజిత్ థాపా, అకడమిక్స్ డీన్ డాక్టర్ వినాయక్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఆర్ఎం వర్సిటీ లో ఏర్పాటు చేయబోయే క్వాంటమ్ రిఫరెన్స్ సెంటర్ రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ వేదికగా నిలుస్తుంది. స్టార్టప్‌లు, పరిశోధకులు మరియు పరిశ్రమలు తమ క్వాంటం కంప్యూటింగ్ భాగాలను పరీక్షించడానికి, వాటి పనితీరును అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

**క్వాంటం ఇన్‌స్టిట్యూట్....**

క్వాంటం శాస్త్ర సాంకేతికతలలో పరిశోధన, బోధన మరియు శిక్షణను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా ఒక క్వాంటం ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇందులో ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు మ్యాథమెటిక్స్ విభాగాలు సమన్వయంతో పని చేస్తాయి. అంతేకాకుండా విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్, కమ్యూని కేషన్ మరియు మెటీరియల్స్ వంటి రంగాలలో హ్యాండ్స్ ఆన్ లాబో ంటరీస్, ఇంటర్న్‌షిప్‌లు మరియు స్టార్టప్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందిస్తారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ, "క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ స్థాపన అనేది పరిశోధనలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఖిమేడ్ ఇన్ ఇండియాఖి క్వాంటం కంప్యూటర్లు మరియు అప్లికేషన్‌లను అభివృద్ధి చేసేలా భవిష్యత్తు శాస్త్రవేత్తలను, ఇంజనీర్లను తయారు చేయడమే మా లక్ష్యం. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా ధన్యవాదాలు అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా మన రాష్ట్రం రాబోయే రోజుల్లో డీప్‌టెక్నాలజీ ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా మారుతుందని, క్వాంటం సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో మన దేశం ప్రపంచ నాయకుడిగా ఎదుగుతుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.



# అనారోగ్యంతో మృతి చెందిన పోలీసు కానిస్టేబుల్



**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన కొత్తపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అబ్దుల్ ఉస్మాన్ పార్థివ దేహానికి జిల్లా పోలీసు అధికారులు ఘన నివాళులు అర్పించారు. శనివారం రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అబ్దుల్ ఉస్మాన్ మరణించారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ విషాదకర వార్త తెలుసుకున్న గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ.1,00,000/ ఆర్థిక సహాయం అందజేయాలని ఆదేశించారు. అలాగే, మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ నాయకత్వంలో, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, లాలాపేట సీఐ శివ ప్రసాద్ (జిల్లా పోలీస్ అసోసియేషన్ సెక్రటరీ), కొత్తపేట ఎస్సై రమేష్, జిల్లా పోలీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏఎస్ఐ కరుణాకర్ తదితరులు కలిసి, పొన్నూరు రోడ్డులోని గోలుసు కొండలరావు నగర్‌లో ఉన్న మృత కానిస్టేబుల్ అబ్దుల్ ఉస్మాన్ నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. తదనంతరం ఈస్ట్ డీఎస్పీ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు మొత్తం రూ.1,00,000/ నగదును అందజేశారు.(మట్టి ఖర్చులు - రూ.25,000/, విడో ఫండ్ - రూ.25,000/, ఫ్లాగ్ ఫండ్ - రూ.50,000/)అదనంగా కొత్తపేట పోలీస్ స్టేషన్ తరపున సీఐ వీరయ్య చౌదరి రూ.10,000/ నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు అబ్దుల్ ఉస్మాన్ 1991 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా సేవలో చేరి, అప్పటి నుండి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించారు. ఆయన సేవలను జిల్లా పోలీసులు స్మరించుకుంటూ, పార్థివ దేహానికి గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు.

9-2pg10exHV 12 VJA_9-2pg10exHV.qxd 08/Feb/26 10:53 PM Page 1



# ఉత్కంఠ పోరులో ఇంగ్లండ్ హ్యాట్రిక్

## పసికూన నేపాల్ విశ్వరూపం



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టుకు నేపాల్ చుక్కలు చూపించింది. పసికూన నేపాల్ అద్భుత పోరాట పటిమను కనబరిచినప్పటికీ, చివరి బంతి వరకు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ కేవలం 4 పరుగుల తేడాతో గట్టెక్కింది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్ 185 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నేపాల్ 20 ఓవర్లలో 180/6 పరుగులు చేసింది. సామ్ కరన్ ఆఖరి ఓవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి ఇంగ్లాండ్‌ను పరాభవం నుంచి కాపాడాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్‌కు ఆరంభంలోనే నేపాల్ బౌలర్లు షాకిచ్చారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (1) త్వరగానే ఔట్ కాగా, కెప్టెన్ జోస్ బట్లర్ (26) కాసేపు మెరిసి వెనుదిరిగాడు. 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ఇంగ్లాండ్‌ను జాకబ్ బెథెల్(55), హ్యారీ బ్రూక్(53) అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. చివర్లో విల్ జాక్స్ 39 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. అనంతరం 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ ఏమాత్రం బెదరలేదు. ఓపెనర్ కుశాల్ భుర్తెల్ (29) జోఫ్రా ఆర్చర్ ఓవర్‌లో వరుసగా 3 ఫోర్లు బాది ఇంగ్లాండ్‌కు హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ రోహిత్ పౌడెల్ (39), దిపేంద్ర సింగ్ ఐరీ (44) ఇంగ్లాండ్ స్పిన్నర్లను ఉతికి ఆరేశారు. అదిల్ రషీద్ వేసిన ఒకే ఓవర్‌లో 19 పరుగులతో అద్భుత ప్రదర్శన చేశాడు. చివరి 3 ఓవర్లలో నేపాల్ విజయానికి 38 పరుగులు అవసరమైన దశలో లోకేష్ బామ్ సిక్స ర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో సమీ కరణం చివరి ఓవర్‌లో 10 పరుగులకు చేరుకుంది. సామ్ కరన్ వేసిన ఆఖరి ఓవర్‌లో మొదటి 5 బంతులు కట్టుది ట్టంగా పడ్డాయి. చివరి బంతికి 6 పరు గులు అవసరం కాగా, లోకేష్ కేవలం ఒక్క పరుగు మాత్రమే తీయగలిగాడు. ఫలితంగా నేపాల్ 180 పరుగుల వద్ద నిలిచిపోవడంతో ఇంగ్లాండ్ అతికష్టం మీద విజయాన్ని అందుకుంది.








# డేవిస్ కప్‌లో దక్షిణేశ్వర్ విజయం

**న్యూఢిల్లీ:** డేవిస్ కప్ 2026లో భారత్‌కు చెందిన దక్షిణేశ్వర్ సురేష్ ప్రపంచ ర్యాంకర్‌ను ఓడించాడు. 2026 డేవిస్ కప్ క్వాలిఫైయర్స్ టైను భారత్ సమం చేయడంలో సహాయపడటానికి దక్షిణేశ్వర్ ప్రపంచ 88వ ర్యాంకర్ జెస్పర్ డి జోంగ్‌పై 6-4, 7-5 తేడాతో చిరస్మరణీయ విజయం సాధించాడు. ప్రపంచ ర్యాంక్‌లో 465వ స్థానంలో ఉన్న సురేష్‌కు ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థిని ఓడించడానికి కేవలం ఒక గంటా 28 నిమిషాలు మాత్రమే పట్టింది. అలాగే తొలి సింగిల్స్ మ్యాచ్‌లో ప్రపంచ 162వ ర్యాంకర్ గై డెన్ ఔడెన్ చేతిలో అనుభవజ్ఞుడైన సుమిత్ నాగల్ 0-6, 6-4, 3-6 తేడాతో ఓడిపోయిన తర్వాత, దక్షిణేశ్వర్ విజయాన్ని తన భుజంపై వేసుకున్నాడు. రెండవ సెట్ మరోసారి ఇద్దరు ఆటగాళ్ల మధ్య గట్టిపోటీ ఎదురైంది. తర్వాత దక్షిణ 12వ మరియు చివరి గేమ్‌లో విజయం సాధించి మ్యాచ్‌ను ముగించాడు. అతని విజయం భారతదేశం 11తో టైను సమం చేయడంలో సహాయపడింది.




## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో

# పూజ జాతీయ రికార్డ్

**న్యూఢిల్లీ:** ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2026లో భారత్ అద్భుతమైన వరుస ప్రదర్శనలు ఇచ్చింది. రికార్డు స్థాయిలో జంప్ చేయడంతో పాటు, వివిధ విభాగాలలో బహుళ వ్యక్తి గత ఉత్తమ ప్రదర్శనల ద్వారా ఆదివారం భారత్ అథ్లెట్లు రాణించారు. ప్రధానంగా హైజంపర్ పూజా సింగ్ 1.87 మీటర్లు దూకి 22 ఏళ్ల ఇండోర్ జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. దీంతో పూజ హైజంప్ ఈవెంట్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అంతకుముందు, మహిళల లాంగ్ జంప్ ఫైనల్‌లో ఆంసీ సోజన్ కూడా కాంస్యం గెలుచుకుంది. సోజన్ 6.21 మీటర్లు దూకి మూడవ స్థానంలో నిలిచి, ఈ ఛాంపియన్‌షిప్‌లో తన మొదటి పతకాన్ని సాధించింది. పోటీ సమయంలో కంబైన్డ్ ఈవెంట్స్ అథ్లెట్ తేజస్విన్ శంకర్ మరో వ్యక్తిగత మైలురాయిని సృష్టించాడు. పోల్ వాల్ట్‌లో జీవితకాలపు అత్యుత్తమ 4.20 మీటర్లను నమోదు చేశాడు. ఈ ఈవెంట్ అతని బలహీనమైన విభాగాలలో ఒకటి అయినప్పటికీ, శంకర్ 673 పాయింట్లు సాధించి సంయుక్తంగా నాల్గవ స్థానంలో నిలిచాడు. దీంతో అతని మొత్తం స్కోరు 5163 పాయింట్లకు పెరిగింది, ఫలితంగా ఒక ఈవెంట్ మిగిలి ఉండగానే అతన్ని మొత్తం స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిపింది. భారతదేశం తరపున కొత్త జాతీయ రికార్డును లక్ష్యంగా చేసుకుని, పురుషుల ఇండోర్ హెప్టాథ్లాన్ యొక్క చివరి ఈవెంట్‌గా అతను ఆ రోజు తర్వాత 1000 మీటర్లలో పోటీ పడనున్నాడు. ట్రాక్‌లో, మోమిత మోండల్ మహిళల 60 మీటర్ల హర్డిల్స్ ఫైనల్‌కు అర్హత సాధించింది, హీట్స్‌లో ఆమె వ్యక్తిగత ఉత్తమ సమయం 8.34 సెకన్లు. అలాగే ప్రజ్ఞాన్ సాహు తన హీట్స్‌లో 8.46 సెకన్ల సమయంతో ఐదవ స్థానంలో నిలిచి అర్హత సాధించలేకపోయింది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# అర్జున్, ఎలావెనిల్ జోడీకి స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో స్వర్ణం గెలుచుకున్న భారత జోడీ అర్జున్ బాబుటా-ఎలావెనిల్ వలరివన్ ప్రపంచ రికార్డుతో పాటు, ఆసియా ఛాంపియన్‌షిప్ రికార్డును కూడా నెలకొల్పారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన ఈ టోర్నీలో అర్జున్-ఎలావెనిల్ కలిసి ఫైనల్‌లో 505 పాయింట్లు సాధించి ఆసియా టైటిల్‌ను విజయవంతంగా నిలబెట్టుకున్నారు. వారు కొరియా రిపబ్లిక్‌కు చెందిన కిమ్ వూరిమ్-క్వాన్ యుంజి (501 పాయింట్లు) మరియు జపాన్‌కు చెందిన నవోయా ఒకాడా-మిసాకి నోబాటా (437.9 పాయింట్లు) కంటే ముందున్నారు. ప్రారంభం నుంచే భారత జంట ఆధిక్యంలో కొనసాగుతూ, రెండో సిరీస్ ముగిసే సమయానికి 211 పాయింట్లతో జపాన్ జంట కంటే 2.4 పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. వరుసగా మూడో స్థానంలో నిలిచిన భారత జంట 315.8 పాయింట్లు (రౌండ్ 3 తర్వాత), 358.4 పాయింట్లు (రౌండ్ 4 తర్వాత) మరియు 400.2 పాయింట్లు (రౌండ్ 5 తర్వాత) సాధించి అగ్రస్థానంలో నిలిచింది. జూనియర్ ఈవెంట్‌లో, శాంభవి శ్రవణ్ క్షీర్‌సాగర్, హిమాన్షు 502.4 ఆసియా జూనియర్ రికార్డుతో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఇక కజకిస్తాన్, మాల్దీవులు వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నాయి.

# ఛాంపియన్‌గా భారత్ మహిళలు

## 4-0తో బంగ్లాదేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** శాప్ మహిళల ఛాంపియన్-2026గా భారత్ నిలిచింది. నేపాల్‌లో జరిగిన శాప్ అండర్ 19 మహిళల టైటిల్‌ను 4-0 తేడాతో గెలుచుకున్న భారత్ బంగ్లాదేశ్‌పై ఆధిపత్య ప్రదర్శనను ప్రదర్శించింది. భారత్ జట్టులోని జులాన్ నోంగ్‌మైతెమ్ 42 వ నిముషం, ఎలిజబెత్ లక్రా (63), పెర్ల్ ఫెర్నాండెజ్ (68), అన్విత రఘురామన్ (83) గోల్ చేసి విజతీరాలను చేర్చారు. భారత కెప్టెన్ జులాన్ నోంగ్మైథెన్, ప్రీతికా బర్మాన్ నుండి పాస్ అందుకొని నెట్‌లోకి గోల్ చేయడం ద్వారా స్కోరింగ్‌ను ప్రారంభించింది. బిల్డ్‌అప్‌లో బార్మాన్ తరపున క్రాస్ అందించిన అల్వా దేవి సెంజామ్, చివరి మూడవ బంతిలో పెనాల్టీ లభించింది. ఎలిజబెద్ లక్రా 2-0తో ఆధిక్యాన్ని సాధించింది. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్ భారత్‌పై ఒత్తిడి తెచ్చినా దాన్ని అధిగమించి 3వ గోల్‌ను కనుగొంది. టోర్నమెంట్‌లో రెండవ అత్యధిక గోల్ స్కోరర్ అయిన పెర్ల్ ఫెర్నాండెజ్, నాలుగు స్ట్రైక్‌లతో, గోల్ కీపర్ ఎంస్ట ఇయర్జాన్ బేగం నుండి బంతిని నెట్‌లోకి టక్ చేసింది. దీంతో బంగ్లాదేశ్ గోల్ కోసం ప్రయత్నించినా కానీ భారత్ దాన్ని నిలువరించి ఆలస్యంగా మరో గోల్ వైపు దృష్టిసారించింది. తద్వారా సమయం ముగిసే ఏడు నిమిషాలకు స్కోరు 4-0కి చేరుకుని విజయం సాధించింది.









# న్యూజిలాండ్ అద్భుత విజయం

## టీ20 ప్రపంచ కప్‌లో 5 వికెట్లు తేడాతో అఫ్ఘానిస్థాన్ ఓటమి


**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 5 వికెట్లు తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఆఫ్ఘన్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని కివీస్ వేటగాళ్లు రికార్డు స్థాయిలో ఛేదించారు. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠ భరిత పోరులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్‌కు కివీస్ బౌలర్లు ఆరంభంలోనే షాకిచ్చారు. ఇన్నింగ్స్ నిలకడగా సాగుతున్న సమయంలో ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (27), ఇబ్రహీం జద్రాన్ (10) స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరారు. పవర్‌ప్లే ముగిసే సమయానికి ఆఫ్ఘన్ 44 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే మూడో స్థానంలో వచ్చిన గుల్బదిన్ నైబ్ కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 35 బంతుల్లో 3 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 63 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి తోడుగా సెదికుల్లా అటల్ (29) బాధ్యతాయుతంగా ఆడటంతో ఆఫ్ఘన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇక 183 పరుగుల కఠినమైన లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు రెండో ఓవర్లోనే ఆఫ్ఘన్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రహ్మాన్ చుక్కలు చూపించాడు. వరుస బంతుల్లో ఫిన్ అలెన్ (1), రచిన్ రవీంద్ర (0)లను అవుట్ చేసి కివీస్‌ను 14 పరుగులకే 2 వికెట్ల నష్టంతో ఆత్మరక్షణలో నెట్టాడు. ఈ క్లిష్ట సమయంలో టిమ్ సిఫెర్ట్, గ్లెన్ ఫిలిప్స్ జోడి ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించింది. సీఫెర్ట్ 42 బంతుల్లో 65 పరుగులు చేసి జట్టును విజయం వైపు నడిపించాడు. ఫిలిప్స్ కూడా (42) మెరుపులు మెరిపించడంతో కివీస్ ఇన్నింగ్స్ ఊపందుకుంది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 74 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మిడిల్ ఓవర్లలో రషీద్ ఖాన్, ముజీబ్‌లు వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచినప్పటికీ, కివీస్ బ్యాటర్లు ఏమాత్రం తగ్గలేదు. మార్క్ చాప్‌మన్ (28) విలువైన పరుగులు జోడించగా, చివర్లో డారిల్ మిచెల్ (25 నాటౌట్), కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (17 నాటౌట్) జట్టును ముందుకు నడిపించారు. కివీస్ మరో 13 బంతులు మిగిలి ఉండగానే 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది.

# ఫండ్స్ ఇన్వెస్టర్ల కోసం ఈవారం ఎనిమిది కొత్త ఎంఎఫ్‌లు




**ముంబయి, ఫిబ్రవరి 8:** మ్యూచువల్‌ఫండ్స్ ఇన్వెస్టర్లకోసం ఈ వారం ఏకంగా 8 కొత్త ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ప్రారంభమ తున్నాయి. నాలుగు ప్రముఖ అసెంట్ మేనేజ్మెంట్ కంపెనీలు ఈ 8 న్యూ ఫండ్ ఆఫర్స్‌తో వస్తున్నాయి. ఈ వారమే సబ్‌స్క్రిప్షన్ మొదలవుతోంది. కొత్తగా వస్తున్న 8 ఫండ్స్‌లో మూడు ఫండ్ ఆఫ్ ఫండ్స్ (డొమెస్టిక్), రెండు థెమాటిక్ ఫండ్స్, ఒక ఈటీఎఫ్, ఒక లో డురేషన్ ఫండ్ ఉన్నాయి. ఫండ్ ఆఫ్ ఫండ్ కేటగిరీలో మీరే అసెట్ నిఫ్టీ మెటల్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 10వ తేదీన మొదలవుతోంది. ఈనెల 23వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. గ్రో బీఎస్ఈ హాస్పిటల్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ సైతం ఫిబ్రవరి 10న మొదలై ఫిబ్రవరి 25వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇక ఏంజెల్ వన్ సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 9వ తేదీన మొదలై 23వ తేదీ వరకు కొనసాగుతుంది. థెమాటిక్ ఫండ్ కేటగిరీలో బరోడా బీఎన్‌పీ పరిబాస్ ఈఎస్‌జీ బెస్ట్ ఇన్ క్లాస్ స్ట్రాటజీ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 12వ తేదీనుంచి 26వ తేదీ వరకు కొనుగోలు చేసుకోవచ్చు. ఐటీఐ బిజినెస్ సైకిల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ 13న ప్రారంభమై ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇండెక్స్ ఫండ్ కేటగిరీలో గ్రో బీఎస్ఈ హాస్పిటలఖ ఈటీఎఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 11న మొదలై 25వ తేదీ వరకు కొనసాగనుంది. ఏంజెల్ వన్ సిల్వర్ ఈటీఎఫ్ సబ్‌స్క్రిప్షన్ 9వ తేదీన మొదలై 19వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇక బజాజ్ ఫిన్‌సర్వ్ లో డ్యూరేషన్ ఫండ్ కొనుగోళ్లు సైతం సోమవారమే మొదలయి 16వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

# కొత్త ఆదాయపన్ను చట్టం ఫారాలు విడుదల




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** కొత్త ఐటీ చట్టం కింద ముసాయిదా నిబంధనలు, ఫారాలను ఆదాయపు పన్ను విభాగం విడుదల చేసింది. ఆరు దశాబ్దాల కాలం నాటి పాత ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961 స్థానంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తున్నవిషయం తెలిసిందే. నిబంధనల భారాన్ని తగ్గంచడం, ట్యాక్స్ పేయర్లకు సులవుగా అర్థం చేసుకునేలా నియమాలను సరళించడమే ఈ కొత్త చట్టం తీసుకురావడం వెనక ఉన్న ప్రభుత్వ ఉద్దేశం. కొత్త ఆదాయపు పన్ను చట్టం ముసాయిదా నిబంధనలు, ఫారాలపై ఫిబ్రవరి 22, 2026 వరకు సంబంధిత వాటాదారులు, ట్యాక్స్ పేయర్లు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. ఆ తర్వాత నిబంధనలను, ఫారాలను ప్రభుత్వం నోటిఫై చేయనుంది. పాత ఆదాయపు పన్ను చట్టం 1961లో 511 నిబంధనలు, 399 ఫారాలు ఉన్నాయి. వీటిని కొత్త పన్ను చట్టంలో భారీగా తగ్గించారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం ముసాయిదా నిబంధనల్లో 333 రూల్స్, 190 ఫారాలు మాత్రమే ఉన్నాయి. ఆటోమేటెడ్ రీకాన్సిలేషన్, ప్రీఫిల్ వెసులుబాటుతో కొత్త ఫారాలను మరింత సులభతరం చేసినట్లు ఐటీ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్లు సులభంగా అర్థమయ్యే భాషనే ఈ ఫారాలలో వాడినట్లు తెలిపింది. ఏప్రిల్ 1, నుంచి అమలులోకి వచ్చే కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025కి సంబంధించి ఫిబ్రవరి నెలాఖరులోగా తరచుగా అడిగే ప్రశ్నలు, సమాధానాలతో పాటు ట్యాక్స్ ఫారాలు, నిబంధనలు వెల్లడిస్తామని ఇటీవలే కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ రవి అగర్వాల్ పేర్కొన్నారు.కొన్ని రోజుల వ్యవధిలోనే ఐటీ శాఖ ముసాయిదా నిబంధనలు, ఫారాలను విడుదల చేయడం గమనార్హం. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ట్యాక్సులకు సంబంధించి చేసిన ప్రతిపాదనలు, ఐటీ చట్టాన్ని సరళీకరించడం, ట్యాక్స్ పేయర్లకు సులభమైన భాషను అందించడంలోని భాగమేనని రవి అగర్వాల్ తెలిపారు. ఎఫ్ఏక్యూలతో పాటు కొత్త చట్టంపై ఒక ప్రజెంటేషన్‌ను సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏప్రిల్ జూన్ 2026 మధ్య ఎదురయ్యే ప్రశ్నలు, సమస్యల భారీ రద్దీని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అందుకు తగినట్లుగా సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు.



# వారంలో విదేశీ పెట్టుబడులు రూ.8100 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** వరుసగా మూడునెలలపాటు విత్‌డ్రాలకే మొగ్గుచూపించిన ఎఫ్‌పిఐలు ఫిబ్రవరి మొదటి వారంలో రూ.8100 కోట్లు భారత్ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులుపెట్టారు. రిస్క్ సెంటిమెంట్ మెరుగుపడటం, ఇండో యుఎస్ ట్రేడ్‌డీల్ వంటివి కీలకంగా మారాయి. జనవరిలో కూడా విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ.35,962కోట్లు విత్‌డ్రాచేసారు. డిసెంబరులో రూ.22,611 కోట్లు, నవంబరులో రూ.3765 కోట్లు విత్‌డ్రాచేసినట్లు నేషనల్ డిపాజిటరీస్ గణాంకాలు చెపుతున్నాయి.

2025లో ఎఫ్‌పిఐలు సుమారు రూ.1.66లక్షలకోట్లు విత్‌డ్రా చేసేసారు. విదేశీ పెట్టుబడుల విత్‌డ్రాలో అత్యం త అధ్వాన్న కాలంగా 2025 నమోదయింది. గ్లోబల్ ట్రేడ్ ఉద్రిక్తతలు, అమెరికా సుంకాలు వంటివి విత్‌డ్రాకు దోహదంచేసాయి. ఎఫ్‌పిఐలు ఈనెలలో ఇప్పటివరకూ రూ.8129 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చి ఇండియా ప్రిన్సిపల్‌మేనేజర్ హిమాంశు శ్రీవాస్తవ చెప్పారు. భారత్ ఆర్థికవృద్ధి ముఖచిత్రం క్రమేపీ వృద్ధిబాటలోకి వెళుతుండటమే కీలకమని చెపుతున్నారు. భారత్ అమెరికా వాణిజ్యచర్చలు ఒప్పందం ఖరారు వంటివికూడా కొంత కీలకంగా మారాయి. బడ్జెట్‌లో ఆర్థికరంగ వృద్ధికి దోహదకారి అయిన అంశాలు కూడా చోటుచేసుకోవడం కీలకంగా మారుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువలు రూ.90.30 రికార్డు కనిష్టానికి చేరాయి. క్రమేపీ రూపాయి బలపడి 90కి దిగువకు రావచ్చన్న అంచనాలున్నాయి. మొత్తంగాచూస్తే ఆర్థికవృద్ధి తీరు శరవేగంగా వృద్ధిబాటలోకి వెళుతున్నందున ఈయూట్రేడ్‌డీల్, ఇండోయుఎస్‌ట్రేడ్‌డీల్‌లు వంటివి ఎఫ్‌పిఐలు మరింత పెట్టుబడులు పెట్టేవిధంగా మొగ్గుచూపేందుకు దోహదం చేస్తాయని అంచనా.

# ప్రభుత్వరంగ బ్యాంకుల నికరలాభాలు రూ.2లక్షల కోట్లు

## ఆర్థికసేవల కార్యదర్శి నాగరాజు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రభుత్వరంగ బ్యాంకుల పనితీరు త్రైమాసికం వారీగా మెరుగుప డుతోందని, ఈ ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు రూ.2 లక్షలకోట్లు దాట వచ్చని కేంద్ర ఆర్థికసేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు పేర్కొన్నారు. బ్యాం కింగ్ రంగం మంచి రుణవృద్ధినమోదుచేస్తోందని, పిఎస్‌బీలు ఈ ఏడాది 12శాతం వృద్ధితో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్థికవ్యవస్థకు బలమైన మద్దతిచ్చే రంగం ప్రభుత్వరంగ బ్యాంకులని రిజర్వుబ్యాంకు పర్యవేక్షణలో కొనసాగుతున్న ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పటికే లక్షకోట్ల మార్కు నికర లాభాల్లో నమోదు చేసాయని అన్నారు. ఏడాది చివరికి రెండులక్షలకోట్లు నికరలాభాలు ఖాయమని నాగరాజు వెల్లడించారు.2023లో పిఎస్‌బీల నికరలాభం లక్షల కోట్ల నుంచి రూ.1.05 లక్షలకోట్లకు పెరిగింది. ఆ తర్వాత 2023- 24లో రూ.1.41లక్షలకోట్లకు పెరిగిందని అన్నారు. ఆ తర్వాత 2025లో 1.78 లక్షల కోట్లమార్కును నమోదు చేసినట్లు ఆర్థికసేవల కార్యదర్శి తెలిపారు. స్థూల ఎన్‌పిఏలు కూడా 2.30శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఏల పరంగా మూడుశాతంగా ఉన్నాయి. కేటాయిం పుల కవరేజి నిష్పతి అంటే పిసిఆర్‌కూడా 94.63శాతానికి మెరుగుపడిందని చెప్పారు. కేపిటల్ అడక్వసీ రేషియో కూడా పిఎస్‌బీల్లో 15.96శాతంగా ఉంది. అంతేకాకుండా ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.34,990 కోట్లు డివిడెండ్ కూడా ప్రకటించాయని గుర్తుచేసారు. అలాగే వాటాదారులకు రూ.27,830కోట్లు వరకూ పం పిణీ చేయగలిగినట్లు వెల్లడించారు. ప్రభు త్వరంగ బ్యాంకుల్లో ఎఫ్‌డిఐలు 20శాతం పరిమితికే ఉన్నాయని, ప్రైవేటు బ్యాంకుల్లో 74శాతంవరకూ ఉన్నట్లు తెలిపారు. 49శాతం వరకూ ఆటోమేటిక్‌రూటులోనే రావచ్చని నాగరాజు వెల్లడించారు. దాటితే 74శాంవరకూ ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు.

# భారత్ బడ్జెట్‌కంటే ఎఐ పెట్టుబడులే ఎక్కువ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాట పడుతున్నాయి. తమ ఉద్యోగుల్ని తీసేసి, ఏఐపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయి. ఏకంగా భారత బడ్జెట్‌కు దాదాపుగా సమానమైన పెట్టుబడుల్ని కేవలం నాలుగు కంపెనీలే పెడుతున్నాయి. అమెజాన్, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ ఏకంగా 650 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్ని పెడుతున్నాయి. మన కేంద్ర బడ్జెట్ సుమారుగా 670 బిలియన్ డాలర్లు. టెక్ కంపెనీలు చెబుతున్న ఈ లెక్క కేవలం అంచనా మాత్రమే. దీని కన్నా ఎక్కువగా ఖర్చు చేసే అవకాశం కూడా ఉంది. భారత్ బడ్జెట్ కేటాయింపుల కన్నా ఏఐపై దిగ్గజ కంపెనీలు పెడుతున్న పెట్టుబడులు అధికం. అమెజాన్ 200 బిలియన్, గూగుల్ 175-185 బిలియన్లు, మెటా 115-135 బిలియన్లు, మైక్రోసాఫ్ట్ 115-135 బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తామని ప్రకటించాయి. ఈ మొత్తం ఖర్చు ప్రధానంగా డేటా సెంటర్లు, సూపర్‌కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎఐ చిప్‌లు, సర్వర్లు, క్లౌడ్ టెక్నాలజీల కోసం వినియోగించుతామని చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్ ఉద్యోగాలను తినేస్తోంది. ఏఐ వల్ల చాలా ఉద్యోగాలు పోయే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన ఆంథ్రోపిక్ సీఈఓ చేసిన వ్యాఖ్యలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లలో గుబులు పెంచుతున్నాయి. వచ్చే కొన్ని రోజుల్లో టెక్కీలను రీప్లేస్ చేసే ఏఐ మోడల్స్ వస్తాయని చెప్పారు. అనేక కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ఇప్పటి వరకు అమెజాన్ 30వేల మంది ఉద్యోగుల్ని తొలగించింది. మైక్రోసాఫ్ట్ తొమ్మిది వేల మందిని, మెటా తన రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో 10 శాతం సిబ్బందిని తగ్గించింది. ఏఐ వల్ల రాబోయే కాలంలో చాలా కంపెనీలు తమ ఉద్యోగుల్ని తీసేసే అవకాశం ఉంది.

# సిపిఐ కొత్తసిరీస్, క్యూ3,ఐపిఒల సీజన్

## ఈ వారంలో కొత్త మార్పులివే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆర్థికవ్యవస్థకు, ఆర్థిక మార్కెట్లకు కూడా వచ్చేవారం కీలకంగా మారుతోంది. కీలకమైన డేటా విడుదల కావడంతోపాటు కార్పొరేట్‌త్రైమాసిక ఫలితాలు, ఐపిఒలు, పార్లమెంట్ సమావేశాల తీరుతెన్నులు కూడా కీలకం అవుతున్నాయి. కొత్త వినియోగ రంగధరలసూచీని 2024 బేస్ ఇయర్‌గా తీసుకుని కేంద్రం గురువారం విడుదల చేయనున్నది. ప్రస్తుతం 2012 బేస్ ఇయర్‌గా చూస్తున్న సిపిఐ సిరీస్‌స్థానంలో కొత్తసిరీస్ వస్తుంది. అలాగే మూడోత్రైమాసిక ఫలితాల సీజన్ ముగుస్తోంది. కీలకమైన కంపెనీలు బిఎస్‌ఇ, టైటాన్, ఎంఅండ్‌ఎం, హుయుఎల్, ఒఎన్‌జిసి,కోల్ ఇండియా, ఐఆర్‌సిటిసి, లూపిన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, హెచ్‌ఎఎల్, హిందాల్కో, కోల్ ఇండియా, లెన్స్‌కార్ట్, దివీలేబ్స్,ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా వంటికంపెనీలు డిసెంబరు త్రైమాసికాలు ప్రకటించనున్నాయి. ఐపిఒ కార్యకలాపాలు కూడా జోరందుకుంటున్నాయి. ఆయే ఫైనాన్స్ రూ.1010 కోట్లు ఐపిఒ నేడు ప్రారంభం అవుతుంటే ఫ్రాక్టాల్ ఎనలిటిక్స్ 2833.9 కోట్ల ఇష్యూకు ప్లాన్‌చేస్తోంది. ఇక సిపిఐ 2024 సిరీస్‌లో 299 ఉత్పత్తులను 358 అంశాలకు పెంచింది. మొత్తం 12 3న్‌లైన్ మార్కెట్లు ఈకామర్స్ ప్లాట్‌ఫారానుంచి ధరలను సాధిస్తాయి. ఈకామర్స్, ఇతర డిజిటల్‌సేవలు, ఒటిటి చందాలు కూడా ఈ కొత్తసిరీస్‌లోకి వస్తాయి. ఆధునిక వినియోగదారుని దోరణులకు అనుగుణంగా ఈకొత్తసిరీస్ ఉంటుంది. ఇక మూడో త్రైమాసిక ఫలితాలసీజన్ ముగింపు దశకు వస్తోంది. కొన్ని కంపెనీలు తమతమ ఫలితాలను ప్రకటించనున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14